www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

ఆదివారం జూన్ । 8 । 2025 | సంపుటి : 21 సంచిక : 262 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సోనియాకు అస్వస్థత సిమ్లా ఆస్పత్రిలో చేరిక



సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఆమెను సిమ్లాలోని ఇందిరా గాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు.

2వ పేజీలో..

TV3 CHANNEL

పవన్ కల్యాన్ అడ్డాలో ఇసుక తుపాన్..!

5లో

## మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్...




రాహుల్ గాంధీ ఆరోపణలపై ఈసీ తీవ్ర స్పందన

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసింది. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఈసీ హెచ్చరించింది. 2

## .. ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు



ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది

సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు 2


## .. కొనసాగుతున్న ఎన్‌కౌంటర్



తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. 2

## మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు
# బాధ్యతగా పనిచేయాలి



పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం..

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం..

టెలీకాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి

రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. "పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలి. 2

## రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. 2

## కూటమి పాలనలో ఆర్థికస్థితి
# ఆందోళనకరం

కాగ్ నివేదికలే ఇందుకు నిదర్శనం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి, జూన్ 7 (నినాదం): చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. 5

## రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల 5



## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేర మోసం

53 లక్షలు నొక్కేసిన ఏడుగురు సభ్యుల ముఠా

కాపుకాసి అరెస్ట్ చేసిన విజయనగరం పోలీసులు

విజయనగరం, జూన్ 7 (నినాదం): ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం ఏసిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. 2

## మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్.. ఆకట్టుకుంటున్న పోటీలు 2

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా..

ఇంత దిగజారుడు రాతలతో పైశాచికానందమా..

మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం

అమరావతి తల్లుల శాపం తగలక మానదు

జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి : మంత్రి లోకేశ్ ట్వీట్



అమరావతి, జూన్ 7 (నినాదం) : అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు. 5

## వేశ్యల రాజధాని అంటూ నిందలు వేస్తారా...

అమరావతిపై ఇంతగా నిందలు వేయడమా

ఇలాంటి వ్యాఖ్యల ప్రసారంపై సాక్షిపై చర్యలు తీసుకోవాలి

భారతీరెడ్డి మీరు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తారా

ఆందోళనకు దిగిన అమరావతి మహిళలు, రైతులు

అమరావతి, జూన్ 7 (నినాదం) : తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం శనివారం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. 5

## కాళేశ్వరం విచారణకు
# హాజరవుతా..

కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా

కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు

కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు నీరందిచిన ఘనత మాది

నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా

మాజీమంత్రి హరీష్‌రావు వెల్లడి



హైదరాబాద్, జూన్ 7 (నినాదం): కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ 2

## వచ్చే ఐదురోజులు
# వానలే వానలు..

వాతావరణ శాఖ చల్లటి కబురు




హైదరాబాద్, జూన్ 7 (నినాదం) : రాష్ట్ర ప్రజలకు వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. నైరుతి రుతుపవనాల ఆగమనంతో వర్షాలు కురిశాయి. ప్రస్తుతం వర్షాలు ముఖం చాటేయడంతో.. మళ్లీ ఎండలు దంచికొడు తున్నాయి. భానుడు ప్రతాపం చూపుతుండ డంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. అయితే, ద్రోణి ప్రభావంతో తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉరుములు, మెరుపులు, గంటకు 30–40 కిలోమీటర్ల ఈదురు గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి ఉత్తర ఇంటీ–రియర్ కర్నాటక, తెలంగాణ మీదుగా కోస్తా ఆంధ్ర వరకు సగటు– సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న ఉపరితల ద్రోణి బలపడిందని పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్నాటక, పరిసర ప్రాంతాల్లో సగుట సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తుల ఉన్న ఉపరితల ఆవర్తనం బలహీనపడిం దని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యా ల, రాజన్న సిరిసిల్ల, సూర్యాపేట, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే ఐదు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

# నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు

ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం

ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్



హైదరాబాద్, జూన్ 7 (నినాదం) : తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రివర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు– దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పిం చాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు దక్కే అవకాశం ఉందని, అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై

మిగతా 2లో..

## తెలంగాణ కేబినేట్‌లో విజయశాంతికి చోటు?

హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం

ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు 2

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

### తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

**రాయ్‌పూర్, జూన్ 7 (నినాదం) :** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ-ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.

## సోనియాకు అస్వస్థత: సిమ్లా ఆస్పత్రిలో చేరిక

**సిమ్లా, జూన్ 7 (నినాదం) :** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్లు తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు

### శాతవాహన కాలేజీ కూల్చివేతే నిదర్శనం

### మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**విజయవాడ, జూన్ 7 (నినాదం) :** రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు పెరిగిపోయామని.. బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. అందుకు నిదర్శనమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేతేనన్నారు. కాలేజీని కూల్చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ విష్ణు డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు సైతం శిథిలాల కింద ఉండి పోతే ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. ఇదే కేసుకు సంబంధించి టీడీపీ ఎమ్మెల్సీ.. కాలేజీ ప్రతినిధిని కిడ్నాప్ చేశారు.. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీకి చెందిన ఐదు ఎకరాల భూమిని కబ్జా చేయటానికే ఇలా దౌర్జన్యం చేశారు. కోర్టు తీర్పు ఉందని ఎలాంటి దౌర్జన్యమైనా చేస్తారా?. బ్రాహ్మణులు బలహీనంగా ఉన్నారని ఇలాంటి దాడులు చేస్తారా?. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాలేజీల మీద కూడా చూపిస్తారా?. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. అక్రమంగా భూములు లాక్కుంటే లోకేష్ ఏమీ మాట్లాడరా?. బ్రాహ్మణులను బలహీనులుగానే చూస్తారా?. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదు చేయలేదు. దీన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటుంది. మా హయాంలో ఎప్పుడూ ఇలాంటి దారుణాలు జరగలేదు. విజయవాడలో దౌర్జన్యం రాజ్యమేలుతోంది. కిడ్నాప్ చేసిన వారి మీద, కాలేజీని ధ్వంసం చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తాంఅని మల్లాది విష్ణు హెచ్చరించారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేర మోసం

**విజయనగరం రింగ్‌రోడ్డు, జూన్ 7 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురుని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమాచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు.

**ఇలా పట్టుబడ్డారు..**

ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటువేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు నేరం చేసినట్లు అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడి కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు. ప్రధాన నిందితుడు సుజిత్ కోలుకోగానే అరెస్ట్ చేస్తామన్నారు. కేసు ఛేదించినందుకు సీఐ శ్రీనివాస్, ఎస్ఐ ప్రసన్నకుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం

(మొదటిపేజీ తరువాయి)

ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్ఠానానికి నివేదించినట్టు తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

## తెలంగాణ కేబినేట్‌లో విజయశాంతికి చోటు?

**హైదరాబాద్, జూన్ 7 (నినాదం) :** రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేకవెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో అ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినేట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది.

# బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

**ఏపీ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చింది**

**సీఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి**

**కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, జూన్7 (నినాదం) :** బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్..

**రాహుల్ ఆరోపణలపై ఈసీ తీవ్ర స్పందన**

**ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి**




**న్యూఢిల్లీ, జూన్ 7 (నినాదం) :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

**తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి..**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. మరోసారి నిరాధార ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈసీ అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతీసే రీతిలో రాహుల్ మాట్లాడారని.. ఇది సరైన పద్ధతి కాదని ఈసీ వివరణ ఇచ్చింది. మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ఆరోపణలపై ఇప్పటికే క్లారిటీ ఇచ్చినప్పటికి మళ్లీ అవే ఆరోపణలు చేయడం తగదని ఈసీ వ్యాఖ్యా నించింది. తాజాగా ఈసీ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా (X) వేదికగా పోస్టు పెట్టారు. ఎన్నికల కమిషన్ ఒక రాజ్యాంగ సంస్థ. లేఖలను బహిర్గతం చేయడం సరైంది కాదు. తప్పించుకోకుండా నా ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి. మహారాష్ట్రతో సహా అన్ని రాష్ట్రాలకు చెందిన ఓటరు జాబితాలను ప్రచురించాలి. మహారాష్ట్ర పోలింగ్ బూత్‌ల సీసీఫుటేజ్ విడుదల చేయాలి. నిజం చెబితే ఈసీపై విశ్వసనీయత పెరుగుతుంది అని రాహుల్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

## మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి



**అమరావతి, జూన్ 7 (నినాదం) :** రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. తెదేపా నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. "పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపో కూడదనేది నా ఆలోచన. ప్రజలు అన్నీ గమనిస్తారు.. జాగ్రత్తగా ఉండాలి. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం" చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.

## రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ : చంద్రబాబు

**అమరావతి, జూన్ 7 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఏఐ వ్యవస్థ నిర్మాణానికి ఒప్పందం కుదుర్చుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ నాయకత్వంలో ఎన్‌విడియాతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు చెప్పారు. ఈ సంస్థ మద్దతులో నైపుణ్య శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. రాబోయే రెండేళ్లలో 10 వేల మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తామన్నారు. ఏపీ నుంచి 500 ఏఐ స్టార్టప్‌లు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. విద్య, నైపుణ్యం నుంచి పరిశోధన, ఆవిష్కరణ వరకు ఏపీ పునాది వేస్తోందని చంద్రబాబు వివరించారు.

## మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్.. ఆకట్టుకుంటున్న పోటీలు

**మచిలీపట్నం, జూన్ 7 (నినాదం) :** మసులా బీచ్ ఫెస్ట్‌లో భాగంగా నిర్వహిస్తున్న కెనాయింగ్ అండ్ కయాకింగ్ సముద్రపు అలల మధ్య ఎంతో ఉల్లాసభరితంగా జరుగుతుంది. పోటీలను తిలకించేందుకు వీక్షకులు భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో సముద్ర తీరానికి చేరుకుని ఆనందిస్తున్నారు. మొదటిసారి మచిలీపట్నం సముద్ర తీరంలో ఈ పోటీలు జరుగుతుండడంతో చూసేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి కనబరుస్తున్నారు. వీక్షకులతో బీచ్ సందడిగా మారింది. మసులా బీచ్ ఫెస్ట్-2025 లో భాగంగా 3వ జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ జరుగుతోంది. కెనాయింగ్ అండ్ కయాకింగ్, కానోయా స్లాలోమ్, కానో పోలో, డ్రాగన్ బోట్, సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ విభాగాల్లో ఏపీలో పోటీలు నిర్వహిస్తున్నారు. ఇండియాలో మూడోసారి, ఆంధ్రప్రదేశ్‌లో మొదటి సారి జాతీయ స్థాయిలో సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మిక్సిడ్, మాస్టర్స్ విభాగాల్లో 200, 500, 2000, 5000 మీటర్ల విభాగంలో పోటీలు జరిగాయి. కెనాయింగ్ అండ్ కయాకింగ్ పై చిన్నారుల ఆసక్తి కెనాయింగ్ అండ్ కయాకింగ్ లో శిక్షణ పొందేందుకు చిన్నారులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సబ్ జూనియర్ విభాగంలో క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులు ఆసక్తి కనబరుస్తున్నారు. జలక్రీడ కావడంతో చిన్నారులు అలల మధ్య పడవ పోటీలను ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కెనాయింగ్ అండ్ కయాకింగ్ అత్యంత ఆదరణ పొందుతుంది. రాష్ట్రంలో ఈ క్రీడా దినదినాభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదు. ప్రస్తుతం విశాఖపట్నంలో శిక్షణ ఇస్తున్నారు.

క్రీడాకారులకు మంత్రి అభినందనలు :

మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణ, శాప్ ఛైర్మన్ రవి నాయుడు శనివారం బీచ్ లో జరుగుతున్న జాతీయ స్థాయి బీచ్ కబడ్డీ, ఆహ్వానపు వాలీబాల్, జాతీయ స్థాయి సీ కాయాకింగ్ అండ్ స్టాండ్ అప్ పెడల్ ఛాంపియన్ షిప్ పోటీలను పర్యవేక్షించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని అభినందించారు.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా..

(మొదటిపేజీ తరువాయి)



మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహాళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

# కాళేశ్వరం విచారణకు హాజరవుతా...

**కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా**

**కాళేశ్వరంపై ఎవ్వరికీ భయపడేది లేదు**

**కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందించిన ఘనత మాది**

**నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది**

**విచారణకు వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా**

**మాజీమంత్రి హరీష్‌రావు వెల్లడి**



**హైదరాబాద్, జూన్ 7 (నినాదం):** కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ-ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో తట్టెడు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.



# ప్రశాంతంగా ముగిసిన బక్రీద్ ప్రార్థనలు



జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ

జవహర్ నగర్ జూన్ 7 (నినాదం న్యూస్): జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఈద్గాలలో బక్రీద్ ఈదుల్ జుహా ప్రార్థనలు ప్రశాంతంగా ముగిశాయని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మహ్మద్ పాషామియా, కార్యదర్శి టి.కాలీషా తెలిపారు. వెంకటేశ్వర కాలనీ లో గల పాత ఈద్గాలో షేక్ అహ్మద్, వై.ఎస్.ఆర్.నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో ఎం.డి .జావిద్, తో పాటు పలు ఈద్గా లో శనివారం బక్రీద్ ప్రార్థనలు ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. ప్రార్థనలు అనంతరం ఒకరినొకరు తమ అలింగనాలతో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారని గుర్తుచేశారు. ఆయాఈద్గాలలో జీవించేలా కరుణించాలని అల్లాహత అల్లా ను ప్రార్ధించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ కోరిన వెంటనే అన్నిరకాల భద్రత చర్యలు చేపట్టి, ప్రశాంతంగా ప్రార్థనలు జరిగేలా చూసిన పోలీస్ అధికారులకు, పోలీసులకు ఈసందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బడిబాట ముగింపు తర్వాతే ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలి

• యూటీఎఫ్ నాయకులు గౌరారం గోపాల్, అలీముద్దీన్

కొందుర్గ్,జూన్ 07 (నినాదం న్యూస్) : బడిబాట కార్యక్రమం ముగిసిన తర్వాత ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలని టియస్ యూటిఎఫ్ సంఘం బొంరాస్ పేట మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్, ఎండీ అలీముద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 06 వతేదీ నుండి 19 వ తేదీ వరకు బడిబాట కు ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, బడిబాట ముగియకముందే ఉపాధ్యాయులు సర్దుబాటు అనే మరో కొత్త ఉత్తర్వులు జారీచేసిందని, ఇది సరికాదన్నారు. బడిబాట తో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పెరిగిన విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని,గతేడాది విద్యార్థుల సంఖ్య ను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



# అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి

• కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

అల్వాల్, జూన్ 7 (నినాదం న్యూస్) : అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అన్నారు.30 లక్షల రూపాయల వ్యయంతో కూడిన సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ అల్వాల్ రోడ్ నెంబర్ 11 కమాన్ నుండి అల్వాల్ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు రాకపోకలు ఉంటాయని పల్లవి స్కూలు విద్యార్థులు సెంట్ పాయస్ విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని దాని దృష్టిలో పెట్టుకొని అధికారులతో అనుమతి పొందినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు నర్సింగరావు, భూపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్ యాదవ్, మల్లికార్జున్, ఉదయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మదన్ గౌడ్, కృష్ణ గౌడ్, సందీప్, ఆనంద్ వెంకటేష్, బబలు లడ్డు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బక్రీద్ పండుగ

అల్వాల్, జూన్ 7 (నినాదం న్యూస్) : మౌలాలి డివిజన్ షాదుల్లా నగర్ ఈద్గా లో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక బక్రీద్ పండుగ మల్కాజ్ గిరి నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు.నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సోదరసోదరీమణులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచించారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమేబక్రీద్ సందేశమన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు అమీనుద్దీన్, భాగ్యానంద్, సత్యనారాయణ, ఉస్మాన్, ఇబ్రహీం, లియాకత్, నవాబ్, నర్సింగ్ రావు, వంశీ , సంతోష్, మారుతి ప్రసాద్, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బడిబాట ముగింపు తర్వాతే ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టా

• యూటీఎఫ్ నాయకులు గౌరారం గోపాల్, అలీముద్దీన్

కొందుర్గ్,జూన్ 07 (నినాదం న్యూస్) : బడిబాట కార్యక్రమం ముగిసిన తర్వాత ఉపాధ్యాయుల సర్దుబాటు చేపట్టాలని టియస్ యూటిఎఫ్ సంఘం బొంరాస్ పేట్ మండల అధ్యక్షుడు గౌరారం గోపాల్, ఎండీ అలీముద్దీన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 06 వతేదీ నుండి 19 వ తేదీ వరకు బడిబాట కు ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం, బడిబాట ముగియకముందే ఉపాధ్యాయులు సర్దుబాటు అనే మరో కొత్త ఉత్తర్వులు జారీచేసిందని, ఇది సరికాదన్నారు. బడిబాట తో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, పెరిగిన విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని,గతేడాది విద్యార్థుల సంఖ్య ను దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు ను నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



**HINDUJA HOUSING FINANCE LIMITED**

HINDUJA HOUSING FINANCE
కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600015.

**అనుబంధం-4 (రూల్ 8(1)) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

**ఖాతా నెంబర్ & రుణగ్రహీతల పేరు / చిరునామా**

1 **AP/WGL/KRNR/A000000140 & AP/WGL/KRNR/A000000584. 1. శ్రీ గుర్రం శ్రీనివాస్... రుణగ్రహీత 2. శ్రీమతి గుర్రం కళావతి ... సహ రుణగ్రహీత 1-35, శంకర పట్నం, కేశవపట్నం, టిఎస్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505490. మరియు సర్వే నెం.306/ఎ, ఇం.నెం. 1-35/ఎ7, శంకరపట్నం, కేశవపట్నం, కరీంనగర్, టిఎస్ 505490. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 25/02/2025 & రూ. 11,16,399/-. స్వాధీనత తేదీ: 06/06/2025**

ఆస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కేశవపట్నం రూరల్ మండలం, శంకరపట్నం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 306/ఎలోని మొత్తం 60.00 చ.గ.ల విస్తీర్ణము గల నెం. 1-35/ఎ7 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వరంగల్ నుండి కరీంనగర్‌కు ర & భ రోడ్డు, దక్షిణం: బాలసాని రాజయ్య ఇల్లు, తూర్పు: బాలసాని రాజయ్య ఇల్లు, పశ్చిమం: బొజ్జ లక్ష్మయ్య ఇల్లు.

2 **AP/WGL/KRNR/A000000539. 1. శ్రీ గాలిపల్లి బాలమణి ... రుణగ్రహీత 2. శ్రీ గాలిపల్లి హరినాథ్ ...సహ రుణగ్రహీత - ఇంటి నెం. 2-29 ఇంటి నెం. 3-29 ఇమామాబాద్ పాత బస్టాండ్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502276 మరియు ఫ్లాట్ నెం. 201వ అంతస్తు, బోన్సాయ్ ఎంఎస్‌పి హౌసింగ్, సర్వే నెం. 1479, ప్రశాంత్ నగర్ పాత సిద్దిపేట దగ్గర, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 25/02/2025 & రూ. 29,28,144/-. స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట్ ప్రాపర్ మరియు జిల్లా, సిద్దిపేట్‌లో ప్రస్తుతం విలీనమై ఉండి, పాత సిఐపి ప్రశాంత్ నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 1479లోని బోన్సాయి ఎంఎస్‌పి హౌసింగ్‌కి సంబంధించి, 2600 చ.గ.లలోని 55.00 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు కార్ పార్కింగ్, టూ వీలర్ పార్కింగ్, కామన్ ఏరియా, కారిడార్, బోర్ వగైరాతో పాటు 1056 చ.అ.ల విస్తీర్ణము గల 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 201. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: 6 అడుగుల వెడల్పు కారిడార్. మొత్తం అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: సర్వే నెం: 1479 మరియు 1481లో భూమి. దక్షిణం: సర్వే నెం: 1478 మరియు 1477లో భూమి, తూర్పు: 30 అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: సర్వే నెం: 1481 మరియు 1477లో భూమి.

3 **AP/WGL/KRNR/A000000549 & AP/WGL/KRNR/A000000764. 1. శ్రీ బుర్ర శ్రీనివాస్ ...రుణగ్రహీత 2. శ్రీ బుర్ర సమత ...సహ-రుణగ్రహీత - ఇం.నెం. 5-86/1 నక్కిరేకొమ్ముల, కోహెడ, కరీంనగర్, గ్రామీణ, తెలంగాణ, భారతదేశం - 505467. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 15-03-2025 & రూ. 15,83,970/-. స్వాధీనత తేదీ: 06/06/2025**

ఆస్తి వివరణ: సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రేషన్ మెదక్ మరియు సబ్ రిజిస్ట్రేషన్ హుస్నాబాద్ అధికార పరిధిలోని నాకిరకొమ్ముల గ్రామపంచాయతీ పరిధిలోని సిద్దిపేట్ జిల్లా, కోహెడ మండలం, నాకిరాకొమ్ముల గ్రామం వద్ద ఉన్న 798 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా మరియు మొత్తం 145 చ.గ.లు లేదా 121.22 చ.మీ.ల విస్తీర్ణము కలిగిన డోర్ నెం. 5-86/1 గల ఆర్‌సిసి రూఫ్ గృహం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: మెయిన్ రోడ్, పశ్చిమం: తాళ్లపెల్లి బాలయ్య ఇల్లు. ఉత్తరం: రోడ్డు. దక్షిణం: బుర్ల రాజేశం ఇల్లు

4 **AP/WGL/KRNR/A000000777. 1. శ్రీమతి సువర్ణ వరాల ...రుణగ్రహీత 2. శ్రీ వరాల తిరుపతి ...సహ-రుణగ్రహీత 1-52, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం - 505001 మరియు సర్వే నెం. 318/ఎ, ఇం.నెం. 1-37/2, ఆరేపల్లి, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం -505001. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 25-02-2025 & రూ. 20,89,693/-. స్వాధీనత తేదీ: 06/06/2025**

ఆస్తి వివరణ: కరీంనగర్ జిల్లా, కరీంనగర్ మండలం, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్ టౌన్, ఆరేపల్లి, బ్లాక్ నెం.01 వద్ద ఉన్న సర్వే నెం. 318/^ఎ లోని 121.00 చ.గ.లు లేదా 101.64 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలోని 441.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన ఇం.నెం. 1-37/2 గల ఆర్‌సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: వరాల రాజు & మల్లేశం భూమి. పశ్చిమం: డి-94 కాలువ. ఉత్తరం: డి-94 కాలువ. దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్డు

5 **AP/WGL/SDPH/A000000011 & AP/WGL/SDPH/A000000179. 1. శ్రీమతి కిష్టాపురం శ్యామల ...రుణగ్రహీత 2. శ్రీ కిష్టాపురం ప్రసాద్ ...సహ-రుణగ్రహీత - ఇంటి నెం. 10-4-194, నాసర్‌పుర, హనుమాన్ ఆలయం దగ్గర, గ్రామీణ, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 502103. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 25/02/2025 & రూ. 25,20,625/-. స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: సిద్దిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దిపేట్ ప్రాపర్ మరియు జిల్లా, నాసర్‌పుర లొకాలిటీ వద్ద ఉన్న 104 చ.గ.లు లేదా 86-95 చ.మీ.ల విస్తీర్ణము గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు కలిగిన మున్సిపల్ డోర్ నెం. 10-4-194 గల గృహం యావదాస్తి. సరిహద్దులు ఉత్తరం: కిష్టాపురం చంద్రకళ ఇల్లు. దక్షిణం: చంద్రకళ మరియు ఉప్పరి ఆంజనేయులు ఇల్లు & మల్లేశం ఇల్లు. తూర్పు: రాజమల్లయ్య ఇల్లు. పశ్చిమం: 18 అడుగుల వెడల్పు రోడ్డు.

6 **AP/WGL/SDPH/A000000110. 1. శ్రీమతి జుట్టు గీత ...రుణగ్రహీత 2. శ్రీ జుట్టు భాను చందర్ ...సహ రుణగ్రహీత - ఇం.నెం. 2-78, ఎల్లంతకుంట, అనంతగిరి, హనుమాన్ దేవాలయం దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, భారతదేశం - 505402. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 2025/2025 & రూ. 10,09,651/-. స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రేషన్ సిరిసిల్ల మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రాజన్న అధికార పరిధి క్రింద ఎల్లంతకుంట మండలం, అనంతగిరి గ్రామం వద్ద ఉన్న ప్లాట్ నెం. 576, 948.83 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా, సర్వే నెం. 495/2, 250.00 చ.గ.లు లేదా 167.22 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి, ఇం.నెం. ఇంకా కేటాయించని ఆర్‌సిసి ఇల్లు మరియు భూమి యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు: 33-00" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం.585, ఉత్తరం: ప్లాట్ నెం.575. దక్షిణం: ప్లాట్ నెం.577.

7 **AP/WGL/SDPH/A000000261. 1. శ్రీమతి చాంద్ సుల్తానా ...రుణగ్రహీత 2. శ్రీ అబ్దుల్ ఖాదీర్ ...సహ-రుణగ్రహీత - ఇం.నెం. 3-4-60, సాజిద్ పురా, సిద్దిపేట, అర్బన్, తెలంగాణ, భారతదేశం-502103. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 23-01-2025 & రూ. 19.08,822/-. స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట్, సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట్ (అర్బన్), టి.ఎస్., సిద్దిపేట్ జిల్లా, సిద్దిపేట్ (అర్బన్) మండలం, సిద్దిపేట్ మున్సిపాలిటీ, సిద్దిపేట్ (గ్రామం), సాజిద్‌పుర వీధి వద్ద ఉన్న సర్వే నెం.లు 1238 మరియు 1242, 368.00 చ.గ.ల విస్తీర్ణము గల ఇం.నెం. 3-4-60 గల ఆర్.సి.సి. ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: కామన్ ప్యాసేజ్ 18 అడుగులు. పడమర: ఖాజా అబ్దుల్ ఖాదీర్ భవనం & ఓపెన్ ప్లేస్, ఉత్తరం: ఖాజా జహీరుద్దీన్ ఓపెన్ ప్లేస్, దక్షిణం: ఎం.ఎ. కరీం మరియు మొహమ్మద్ నజీరుద్దీన్ ఓపెన్ ప్లేస్.

8 **AP/WGL/SDPH/A000000445. 1. శ్రీ మన్నె రాజశేఖర్ ...రుణగ్రహీత 2. శ్రీమతి మన్నె మానస ...సహ-రుణగ్రహీత 3. శ్రీ మన్నె శ్రీకాంత్ ...సహ-రుణగ్రహీత 1-85, ఎల్లారెడ్డిపేట్, తొగుట, సిద్దిపేట, రూరల్, కొండపాక, తెలంగాణ, భారతదేశం - 502372. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 15-03-2025 & రూ 8,25,690/-. స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సిద్దిపేట్ మరియు జిల్లా రిజిస్ట్రేషన్ సిద్దిపేట్ అధికార పరిధి క్రింద తొగుట మండలం, ఎల్లారెడ్డిపేట్ గ్రామం వద్ద ఉన్న 151.33 చ.గ.లు లేదా 126.52 చ.మీ.ల (ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 567.50 చ.అ.లు) విస్తీర్ణము గల భూమి, ఇం.నెం. 1-85 గల సి.సి. భవనము. సరిహద్దులు:- తూర్పు: రోడ్డు మరియు మన్నె రాజారాం ఓపెన్ ప్లేస్, పశ్చిమం: యు. నారాయణ ఇల్లు. ఉత్తరం: ఎం. ఎల్లయ్య ఇల్లు. దక్షిణం: ఎండి బబ్లు ఇల్లు.

9 **AP/WGL/SDPH/A000000448. 1. శ్రీ తాదురి కిష్టయ్య ...రుణగ్రహీత 2. శ్రీమతి తాదురి భాగ్య సహ-రుణగ్రహీత- 4-4/75, గౌరైపల్లి, సిద్దిపేట్, తెలంగాణ, గ్రామీణ, చేర్యాల, తెలంగాణ, భారతదేశం - 506355. డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం: 15-03-2025 & రూ. 12,46,128/- స్వాధీనత తేదీ: 05/06/2025**

ఆస్తి వివరణ: తెలంగాణ, సిద్దిపేట జిల్లా, కొమరవల్లి మండలం, గౌరైపల్లె గ్రామపంచాయతీ మరియు గ్రామంలో ఉన్న ఇంటి నెం.4-4/75 ఉన్న భూమి మరియు భవనం యావదాస్తి. భూమి 185.37 చదరపు గజాల విస్తీర్ణం మరియు ఆర్‌సిసి 656.0 చదరపు అడుగుల విస్తీర్ణం. సరిహద్దులు: ఉత్తరం: జి.పి. రోడ్డు, దక్షిణం: ఎం. యాదగిరి ఇల్లు, తూర్పు: టి.బిక్షపతి ఇల్లు, పశ్చిమం: టి. అంజయ్య ఇల్లు. పైన పేర్కొన్న ఆస్తి సిద్దిపేట రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు చేర్యాల రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో ఉంది.

ప్రత్యేకించి రుణగ్రహీత/లు/ హామీదారు/లు మరియు సాధారణ ప్రజానీకమునకు హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో వ్యవహరించరాదనియూ, మరియు సదరు ఆస్తితో వ్యవహరించినట్లయితే పైన తెలిపిన డిమాండ్ చేసిన మొత్తము మరియు దానిపై తదుపరి వడ్డీ కొరకు హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి చార్జీకి లోబడి ఉండును. సం/- అధీకృత అధికారి

తేది: 08.06.2025, ప్రదేశం: తెలంగాణ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

మహేశ్వరం జూన్ 7 (నినాదం న్యూస్) : బక్రీద్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. స్వార్థం, అసూయ, రాగద్వేషాలని విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాప్తి చేయడమే బక్రీద్ పండగ ముఖ్య ఉద్దేశం అని ఉద్ఘటించారు. హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు ఈద్ ముబారక్ తెలియజేశారు, త్యాగబుద్ధిని నిజ మైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులవుతారనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తుందని, నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించిన వారే నిజమైన దైవ భక్తులుగా చెప్పొచ్చు అన్నారు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృద యంతో ముందుకు సాగాలనీ బక్రీద్ సందర్భంగా కోరుకుంటు న్నాను అని అన్నారు. కడ్తాల్ ఎస్ హెచ్ ఓ, సీఐ, గంగా ధర్ ఎస్సై వర ప్రసాద్ , ఎస్సై చందు గౌడ్ మోన్సాఫ్ రాహుఫ్ గూ డూరు శ్రీనివాస్ రెడ్డి బిక్యా నాయక్ రామ్ చందర్ నాయక్ ఝూం గీర్ బాబా జావిద్, అబ్దుల్ ఆసిఫ్ అలీ, జహంగీర్ అలీ, లాయక్ అలీ, కడ్తాల్ మండల సిఐ, ఎస్ఐ గార్లు ముస్లిం సోదరులు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



## త్యాగానికి భక్తికి ప్రతీక బక్రీద్ పండగ

చేవెళ్ల,జూన్ 07 (నినాదం న్యూస్): బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ఒక ప్రధాన పండుగ. ప్రపంచవ్యాప్తంగా బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం చేవెళ్ల మున్సిపల్, మండల పరిధిలోని గ్రామాల్లో బక్రీద్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మసీదులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం: 27-ఎ, దేవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600 032, తమిళనాడు.
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.coms

సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీక్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) / హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం |
|---|---|---|
| 1 | AP/HDB/LBNG/A000000641. 1. శ్రీ బాల స్వామి నాతి రుణగ్రహీత 2. శ్రీమతి రేణుకా చీమకంఢ్ల సహ-రుణగ్రహీత-4-142, గోకారం వలిగొండ మండలం, గ్రామీణ, వలిగొండ, తెలంగాణ, భారతదేశం - 508252 | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.8,56,164/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం రూ. 8,20,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: జెడ్.పి.పి. యాదాద్రి భువనగిరి ఎం.పి.పి. వలిగొండ, జి.పి. గోకారం, నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా, రామన్నపేట్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, గోకారం గ్రామం వద్ద ఉన్న 175.56 చ.మీ.లకు సమానమైన లేదా 210.00 చ.గ.ల విస్తీర్ణము గల అస్సెస్‌మెంట్ నెం. 676 (ఇప్పుడు ఖాళీ ప్రదేశం ఆకారములో ఉంది) ప్రకారం నం.4-142 గల శిధిలావస్థలో ఉన్న ఇల్లు యావదాస్తి. (మరియు ప్లాన్. ఇక్కడ జతపరచబడినది). సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్. దక్షిణం: దేశపాక కిరణ్ ఇల్లు. తూర్పు: రోడ్డు. పశ్చిమం: డి దేశపాక ముత్తయ్య ఇల్లు. | |
| 2 | AP/HDB/MBNR/A000000565. 1. శ్రీ చంద్రమోహన్ గణప రుణగ్రహీత 2. శ్రీ శ్రుతి గణప సహ-రుణగ్రహీత - ఇంటి నెం. 5-17, మెట్రో ఆఫీస్ సమీపాన, మద్దూర్ మండలం నారాయణ్ పేట్ జిల్లా, సెమిఅర్బన్, నారాయణ్ పేట్, భారతదేశం - 509411. మరియు మున్సిపల్ డోర్ నెం. 4-36/1 గల ఇంటి ఆవరణము, ప్లాట్ నెం.11 పై నిర్మించబడి ఉంది, మద్దూర్ టౌన్ మరియు మండలం, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, సెమిఅర్బన్, నారాయణ్ పేట్, భారతదేశం - 509411. | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.10,04,832/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 21,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లా, మద్దూర్ పట్టణం మరియు గ్రామం మరియు మండలం వద్ద కన్యకా పరమేశ్వరి ఆలయానికి వెనుక భాగంలో ఉన్న 166.66 చదరపు గజాల భూమి ప్లాట్ నెం. 11 పై నిర్మించిన మున్సిపల్ డోర్ నెం. 4-36/1 ఉన్న ప్రాంగణంలోని ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 9, దక్షిణం: ప్లాట్ నెం. 12, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పశ్చిమం: చీపిరి గోవిందమ్మకు చెందిన భూమి. | |
| 3 | AP/HDB/MBNR/A000000630 & AP/HDB/MBNR/A000000861. 1. శ్రీ రాఘవేంద్ర హెచ్ రుణగ్రహీత 2. శ్రీ నాగమ్మ హిందూపూర్ సహ రుణగ్రహీత - ఇం.నెం. 2-4, క్షీరలింగేశ్వర కాలనీ, కృష్ణా గ్రామం మరియు మండలం, నారాయన్‌పేట్ జిల్లా, కృష్ణా మండలం, సెమీ అర్బన్, నారాయణ్ పేట్, తెలంగాణ, భారతదేశం - 509352 మరియు పాత ఇం.నెం. 1-26/2, కొత్త ఇంటి నెం. 1-1హెచ్4, బ్లాక్ నంబర్: 1, సర్వే నంబర్: 324, కృష్ణా గ్రామం & మండలం, 399.55 చదరపు గజాల విస్తీర్ణంలో కృష్ణా జిపి, సెమిఅర్బన్, నారాయణ్ పేట్, తెలంగాణ, భారతదేశం - 509208. | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.39,22,877/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 25,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నారాయణ్‌పేట్ జిల్లా, కృష్ణా గ్రామం మరియు మండలం, కృష్ణా శివారు పరిధిలో ఉన్న ఇం.నెం. 1-26/2, సర్వే నెం.324లోని పై ప్లాట్ నెం. యావదాస్తి. సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు: తూర్పు: కాలనీ రోడ్, పశ్చిమం: పోలీస్ స్టేషన్ ఓపెన్ ఏరియా, ఉత్తరం: సంతోష్ & కిషన్ ఓపెన్ ఏరియా, దక్షిణం: కువర్జీ ఓపెన్ ప్లాట్. | |
| 4 | AP/HDB/MBNR/A000000915. 1. శ్రీ శివ సాయి కుమార్ పెరుమాళ్ల రుణగ్రహీత 2. శ్రీమతి ఈదమ్మ పెరుమాళ్ల సహ రుణగ్రహీత - ఇంటి నెం 3-36 వేముల గ్రామం, మిడ్జిల్ మండలం, సెమిఅర్బన్, నాగర్‌కర్నూల్, తెలంగాణ, భారతదేశం - 509324 | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.8,71,958/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 8,70,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మహబూబ్‌నగర్ జిల్లా, మిడ్జిల్ మండలం, వేముల గ్రామం, గ్రామం కంఠం వద్ద ఉన్న 164 చ.అ.ల ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియాతో 144 చ.గ.ల విస్తీర్ణము గల అస్సెస్‌మెంట్ నెం. 284 ప్రకారం ఇం.నెం. 3-36 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్, దక్షిణం: పబ్బత్ రామదాసు ఇల్లు, తూర్పు: జిపి రోడ్, పశ్చిమం: 3 అడుగుల సెరీ సంధు & పెరుమల్ల చెన్నయ్య ఇల్లు. | |
| 5 | AP/HDB/MBNR/A000000921. 1. శ్రీ పరశురాములు మాల రుణగ్రహీత 2. శ్రీ కనకప్ప మాల 3. శ్రీమతి కోమల్ బాబు సాకం బాబు సాకం సహ రుణగ్రహీతలు - ఇంటి నెం 1-4/58 కంసానిపల్లి గ్రామం మద్దూర్ మండలం, మెట్రో, నారాయణపేట, తెలంగాణ, భారతదేశం - 509210 | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.9,72,666/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నారాయణ్‌పేట్ జిల్లా, దామర్‌గిద్ద మండలం, కంసన్‌పల్లి గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 1103.76 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్‌తో 215.64 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 1-4/58 (అస్సెస్‌మెంట్ నెం. 320501500778) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మాల ఆంజనేయులు యొక్క ఓపెన్ ప్లేస్, తూర్పు: చిన్న సాయప్ప ఇల్లు, పశ్చిమం: పెంటప్ప ఇల్లు. | |
| 6 | AP/HDB/MBNR/A000000987. 1. శ్రీమతి వీరమణి వి రుణగ్రహీత 2. శ్రీ వీరన్న వి సహ-రుణగ్రహీత -ఇంటి నెం. 2-66 భోగారం గ్రామం కోస్గి మండలం, సెమిఅర్బన్, నారాయణపేట, తెలంగాణ, భారతదేశం -509210. మరియు ఇంటి నెం. 1-52 భోగారం గ్రామం కోస్గి మండలం నారాయణపేట జిల్లా, సెమిఅర్బన్, తెలంగాణ, భారతదేశం - 509210 | 20/05/2025 & 15-05-2025 నాటికి రూ.6,83,041/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 9,30,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నారాయణ్‌పేట్ జిల్లా, కోస్గి మండలం, భోగారం గ్రామం వద్ద ఉన్న 60.19 చ.మీ.లకు సమానమైన లేదా 72.00 చ.గ.ల విస్తీర్ణము గల అసెస్‌మెంట్ నంబర్ 320544400046 ప్రకారం ఇం.నెం. 1-52 గల శిధిలావస్థమైన ఇంటిలో నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: బలిజే వీరమణి ఇల్లు, దక్షిణం: సిసి రోడ్డు, తూర్పు: మట్టి రోడ్డు, పశ్చిమం: ర & భ రోడ్డు. | |
| 7 | AP/HDB/SRPT/A000000266. 1. శ్రీ బొల్లా రమేష్ రుణగ్రహీత 2. శ్రీమతి బొల్లా కావేరి సహ రుణగ్రహీత - ఇం.నెం-2-8/1, యర్కారం, సూర్యాపేట, మెయిన్ రోడ్, యర్కారం, సూర్యాపేట, యర్కారం, సూర్యాపేట, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, భారతదేశం - 508213 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.16,35,465/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణ మొత్తం: రూ. 19,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట్ జిల్లా, సూర్యాపేట్ మున్సిపాలిటీ పరిధిలోని నివాస ఏరియా సూర్యాపేట్ మున్సిపల్ పరిధిలో ఉన్న పిల్లలమర్రి రెవెన్యూ గ్రామంలోని అవిభాజ్య వాటాగా గల భూమి 42.20 చ.గ.లు/35.25 చ.అ.ల ఆర్.సి.సి. (కామన్ ఏరియాతో కలుపుకొని 1050 చ.అ.లు), నిర్మిస్తున్న "హ్యాపీ హోమ్స్" అపార్ట్‌మెంట్ మొదటి అంతస్తు ఫ్లాట్ నెం.102, సర్వే నెం.లు 574/^B4, 575/B4/1, 576/^B4/1, 578/B2 & 579/^ B2 లలోని ఇంటి ఆస్తి ఫ్లాట్ నంబర్లు 81, 82, 83 & 84 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం అపార్ట్‌మెంట్ సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.80 & 85, దక్షిణం: 40 అడుగుల రోడ్డు, తూర్పు: 40 అడుగుల రోడ్డు, పశ్చిమం: 40 అడుగుల రోడ్డు. మొదటి అంతస్తు ఫ్లాట్ నెం.102 సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: స్టెయిర్‌కేస్ మరియు 7 అడుగుల కారిడార్. | |
| 8 | AP/HDB/SRPT/A000000252. 1. శ్రీ జాటోత్ ఉగేందర్ రుణగ్రహీత 2. శ్రీమతి జాతోతు యమునా సహ రుణగ్రహీత - 22-94, తొర్రూర్, అర్బన్, తొర్రూర్, తెలంగాణ, భారతదేశం - 506163 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.6,97,576/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 6,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం మరియు తొర్రూర్ రెవెన్యూ గ్రామం, అస్సెస్‌మెంట్ నెం. 1215105162, ఇంటి నెం. 22-94 వద్ద ఉన్న సుమారు 10 సంవత్సరాల పాత ఇల్లు, ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 380.32, మొత్తం ఏరియా 200.00 చ.గ.లు = 167.22 మీ.లు కలిగిన ఇన్‌సైడ్ నివాస జోన్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 120 అడుగుల వెడల్పు ర & భ రోడ్డు (తొర్రూర్ నుండి తిరుమలగిరి వరకు), పశ్చిమం: సిసి రోడ్డు, ఉత్తరం: దాత భూమి, దక్షిణం: జాటోత్ రాగూర్ ఇల్లు. | |
| 9 | AP/HDB/SRPT/A000000206. 1. శ్రీ లింగంపల్లి కృష్ణ రుణగ్రహీత 2. శ్రీమతి లింగంపల్లి యాదమ్మ సహ రుణగ్రహీత-1-74, కనగల్, నల్గొండ, అర్బన్, నల్గొండ, తెలంగాణ, భారతదేశం 508255 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.7,51,758/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 7,50,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నల్గొండ జిల్లా, కనగల్ మండలం, బుడుమర్లపల్లి రెవెన్యూ గ్రామం, అస్సెస్‌మెంట్ నెం. 32807590074, ఇంటి నెం. 1-74 వద్ద ఉన్న సుమారు 12 సంవత్సరాల పాత ఇల్లు, ప్లింత్ ఏరియా ఆర్.సి.సి. 615.00 & ఎ.సి.సి. 414.00 చ.అ.లు, మొత్తం ఏరియా 349.44 చ.గ.లు = 292.16 మీ.లు కలిగిన ఇన్‌సైడ్ నివాస జోన్ యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: సిసి రోడ్, పడమర: సిసి రోడ్, ఉత్తరం: చిలుకల పద్మ ఇళ్ళు, దక్షిణం: బొంత రాములు ఇల్లు. | |
| 10 | AP/HDB/SRPT/A000000089 & AP/HDB/SRPT/A000000402. 1. శ్రీ పాలడుగు రవి కుమార్ రుణగ్రహీత 2. శ్రీమతి పాలడుగు ప్రియాంక సహ రుణగ్రహీత - ఇం.నం: 3-12-3/23/2/2, సీతారాంపు, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, భారతదేశం - 508213 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.15,90,838/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 10,10,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట్ మున్సిపాలిటీ మరియు జిల్లా క్రింద సూర్యాపేట్ రెవెన్యూ గ్రామం వద్ద ఉన్న 102.19 చ.మీ.లకు సమానమైన 122.22 చ.గ.ల విస్తీర్ణముతో ప్లాన్ ప్రకారం కలిగి ఉండి ఇన్‌సైడ్ నివాస జోన్, పూర్తి అయిన ఇంటి నెం. నెం.3-12-3/23/2/2 యావదాస్తి. (ప్లింత్ ఏరియా 513.00 చ.అ.లు ఆర్.సి.సి. (గ్రౌండ్ ఫ్లోర్) (ప్లింత్ ఏరియా 513.00 చ.అ.లు ఆర్.సి.సి. 1వ అంతస్తు). సరిహద్దులు: ఉత్తరం: గయార శ్రీను ఇల్లు, దక్షిణం: 12 అడుగుల రోడ్డు, తూర్పు: జిల్లా మరియమ్మ ఓపెన్ ప్లేస్, పశ్చిమం: బండి సోమయ్య ఇల్లు. | |
| 11 | AP/HDB/NLGD/A000000280. 1. శ్రీ రమావత్ వాలు రుణగ్రహీత 2. శ్రీమతి రమావత్ సుజాత సహ రుణగ్రహీత 3. రమావత్ దులియా సహ రుణగ్రహీత - 2-102, తిమ్మాపురం, తూర్పు తండా, అర్బన్, మిర్యాలగూడ, తెలంగాణ, భారతదేశం - 508207 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.3,78,784/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 5,10,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: టి.ఎస్., నల్గొండ జిల్లా, దామరచెర్ల మండలం, తిమ్మాపూరం రెవెన్యూ గ్రామం, తూర్పు తాండ గ్రామం వద్ద ఉన్న 20 సంవత్సరాల వయస్సు గల భవనము, 341 చ.అ.ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా, 268 చ.గ.లు లేదా 224.04 చ.మీ.ల విస్తీర్ణము గల బ్లాక్ నెం. 02, రామవత్ దులియా డోర్ నెం.2-102 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అర్ హస్యా ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ రోడ్, తూర్పు: డి.హరియా భూమి, పశ్చిమం: డి సైదా ఇల్లు. | |
| 12 | AP/HDB/SRPT/A000000236. 1. శ్రీ ఉదయ్ కుదురుపాక రుణగ్రహీత 2. శ్రీమతి కుదురుపాక పూజిత సహ-రుణగ్రహీత 3-86, 1, కొమ్మాల, జాజిరెడ్డిగూడెం, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, భారతదేశం- 508222 మరియు జిల్లా రిజిస్టర్ సూర్యాపేట జిల్లా పరిషత్ జాజిరెడ్డిగూడెం మండలం, జాజిరెడ్డిగూడెం మండలం, కొమ్మల రెవెన్యూ గ్రామం, 480 చ.గ.లు లేదా 402 చ.మీ.లు, ఇం.నెం. 2-2, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ - 508222 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.9,06,654/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 9,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట్ జిల్లా, జాజిరెడ్డిగూడెం మండలం, కొమ్మల గ్రామం, 721.92 చ.అ.ల ఆర్.సి.సి., ప్లాన్ ప్రకారం 480 చ.గ.లు = 401.34 చ.మీ.ల విస్తీర్ణము కలిగి ఉన్న భూమి, నెం.2-2 గల కూల్చివేసి కొత్తగా నిర్మిస్తున్న ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రవ్వ శ్రీను ఇల్లు, పశ్చిమం: ముస్కు మధుసూదన్ రెడ్డి ఇల్లు, ఉత్తరం: 12 అడుగుల సి.సి.రోడ్ దక్షిణం: బసాని లక్ష్మయ్య ఇల్లు. | |
| 13 | AP/HDB/SRPT/A000000178. 1. శ్రీమతి బొమ్మిశెట్టి సాయి స్పందన రుణగ్రహీత 2. శ్రీ బొమ్మిశెట్టి సుందరయ్య సహ రుణగ్రహీత- ఇం.నెం. 1-38, వెంగన్న గూడెం, నిడమనూరు, అర్బన్, నిడమనూరు, తెలంగాణ, భారతదేశం - 508278 | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.4,97,592/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 7,90,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట్ జిల్లా (జిల్లా రిజిస్ట్రార్: నల్గొండ & సబ్-రిజిస్ట్రార్: కోదాడ), కోదాడ మండలం, కోదాడ రెవెన్యూ, కోదాడ మున్సిపాలిటీ, నూతన ప్లాట్టింగ్ ఏరియా, కె.కె.గూడెం కాని బ్లాక్ నెం. 12, సర్వే నెం. 1043/2/1లోని 2వ బిటం 265 చ.గ.ల లోని 73.8 చ.గ.లు = 61.6 చ.మీ.ల (ఉత్తర భాగం) విస్తీర్ణము గల ఖాళీ స్థలము యావదాస్తి. సరిహద్దులు ఉత్తరం: నలజాల లలిత స్థలం, దక్షిణం: అంబడికర్ర జయలక్ష్మి & ఇతరుల స్థలం. తూర్పు: 24' మున్సిపాలిటీ రోడ్, పడమర: మట్ట పుల్లయ్య & ఇతరుల స్థలం | |
| 14 | AP/GAJ/GAJL/A000000216. 1. శ్రీమతి జయమ్మ బండారి రుణగ్రహీత 2. శ్రీ జంగయ్య బండారి సహ-రుణగ్రహీత - ఇం.నెం. 4-32/ఎ, ఇబ్రహీంపట్నం, మెట్రో, తెలంగాణ, భారతదేశం - 501506. మరియు ఇం.నెం. 4-223, ఖాల్సా ఇబ్రహీంపట్నం గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, రంగారెడ్డి జిల్లా, మెట్రో, భారతదేశం- 501506. | 15/05/2025 & 15-05-2025 నాటికి రూ.13,02,686/- ఎన్‌పిఏ తేదీ: 03-05-2025; రుణం మొత్తం: రూ. 13,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం, ఖాల్సా ఇబ్రహీంపట్నం గ్రామం వద్ద ఉన్న 218.4 చ.అ.ల ఆర్.సి.సి. రూఫ్ ప్లింత్ ఏరియాతో పాటు 102.17 చ.మీ.లకు సమానమైన లేదా 122.2 చ.గ.ల విస్తీర్ణము గల అస్సెస్‌మెంట్ నెం. 1178002517, ఇం.నెం. 4-223లోని ఆర్.సి.సి. గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రవీందర్ ఇల్లు. దక్షిణం: రోడ్డు. తూర్పు: రోడ్డు. పశ్చిమం: రవీందర్ ఇల్లు. | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 08.06.2025 సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున

# బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ జన్మదిన వేడుకలు

చేవెళ్ల జూన్ 07 (నినాదం న్యూస్): బిఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర నాయకుడు శివ ప్రకాష్ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్ ఫనిగిరి కాలనీలోని ఆదర్శ ఫౌండేషన్ అనాధ పిల్లల శరణాలయంలో గల అనాధ పిల్లలతో స్థానిక నాయకులు కేక్ కట్ చేయించి, వారికి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. మలక్ పేట్ లోని ఫిన్ డీప్ స్కూల్ విద్యార్థులకు, మారుతి నగర్ హనుమాన్ ఆలయం వద్ద పేదలకు ఆహారాన్ని అందజేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో బిఆర్ఎస్ విద్యార్థి నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. రమేష్ గౌడ్ మాట్లాడుతూ యువనేత శివ ప్రకాష్ ఉద్యమ కాలం నుంచి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారన్నారు. అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీలో గొప్ప పదవులు పొందాలని మనస్ఫూర్తిగా భగవంతుడుని కోరుకుంటున్నానని ఆకాంక్షించారు. శివ ప్రకాష్ కు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తిరుపతి బాలాజీ ప్రసాదించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్‌డీఏ పక్షాలు మోడీ భజన మానాలి!

సంపాదకీయం



ఎన్‌డీఏ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణించాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్ లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసుకోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్ధతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పొరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పొరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ.. అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# ఏరువాక సాగే కాలం మృగశిర..

## వ్యవసాయ పనులకు అనుకూలం




భారతీయ జ్యోతిష సాంప్రదాయ ప్రకారం ఒక్కో కార్తెలో దానికి సంబంధించి ప్రకృతిలోని మార్పు, దానివలన జరిగే ప్రత్యేకాంశలను సవివరంగా వివరించింది. ఈ కార్తెల ఆధారంగా వ్యవసాయ దారులు, జానపదులు ( గ్రామీన ప్రాంతం వారు) ఎక్కువగా వీటిపై ఆధారపడి చేయువృత్తులు, వ్యవసాయం సాగు ఈ కాలగణనతో కార్తెల అధారంగా వారి పంటల నిర్ణయం, సాగు చేసుకుంటారు. సూర్యుడు మృగశిర నక్షత్రంలో ప్రవేశించిన నాటి నుండి మృగశిరకార్తె ఏర్పడుతుంది. ఈ కార్తె నుండి వర్షాలు పడతాయని అన్నదాతల భావన. ఇదే సమయంలో మన ప్రాంతంలోకి నైఋతి ఋతుపవనాలు ప్రవేశిస్తాయి. పురాణ గాధ ప్రకారం మృగశిరస్సు కలిగిన మృగవ్యాధుడు అను వృతాసురుడు వరప్రభావంచే పశువులను, పంటలను హరించి వేయడం ప్రకృతి భీభత్సాలాను సృష్టించడం, వర్షాలకు అడ్డుపడటం జరుగుతూ ఉండేది. ఆయన చనిపోకుండా అనేక వరాలు కలిగి ఉండటంచేత, ఇంద్రుడు సముద్ర అలల నుండి వచ్చే నురుగును ఆయుధంగా చేసి చంపాడు. ఖగోళంలో ఇంద్ర నక్షత్రమైన జ్యేష్టాకు, మృగశిరకు 180 డిగ్రీల దూరంలో ఉండటం వలన, తూర్పు ఆకాశంలో ఇంద్ర నక్షత్రం ఉదయించగానే, వృతాసుర నక్షత్రం అస్తమిస్తుంటుంది. భారతదేశంలో మృగశిర కార్తెకు విశేష ప్రాధాన్యత ఉంది. రోహిణి కార్తెలో, రోళ్లు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి, ఈ కార్తెలో వచ్చే నైరుతి రుతుపపవనాలతో వాతావరణం చల్లబడి, ఉపశమనం కలుగుతుంది. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారు. ఏరువాక అంటే నాగటి చాలు.. ఈ కాలంలో రుతుపవనాలు విస్తరించి, తొలకరి జల్లులు పడగానే, పొలాలు దున్ని పంటలు వేయడం మొదలుపెడతారు. చంద్రుడు ఒక్కొక్క నక్షత్రం సమీపంలో 14 రోజుల పాటు ఉంటాడు. ఏ నక్షత్రం సమీపంలో ఉంటే.. ఆ కార్తెకు ఆ పేరు పెడతారు. సౌరమానం ప్రకారం గణించడంతో ఈ కార్తెలు గ్రెగేరియన్ క్యాలెండరు ప్రకారం ఏటా ఒకే తేదీల్లో వస్తాయి. అశ్వినితో ప్రారంభమై రేవతితో ముగిసే కార్తులు ఇరవ్కె ఏడు నక్షత్రాల పేర్లతో ఉన్నాయి. అవి 1.అశ్వని, 2.భరణి, 3.కృత్తిక, 4.రోహిణి 5.మృగశిర 6. ఆరుద్ర 7.పునర్వసు 8.పుష్యమి 9.ఆశ్లేష 10.మఖ 11.పుబ్బ 12.ఉత్తర 13.హస్త 14. చిత్త 15.స్వాతి 16.విశాఖ 17.అనూరాధ 18. జ్యేష్ఠ 19.మూల 20.పూర్వాషాడ 21.ఉత్తరాషాడ 22. శ్రవణం 23.ధనిష్ట 24.శతభిషం 25.పుర్వాబాధ్ర 26. ఉత్తరాబాధ్ర 27.రేవతి. అశ్వినితో ప్రారంభమై రేవతీతో ముగిసే వరకు మొత్తం ఇరవై ఏడు నక్షత్రాల పేర్లతో కార్తెలు ఉన్నాయి. ప్రస్తుతం మృగశిర నక్షత్రానికి చేరువలో చంద్రుడు ఉండటం వల్ల దీనికి "మృగశిర కార్తె" అనే పేరు వచ్చింది. వైశంపాయనుడు మృగశిర కార్తె రోజునే తన శిష్యుడైన యాజ్ఞవల్క్యునికి తైత్తిరీయోపనిషత్తును బోధించాడని అంటారు. ఈ ఉపనిషత్తు వర్షాధిపతి అయిన వరుణదేవుని ప్రార్థనతోనే ప్రారంభం అవుతుంది. ఈ కార్తె ప్రాధాన్యత మనకు భగవద్గీతలోనూ కనిపిస్తుంది.. తొలకరి జల్లుల అనంతరం ధరణి నుంచి ఉద్భవించి వ్యాపించే పరిమళాన్ని తానేనని వివరిస్తాడు శ్రీకృష్ణుడు. ఈ సమయంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండి, మానవునిలో ఓజస్సు, తేజస్సు మృగశిర కార్తె అనంతరం అధికం అవుతాయని జీవకుడనే ప్రాచీన వైద్యుడు, తన గ్రంథాల్లో వివరించాడు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ రోజున ఆధ్యాత్మిక చింతనతో గడపాలని శాస్త్రాలు చెపుతున్నాయి. మృగశిర కార్తె మొదటి రోజును దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో మృగశిర, మృగం, మిరుగు, మిర్గం పేర్లతో వ్యవహరిస్తారు. ఈ రోజున ప్రజలు బెల్లంలో ఇంగువను కలుపుకుని సేవిస్తారు. ఇంగువ శరీరంలో ఉష్ణాన్ని ప్రేరేపించి.. వర్షాకాలంలో సోకే వ్యాధులను నియంత్రిస్తుందని పెద్దలు చెబుతారు. అలాగే మృగశిర కార్తె ప్రారంభం రోజున చేపలు / ఇతర మాంసాహారం తింటే వ్యాధులు దరిచేరవని ప్రజల విశ్వాసం..ఈ కాలంలో పడే వర్షపు నీటిని వృధా పోనివ్వకుండా సద్వినియోగ పరుచుకునే మార్గాలను అన్వేశించాలి. ఇంకుడు గుంతల నిర్మాణం వలన మనకు భవిష్యత్తులో అవి భూమిలో నీటి నిల్వలను పెంచి చెరువులు, భావులు, బోర్లు ఎండి పోకుండా ఉపయోగపడతాయి. అలాగే భూవసతి ఉన్న చోటల్లా, ఎక్కువ మోతాదులో చెట్లను నాటాలి. స్థలంలేని వాళ్ళు మనం నివసించే పరిసర ప్రాంతాలలో, మన ఊరి రోడ్డునకు ఇరువైపులా, శక్తి వంచన లేకుండా చెట్లను నాటితే, అవి మనకు మేలు చేస్తాయి. భవిష్యత్తులో అవే కాపాడుతాయి. సమాజానికి ఉపయోగడే పనులకు సమిష్టిగా పనిచేయ సంకల్పించడం ప్రతివారీ సామాజిక బాధ్యత.

**- రామ కిష్టయ్య సంగనభట్ల,**
**9440595494**

# సాగర గర్జన..

## మనకు ఊపిరిపోసే దానిని కాపాడుకుందాం !!!




**జూన్ 8 ఈ తేదీని మన క్యాలెండర్లలో గీసుకుని పెట్టుకోండి మిత్రులారా! ఈ రోజు ప్రపంచమం తా ఏకమై ప్రపంచ సాగర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంది. ఇది కేవలం పండగ కాదు, మన సాగరాలు, వాటిలోని జీవరాశిని కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేసే ఓమహత్తర సందర్భం. నిజానికి, ఈ రోజుల్లో ఇది గతంలో ఎన్నడూ లేనంత అత్యవసరం. ఈ సంవత్సరం దినోత్సవానికి ఎంచుకున్న నినాదం, "అద్భుతం: మనకు ఆధారాన్నిచ్చేది నిలబెట్టుకుం దాం," అన్నది మనకూ, సాగర ప్రపంచానికీ ఉన్న అపారమైన బంధాన్ని, దాని జీవశక్తిని వెంటనే పునరుద్ధరించాల్సిన ఆవశ్యకతను అద్భుతంగా తెలియజేస్తోంది.**



**ప్రపంచ సాగర దినోత్సవం ఎందుకు అవసరం?**
మన భూమి ఉపరితలంపై ఏకంగా 70% ఆవరించి ఉన్న సాగరాలు కేవలం నీటి రాశులు మాత్రమే కాదు. అవి ఈ భూమికి ప్రాణం, సమస్త జీవరాశి మనుగడకు అత్యంత కీలకమైన పనులు చేస్తాయి. మనం పీల్చే ఆక్సిజన్‌లో కనీసం సగానికి పైగా సాగరాలే ఉత్పత్తి చేస్తాయి. కోట్లాది మందికి అన్నం పెట్టి, ప్రపంచంలోని 80% జీవవైవిధ్యాన్ని తమ ఒడిలో చేర్చుకుని, సాగరం మన మనుగడకు ప్రధాన ఆధారం. ఆర్థికంగా కూడా ఇది చాలా కీలకంబీ 2030 నాటికి సుమారు 4 కోట్ల మంది సాగర ఆధారిత పరిశ్రమల్లో బతుకుతెరువు పొందవచ్చని అంచనా. అయినప్పటికీ, ఈ అమూల్యమైన ప్రకృతి సంపద ఇప్పుడు ఊహించని బెదిరింపులను ఎదుర్కొంటోంది. దశాబ్దాల తరబడి మనిషి చేసిన కార్యకలాపాలు మన సాగరాలను పతనం అంచుకు నెట్టేశాయి. దీనివల్ల సాగర పర్యావరణ వ్యవస్థలకు, తద్వారా మానవ జాతికి తీవ్రమైన పరిణామాలు తప్పడం లేదు. ప్రపంచ సాగర దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం సాగర సౌందర్యాన్ని ఆస్వాదించడం ఒక్కటే కాదు, మనిషి చర్యల వల్ల కలిగే నష్టాలను ప్రజలకు తెలియజేయడం, సాగర సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా ఒక ఉద్యమాన్ని రేకెత్తించడం, సాగరాల స్థిరమైన నిర్వహణ కోసం ప్రపంచాన్ని ఏకం చేయడం.

**అతి చేపల వేట:**
సాగర జీవనం, జీవవైవిధ్యానికి తగులుతున్న అతి పెద్ద దెబ్బల్లో ఒకటి అతి చేపల వేట. చేపల సంఖ్య వాటి పునరుత్పత్తి సామర్థ్యం కంటే వేగంగా పట్టుబడినప్పుడు ఇది జరుగుతుంది, ఫలితంగా వాటి సంఖ్య అడుగంటిపోతుంది. గణాంకాలు మనల్ని కలవరపెడుతున్నాయి: 2024 నాటికి, ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ పర్యవేక్షిస్తున్న 500 చేపల నిల్వల్లో 37% పైగా అతిగా వేటాడబడుతున్నాయని అంచనా. ఇది 1970తో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ! అతి చేపల వేట వల్ల కలిగే పరిణామాలు చాలా భయంకరమైనవి. కుప్పకూలుతున్న చేపల సంఖ్య సాగర జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తుంది. పర్యావరణ వ్యవస్థల సున్నితమైన సమతుల్యతను చిందరవందర చేస్తుంది. సముద్రపు ఆహారంపై ఆధారపడే లక్షలాది మంది ప్రజల జీవనోపాధిని, ఆకలిని ప్రమాదంలో పడేస్తుంది. 1992లో కెనడాలోని గ్రాండ్ బ్యాంక్స్ కాడ్ ఫిషరీ మొత్తం నాశనం కావడం, దానివల్ల 35,000 మంది మత్స్యకారులు నిరుద్యోగులు కావడం, ఒక గుణపాఠం లాంటిది. 2024 ప్రపంచ ఆక్వాకల్చర్ స్థితి ( సోఫియా) నివేదిక ఈ సంక్షోభాన్ని మరింత స్పష్టం చేసింది. చేపల నిల్వల్లో మూడింట ఒక వంతుకు పైగా (37.7%) స్థిరమైన పరిమితులను మించి వేటాడబడుతున్నాయి. అతి చేపల వేట ప్రధానంగా స్వల్పకాలిక లాభాపేక్ష, సరైన సమాచారం లేకపోవడం, నివేదించబడని, నియంత్రించబడని చేపల వేట వల్లనే జరుగుతుంది.

**అనుకోకుండా చిక్కిన చేపలు (బైకేచ్) జీవవైవిధ్యం – కనిపించని నష్టం**
చేపలను ఉద్దేశపూర్వకంగా పట్టడంతో పాటు, అనుకోకుండా చిక్కిన చేపలు సమస్య పరిస్థితిని మరింత దిగజార్చుతుంది. చేపల వేట కార్యకలాపాల సమయంలో అనుకోకుండా వలలో పడే సముద్ర జాతులను ఇది సూచిస్తుంది. ఈ విచక్షణారహిత పద్ధతి తాబేళ్లు, డాల్ఫిన్‌లు వంటి అంతరించిపోతున్న, బెదిరింపులకు గురైన రక్షిత జాతుల ప్రాణాలకు ముప్పు తెస్తుంది. ఇది ఇతర జాతులు ఆహారంగా ఆధారపడే చేపలను తొలగించడం ద్వారా ఆహార గొలుసును కూడా దెబ్బతీస్తుంది. చిన్న చేపల సంఖ్యను నాశనం చేస్తుంది. అవి పునరుత్పత్తి వయస్సుకు చేరకుండా అడ్డుకుంటుంది. గత 50 సంవత్సరాలలో చేపల వేట వల్ల సాగర జీవవైవిధ్యం కోల్పోవడం మన సాగరాలపై అత్యంత తీవ్రమైన ప్రభావాన్ని చూపింది.

**వాతావరణ మార్పు నిశ్శబ్దంగా చంపేసే ప్రవాహం**
ఈ సమస్యలను మరింత పెంచుతున్నది వాతావరణ మార్పు మన సాగరాలపై చూపుతున్న వేగవంతమైన ప్రభావం. మన భూమి వాతావరణాన్ని నియంత్రించడంలో సాగరం కీలక పాత్ర పోషిస్తుంది. భూమి వాతావరణంలో పేరుకుపోయిన వేడిలో 93%, శిలాజ ఇంధనాల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్లో నాలుగింట ఒక వంతును అది గ్రహిస్తుంది. అయితే ఈ శోషణకు ఒక మూల్యం ఉంది. సాగర ఉష్ణోగ్రతలు 2100 నాటికి 1-4°C పెరుగుతాయని అంచనా. గత 30 సంవత్సరాలలో సాగర వేడిగాలులు 50% పైగా పెరిగాయి. ఈమార్పులు సాగర ఆమ్లీకరణ, ఆక్సిజన్ స్థాయిలలో మార్పులు, సాగర ప్రవాహాల మార్పులకు దారితీస్తాయి. ఇవన్నీ సాగర జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ఆమ్లీకరణ సాగర ఆవాసాలు జాతుల నష్టానికి దారితీస్తాయి. మారుతున్న ప్రవాహాలు చేపల సంఖ్య పంపిణీని మారుస్తున్నాయి. మొత్తం పర్యావరణ వ్యవస్థల రూపురేఖలను మార్చేస్తున్నాయి. మన సాగరాలను నిలబెట్టుకోవాలంటే, మనం ఈ వాతావరణ ప్రేరిత మార్పులకు అనుగుణంగా చేపల వేట పద్ధతులను మార్చుకో వాలి. స్థిరమైన నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**సాగర జీవవైవిధ్యం ప్రాముఖ్యత:**
సాగరం యొక్క అపారమైన జీవవైవిధ్యం ప్రపంచంలోని 80% జాతులకు నిలయం కేవలం ఒక సంఖ్య కాదుబీ ఇది సాగర పర్యావరణ వ్యవ స్థల స్థితిస్థాపకత మరియు అనుకూలతకు ప్రా ణం. విభిన్నమైన పర్యావరణ వ్యవస్థ పర్యావరణ మార్పులను తట్టుకోవడానికి మెరుగ్గా సిద్ధంగా ఉంటుంది, తద్వారా కార్బన్ నిల్వ, నీటి శుభ్రపర చడం వంటి ముఖ్యమైన సహజ ప్రక్రియలు నిరంతరాయంగా పనిచేసేలా చూస్తుంది. కొన్ని జాతులకు సారూప్య పర్యావరణ పాత్రలు ఉండ వచ్చు, ఒక జాతి క్షీణించినట్లయితే మరొకటి ఆ స్థానాన్ని భర్తీ చేయగలదు. అయితే, లార్జెటూత్ సాఫిష్ వంటి కొన్ని జాతులు ప్రత్యేకమైనవి, వాటి విలుప్తత లక్షలాది సంవత్సరాల పరిణామాన్ని కోల్పోవడమే అవుతుంది.


**మనకు ఊపిరిపోసే దానిని కాపాడుకుందాం!**
కఠినమైన వాస్తవం ఏమిటంటే, మనం సాగరం నుండి అది తిరిగి పునరుత్పత్తి చేయగలిగే దాని కంటే ఎక్కువ తీసుకుంటున్నాము. 90% పెద్ద చేపల సంఖ్య తగ్గిపోయి, 50% పగడపు దిబ్బలు నాశనం కావడంతో, ఈ అసమతుల్యత స్పష్టంగా కనిపిస్తోంది. ఐక్యరాజ్యసమితి సాగర శాస్త్ర దశాబ్దం, ప్రపంచ సాగర సదస్సుతో గుర్తించబడిన ఈ ప్రపంచ సాగర దినోత్సవం, సాగరంతో మనకు ఉన్న లోతైన అనుబంధాన్ని శక్తివంతంగా గుర్తుచేస్తుంది.

**కార్యాచరణకు పిలుపు:**
సాగరానికి సంబంధించిన మన నిర్ణయాలలో జిజ్ఞాస, వివేకం, సామూహిక శ్రేయస్సు పట్ల నిబద్ధతతో ముందుకు సాగమని ప్రోత్సహిస్తుంది. ఇది వ్యక్తులు, సంఘాలు, ప్రభుత్వాలందరికీ ఒక కార్యాచరణకు పిలుపు. మనం స్థిరమైన చేపల వేట పద్ధతులను అవలంబించాలి. అక్రమ చేపల వేటను అరికట్టాలి, వాతావరణ మార్పులను తగ్గించాలి. సంరక్షణ ప్రయత్నాలలో చురుకుగా పాల్గొనాలి. సాగరంతో ఒక కొత్త సమతుల్యతను సృష్టించడానికి కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే. దాని సంపదను హరించకుండా దాని జీవశక్తిని పునరుద్ధరించే ఒకటి. మనం భవిష్యత్ తరాలకు దాని ఆరోగ్యాన్ని నిర్ధారించగలము. మనం దరికి ఆధారాన్నిచ్చే ఈ జీవ నాడిని సురక్షితం చేయగలము. మరి ఈ సాగర దినోత్సవం రోజున సాగరం పట్ల మన బాధ్యతను అమలు చేద్దాం.



**- జనక మోహనరావు.దుంగ, 8247045230**

# బంగారం ధరల దోబూచులాట



**న్యూఢిల్లీ :** బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర

## స్వల్పంగా తగ్గిన ధరలు

ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్


## ఉద్యోగ, ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

**కడప, జూన్ 7 (నినాదం) :** దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా.. దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేందప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ



సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదం టేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

# భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !



**తిరుమల :** భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. మున్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగా ఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# పవన్‌కళ్యాణ్ అడ్డాలో ఇసుక తుపాన్..!

పిఠాపురం, (నినాదం న్యూస్): కాకినాడ జిల్లా పిఠాపురంలో ఇసుక తుఫాన్ రేగింది. ఇది కాస్త రాజకీయ తుఫాన్ గా మారిపోతోంది. పవన్ అడ్డాగా పిలుస్తున్న పిఠాపురంలో ఇసుక మాఫియా వివాదం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అడ్డదారుల్లో అక్రమ ఇసుక తవ్వకాలకు గేట్లు ఎత్తేశారు. ఇసుక రేణువు కూడా కదలనివ్వను.. సహజ సంపద దోచుకునే అవకాశం ఉండదన్న పవన్ మాటలు గాలిలో కలిసిపోయాయి. ఏకంగా జనసేనలో ఉన్న వైసీపీ నేతలే ఈ అక్రమ తవ్వకాలకు దారులు తెరిచారన్న విమర్శలు వస్తున్నాయి. దీనిపై కూటమి నేత పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మ పోరుబాట పట్టారు. తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధపడుతున్నారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఇసుక తుఫాన్ కాస్త రాజకీయ తుఫాన్‌గా మారిపోయింది. జనసేనకు చెందిన కొందరు నేతలు ఇసుక అక్రమ తవ్వకాలు చేపడుతున్నారని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. బొండు ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న ఉప్పాడ తీర గ్రామం రావివారిపోడు ప్రాంతాన్ని వర్మ కార్యకర్తలు, ఆయా గ్రామాల నేతలతో కలిసి స్వయంగా పరిశీలించారు. అక్కడ పెద్ద పెద్ద



బొండు ఇసుక తవ్విన గోతులు చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెట్టు పుట్టా తెలియకుండా తవ్వకుపోతున్న పరిస్థితిని మీడియాకు చూపించారు. గత వారం రోజులుగా పెద్ద ఎత్తున రాత్రుళ్లు తవ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అసలు తాము ప్రభుత్వంలో ఉన్నామా అనే సందేహాన్ని వర్మ వ్యక్తం చేశారు. పోలీసులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీనిపై తాను జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వర్మ వెల్లడించారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చేందుకు కొంత మంది చేస్తున్న పని అని వర్మ అన్నారు. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

**జనసేనలోకి చేరిన వాళ్ల పనేనా..?**

పిఠాపురం నియోజకవర్గంలో అక్రమ ఇసుక తవ్వకాలు కొత్తేమి కాదు. అయితే గతంలో వైసీపీ వాళ్లు ఇష్టానుసారంగా తవ్వుకున్నారని వారిపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఎన్నికల ముందు పవన్ కూడా బొండు ఇసుక తవ్వకం దారులపై చర్యలు తీసుకుంటామని, సహజ సంపద కాపాడతామని హామీ ఇచ్చారు. అయితే ఇటీవల కాలంలో జనసేనలోకి చేరిన కొంత మంది వైసీపీ నేతలు పాతబాటలోనే వెళ్లడం దానికి కూటమి ప్రభుత్వాన్ని కలపడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. దీనిపై వర్మ సైతం జనసేన నేతల తీరును పరోక్షంగా తప్పుబట్టారు. గతంలో తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు తీసుకోకుండా మరలా తవ్వకాలు జరుగుతున్నాయంటే ఏలా అర్థం చేసుకోవాలని ఆయన ప్రశ్నిస్తున్నారు.

కావాలనే చేస్తున్నారా.. పవన్‌కి తెలిసే జరుగుతున్నాయా? అనే అనుమానాలను టిడిపి వర్మ వ్యక్తం చేశారు. అయితే అక్రమ ఇసుక తవ్వకాలకు అధికారులు ప్రొత్సాహం ఉందనే వార్తల వెనుక ఖచ్చితంగా అధికార పార్టీ అండదండలు పుష్కలంగా ఉన్నట్టు తెలుస్తోంది. టిడిపి వర్మకు మాత్రం దీనిని పూర్తిగా వ్యతిరేఖిస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరిగితే ప్రజలతో కలిసి పోరాటానికి సిద్ధపడతామని చెబుతున్నారు. మొత్తంగా ఇక్కడ పరిస్థితి చూస్తుంటే..ఇసుక తుఫాన్ కాస్తా రాజకీయ తుఫాన్‌గా మారిపోతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## కాలినడకన వెళ్లే శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్



తిరుపతి, (నినాదం న్యూస్): తిరుమల శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టు మార్గాన కాలినడకన వెళ్లే భక్తులకు టీటీడీ గుడ్‌న్యూస్ తెలిపింది. అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌లో దివ్యదర్శనం టోకెన్ల జారీని నిన్నటి నుంచి ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి మెట్టు దివ్యదర్శనం టోకెన్ కేంద్రాన్ని శ్రీవారి మెట్టు నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్‌కు మార్చడంపై భక్తుల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. శ్రీనివాస మంగాపురం ఆలయంలో కౌంటర్లను ఏర్పాటు చేయడానికి భారత పురావస్తు శాఖ అనుమతి రావాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియకు కొంత సమయం పడుతుండటంతో భక్తుల సౌకర్యార్థం టోకెన్ కౌంటర్లను తాత్కాలికంగా భూదేవి కాంప్లెక్స్‌కు మార్చామన్నారు. భూదేవి కాంప్లెక్స్ లో ఇప్పటికే పూర్తిస్థాయిలో ఎస్ ఎస్డీ టోకెన్లను జారీ చేసే మౌలిక సదుపాయాలు, మానవవనరులు ఒకే చోట చాలా కాలంగా ఉండడం వల్ల ఇక్కడ నుంచి జారీ చేస్తున్నామన్నారు. శ్రీవారి మెట్టు డీడీ టోకెన్లను జారీ చేయడానికి నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామని, టీటీడీ ఏర్పాట్లపై భక్తులు కూడా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రవాణా వ్యవస్థ కూడా బాగా ఉందని, బస్ స్టాండ్ కూడా అలిపిరిలోనే ఉందన్నారు. భక్తులు శ్రీవారి మెట్టు చేరుకోవడానికి సౌకర్యంగా ఉంటుందని వెల్లడించారు. భక్తులకు సేవలు అందించడానికి శ్రీవారి సేవా వాలంటీర్లతో పాటు పరిపాలనా, నిఘా, అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించామన్నారు. భక్తులకు ఇబ్బంది లేకుండా డీడీ టోకెన్లను జారీ చేయడానికి టీటీడీ విస్తృతమైన ఏర్పాట్లు చేసిందన్నారు.

# పొగాకు రైతులను రోడ్డున పడేసిన కూటమి

అమరావతి (నినాదం): రాష్ట్రంలో పొగాకు పండిరచిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో విరీడియాతో మాట్లాడుతూ కొనుగోలు చేసే వారు లేక పొగాకు రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు- వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 11న ప్రకాశం జిల్లా పొదిలికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వెడుతున్నారని వెల్లడిరచారు. ఒక్క పొగాకే కాకుండా రాష్ట్రంలో కోకో, మామిడి, మిర్చి ఇలా ఏ పంట చూసినా రైతుల కష్టాలను ఆదుకునే వారే కనిపించడం లేదని ధ్వజమెత్తారు. వ్యవసాయం దండుగ అనే రీతిలోనే సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ పొదిలి వెడుతున్నారని ప్రకటించగానే, కూటమి ప్రభుత్వం స్పందించి హడావుడిగా పొగాకు కొనుగోళ్ళ విషయంలో చర్యలు తీసుకుంటు-న్నామని ప్రకటించి, చేతులు దులుపుకుంది. వర్షాల వల్ల వైఎస్ జగన్ ముందుగా ప్రకటించిన తేదీకి బదులుగా ఈ నెల 11వ తేదీన వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలియగానే మళ్లీ మంత్రులు ప్రెస్‌విరీట్ పెట్టి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటు-న్నామంటూ హావిరీలు గుప్పిస్తున్నారు. కేవలం మాటలకే తప్ప చేతల పరంగా ఎటు-వంటి చర్యలు కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో కొత్త హెలికాప్టర్‌లను కొనుగోలు చేసేందుకు చూపే శ్రద్ధలో కనీసం రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లతో అయినా స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేయలేరా అని రైతులే ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పొగాకు సాగు చేసిన రైతులు కొనుగోలు చేసేవారు లేక అల్లాడిపోతున్నారు. బర్లీ పొగాకును ప్రోత్సహించిన పలు కంపెనీలు తరువాత ఆ పొగాకును కొనుగోలు చేయకుండా మోసం చేస్తున్నా ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. రెండుమూడు బేళ్ళు కొనుగోలు చేసి, మిగిలిన దానిని వదిలిస్తుండటంతో రైతులు అన్యాయమైపోతున్నారు. మొత్తం ఏడు కంపెనీలు సిండికేట్‌గా మారి రేటు- పెరగకుండా రైతులను దగా చేస్తున్నాయి. ఈ రోజు రైతుల వద్ద మొత్తం 55 మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వలు ఉంటే, ఇప్పటి వరకు కేవలం 25 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోళ్ళు చేశారు. మిగిలిన పొగాకును దాచుకునేందుకు కూడా అవకాశం లేకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.1.50 లక్షలు పెట్టు-బడులు పెట్టిన వారికి కనీసం పెట్టిన వ్యయం కూడా గిట్టు-బాటు- కావడం లేదు. తక్షణం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్ళు జరిపించాలి. గతంలో వైఎస్ జగన్ పాలనలో పొగాకు రైతులు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటే ఏకంగా రూ.100 కోట్లు కేటాయించి కొనుగోళ్ళు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంలో ఈక్రాప్, ఇన్సూరెన్స్ కట్టించి, రైతులకు అండగా నిలిచారు. గతంలో ఒంగోలులో కందులు పండకపోతే ఈ-క్రాప్, ఇన్సూరెన్స్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.12000 పరిహారం అందింది. రాష్ట్రంలో రైతుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోంది. రాష్ట్రంలో కోకో రైతులు రూ.900 రేటు- కావాలంటే రూ.450 కొంటున్నారు. అదనగా రూ.50 కల్పిస్తామని చెప్పారే తప్ప అది కూడా కల్పించడం లేదు.

గత ప్రభుత్వంలో రేటుపడిపోయిన సందర్భంలో రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేసి, అవసరమైతే మార్క్‌ఫెడ్‌తో కూడా కొనుగోళ్ళు చేయించి రైతులను ఆదుకున్నాం. మిర్చి రైతులను ఆదుకున్న పరిస్థితి కనిపించడం లేదు. అమ్మబోతే అడవి, ప్రజలు కొనబోతే కొరివిలా తయారైందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారు. మామిడి, కోకో, పొగాకు పంటలకు గిట్టుబాటు రేటు కోసం ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోవడం లేదు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని, 24 గంటల్లో సొమ్ము రైతుకు చెల్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 6న ధాన్యం కొనుగోలు చేసి, నేటికీ చెల్లింపులు చేయలేదు. మంత్రి దుర్గేష్‌ను రైతులు నిలదీసిన విషయం వాస్తవం కాదా? సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఏం చేస్తున్నారు? పదిలక్షల మెట్రిక్ టన్నులకు కానూ, 7 లక్షల మెట్రిక్ టన్నులకే పశ్చిమ గోదావరిజిల్లాలో కొనుగోలుకు అనుమతి ఇచ్చారు. మిగలిన ధాన్యంను ఎవరికి అమ్ముకోవాలి? తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలోనూ ధాన్యం రైతుల పరిస్థితి ఇలాగే ఉందని కారుమూరి అన్నారు. ఎండీయు వాహనాల వల్లే రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతోందని ఆరోపించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ వాహనాలను రద్దు చేసిన తరువాత కూడా అక్రమంగా బియ్యం రవాణా ఎలా జరుగుతోందో చెప్పాలన్నారు.

# కూటమి పాలనలో ఆర్థికస్థితి ఆందోళనకరం

వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా కాగ్ నివేదికలను బయటపెట్టారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా రూ.3,354 కోట్లు- ఉన్నట్లు-గా ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించింది. 2024 ఏప్రిల్‌తో పోల్చితే 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది.ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. సర్దుబాటు- కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.796 కోట్లు- తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ప్రకటించింది. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన




తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉంది. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం' అని చెప్పుకొచ్చారు.

## వేశ్యల రాజధాని అంటూ..
# నిందలు వేస్తారా

అమరావతి (నినాదం): తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం శనివారం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం విరీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'విరీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. విరీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... విరీ ఆయన్ను అదుపులో పెట్టు-కో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు విరీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్‌స్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ.. అ కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణం రాజు అనే వాడు జర్నలిస్టా. నీ ఇంట్లో ఆడవాళ్లే నిన్ను చెప్పుతో కొట్టినా తప్పులేదు. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. నీవు మహిళగా ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలి. నీ భర్తకు ఎలాగు సిగ్గు లేదు... నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మళ్ళీ అమరావతి నుంచి మరో ఉద్యమం మొదలవుతుంది. జగన్ నీచ రాజకీయాలు మానుకో... లేదంటే నువ్వు, నీ భార్య రోడ్ల విరీద తిరగలేరు' అంటూ రాజధాని మహిళలు వార్నింగ్ ఇచ్చారు.

## కాంక్రీట్ కుప్పలో వ్యక్తి మృతదేహం లభ్యం



విశాఖపట్నం, (నినాదం న్యూస్): పెందుర్తి మండలంలో గ్రామం జగనన్న కాలనీలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ముదపాక గ్రామంలో జగనన్న కాలనీలో నిర్మాణం జరుగుతున్న ప్రదేశంలో కాంక్రీట్ కుప్పలో మృతదేహం లభ్యమైంది. కాంక్రీట్ కుప్ప మీద వ్యక్తి పడుకొని ఉండగా.. లారీతో వెనుక నుంచి పిక్కని అన్లోడ్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే కాంక్రీట్ కుప్ప నుంచి దుర్వాసన రావడంతో జెసీబీ ద్వారా పిక్క పై భాగాన్ని తొలగించగా మృతుడి రెండు చేతులు కనిపించాయి. సమాచారం తెలుసుకున్న పెందుర్తి పోలీసులు, క్లూస్ టీం ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేర మోసం

- 53 లక్షలు నొక్కేసిన ఏడుగురు సభ్యుల ముఠా
- కాపుకాసి అరెస్ట్ చేసిన విజయనగరం పోలీసులు



విజయనగరం, (నినాదం న్యూస్): ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం ఏసిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదించాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు.నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురిని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు- అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమాచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు. ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు- పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటు- వేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

నిందితులు నేరం చేసినట్లు అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# టీడీపీకి బిగ్ షాక్..

- రాజంపేట టీడీపీ కీలక నేత రాజీనామా



అమరావతి, (నినాదం న్యూస్): అధికార టీడీపీకి బిగ్ షాక్ తగిలింది. ఈ పార్టీకి చెందిన కీలక నేత రాజీనామా చేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేశారు. ఈ మేరకు లేఖను సీఎం చంద్ర బాబుకు పంపారు. 2024 ఎన్నికల్లో రాజంపేట ఎమ్యెల్యే అభ్యర్థిగా పోటీ కేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. గత కొంతకాలంగా రాజంపేట టీడీపీలో వర్గ విబేధాలు కొనసాగుతున్నాయి. దీంతో ఆయన పార్టీకి దూరంగా ఉన్నట్లు సమాచారం. పార్టీ అధికారం ఉన్నా సుబ్రహ్మణ్యం రాజీనామాతో ప్రస్తుతం రాజంపేట నియోజకవర్గంలో సంచలనంగా మారింది. అయితే రాజీనామా నిర్ణయం ఇప్పటిది కాదని లేఖలో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. ఐదారు నెలల నుంచే ప్రజాభిప్రాయాలు సేకరించానని తెలిపారు. ప్రజా సేవ చేసేందుకు రాజకీయాల్లో కొనసాగుతానని సుబ్రహ్మణ్యం చెప్పారు.కాగా గత ఎన్నికల్లో రాజంపేట ఎంపీగా కిరణ్ కుమార్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లనూ వైసీపీ కైవసం చేసుకుంది.

# రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల



అమరావతి, (నినాదం న్యూస్): ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది.. అయినా, ఒక్కరిపై చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు... శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణవాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు.. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు.. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గనైజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టుకున్నారు.

ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి.. అదుపుతప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మినారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా.?

అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం విరీద, అమరావతి విరీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయా లనుకుంటే, అది విరీ విరీదే పడుతుం దన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహాళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ-, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘా యిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసి పోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

## బందోబస్తును పరిశీలించిన సీపీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (నినాదం న్యూస్) :** బక్రీద్ పర్వదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఈద్గాల వద్ద బందోబస్తును శనివారం సీపీ సాయి చైతన్య పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్, బోధన్ లోని నర్సిరోడ్డు ఈద్గాలను సీపీ పరిశీలించారు. అనంతరం ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాల వద్ద బందోబస్తును ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులను ఆదేశించారు. సీపీ వెంట ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీసీఆర్బీ ఏసీపీ రవీందర్,సీఐలు,ఎస్సైలు ఉన్నారు.

## పలు కుటుంబాలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి పరామర్శ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (నినాదం న్యూస్):** జక్రాన్ పల్లి మండల కేంద్రంలో పలు కుటుంబాలను శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించారు. ఇటీవల అకాల మరణాలతో విషాదంలో మునిగిన కుటుంబాలకు ఎమ్మెల్యే భూపతి రెడ్డి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. జక్రాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైడి మల్లేష్ కుమారుడు గంగారెడ్డి అకాల మరణం చెందడంతో, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామ ర్శించారు. అదే విధంగా, సీనియర్ జర్నలిస్ట్ బుయ్య గంగా ధర్ కుమార్తె వెన్నెల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే, ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జక్రాన్‌పల్లి తాం డాకు చెందిన బాదావత్ గమ్య కుమారుడు బాణావత్ శ్రీను, కేశ్ పల్లి తాండాకు చెందిన బాదావత్ భీమా కుమారుడు బాదావత్ నవీన్ రోడ్డు ప్రమాదాల్లో మర ణించిన సందర్భంలో ఆయా కుటుంబాలను ఎమ్మెల్యే పరామ ర్శించి, తాము అండగా ఉంటా మని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట పీసీసీ డెలికేట్ శేఖర్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ నియో జకవర్గ యువజన అధ్యక్షుడు ఉమ్మాజీ నరేష్, జక్రాన్ పల్లి మం డల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, సోషల్ మీడియా కోర్డినేటర్ వినోద్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా
## కవులు కవిత్వం రాయాలి
### కర్మాజీవి పుస్తకాన్ని ఆవిష్కరించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (నినాదం న్యూస్) :**నిజామాబాద్ నగరానికి చెందిన కవి ఇప్పకాయల సుదర్శన్ రచించిన కర్మజీవి కవితా సంపుటిని శనివారం నిజామాబాదు నగరంలోని మార్కండేయ కల్యాణ మండపంలో నిజామబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ ప్రజలను చైతన్య వంతుల్ని చేసేలా కవులు కవిత్వం రాయాలని సూచించారు.కర్మ జీవి అనే కవితా సంకలనాన్ని తీసుకువచ్చి భారతీయ సాంస్కృతిక మూలాలను కవితా మయం చేసిన ఇప్పకాయల సుదర్శన్ అభినందనీ యులని ఆయన పేర్కొన్నారు. సమకాలీన అంశాలకు చిత్రిక పట్టేలా కవిత్వం రాసిన రచయిత సుదర్శన్ ను ఎమ్మెల్యే ఈ సంద ర్భంగా అభినందించారు .కర్మజీవి ద్వారా ఇప్పకాయల సుదర్శన్ జీవితంలోని జీవనసా రాన్ని మొత్తం పుస్తకరూపంలో తీసుకువచ్చారని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ గాయకులు సిర్ప లింగం ఆలపించిన సామాజిక గీతాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవులు గణపతి అశోక్ శర్మ,కాసర్ల నరేష్‌రావు,వీపీ చందన్ రావ్,శ్రీమన్నారాయణ, నిజామాబాదు నగర పద్మశాలి సంఘం అధ్యక్ష కార్యదర్శులు పెంట దత్తాద్రి,చౌటి భూమేశ్వర్, కోశాది కారి మోర సాయిలు, దత్తోపాసకులు ఇప్పకాయల హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా బక్రీద్ వేడుకలు

### భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన డిఎస్పి





**మణుగూరు, జూన్ 7 (నినాదం న్యూస్):** త్యాగానికి మారుపేరు ముస్లింల ఐక్యతకు అవినాభా సం బంధానికి పెట్టింది పేరు బక్రీద్ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొని శనివారం మణుగూరులో ముస్లింలు పెద్దఎత్తులో ప్రార్థనలను నిర్వహించారు. మణుగూరులో ఇస్లాం మత ప్రకారం బక్రీద్ పండు గను ఎంతో వైభవంగా జరుపుకు న్నారు. ఈపండుగకు ప్రత్యేకత త్యాగం ప్రత్యేకగా ముస్లింలందరూ ఈద్ ఉల్ అదః అనే పండుగను జరుపుకుంటారు. బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే మూగ జీవి ఈద్ అంటే పండుగ అని అర్థం. పండగ సమయంలో ముస్లింలు కుర్బానీ ఇస్తారు. కుర్బాని అంటే త్యాగం పెద్దలను సంస్క రించుకో వటం పేదలను ఆదుకోవడం కావలసిన పదార్థాలను ఉచితంగా పేదలకు పంపిణీ చేయడం బక్రీద్లో త్యాగానికి మారుపేరు. ఉదయం నుంచి మణుగూరు ప్రాంతంలో ముస్లింలు కొత్త బట్టలు ధరించి మసీదులో ప్రార్థన మందిరాల్లో కిటికట్లలాడిపోయారు. బక్రీద్ కి మూగజీవాలను ఇవ్వడం బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. ఈ మూగ జీవాలను బలి ఇచ్చి అల్లాను అత్యంత పవిత్రంగా కొలుస్తూ ఆయన చూపిన శాంతి మార్గాన్ని ముస్లింలు ఈ పండగ సందర్భంగా ఆచరిస్తారు. ప్రపంచానికి సృష్టికర్త అల్లానే అని ముస్లింలు అత్యంత విశ్వసనీతంగా నమ్ముతారు. ముస్లిం మహిళలు ఈ పండగ సందర్భంగా వారి వారి గృహాలలోనే నమాజు జరుపుకొని అల్లాని స్మరిస్తారు.

బక్రీద్ పండుగ సందర్భంగా మణుగూరులో స్థానిక డీఎస్పి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పట్టణంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని ఆయన సందేశం ఇచ్చారు. అనేక మసీదులలో పేదలకు అన్నదానం వస్త్ర దానం చేసి త్యాగాన్ని చాటుకొని అల్లాహ్ ను స్మరించారు. బక్రీద్ పండుగ సందర్భంగా మణుగూరులో అన్ని మసీదులలో రంగురంగులు దీపాలతో అలంకరించి ఉత్సాహంగా ముస్లింలు బక్రీద్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు.

## ఇది కమ్మటి దివ్య ఔషధం



కూర, చారు, పచ్చళ్లకు తాలింపు పెడితే ఇంగువ వాసన అదిరిపోతుంది. అది అద్భుత పరిమళాన్ని ఇవ్వడమే కాదు అంతకుమించి ఔషధంగా పనిచేస్తుంది. ఇది ఎన్ని విధాల మేలు చేస్తుందంటే.. కూర, చారు, పచ్చళ్లకు తాలింపు పెడితే ఇంగువ వాసన అదిరిపోతుంది. అది అద్భుత పరిమళాన్ని ఇవ్వడమే కాదు అంతకుమించి ఔషధంగా పనిచేస్తుంది. ఇది ఎన్ని విధాల మేలు చేస్తుందంటే.. ఇంగువలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్నందున ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. జీర్ణప్రక్రియను మెరుగుపరచడం వల్ల అజీర్తి సమస్య ఉండదు, వేళకు ఆకలి వేస్తుంది. చర్మం మీద ముడతలు రాకుండా చేసి.. కళ్ల కింద నల్లటి వలయాలను తగ్గిస్తుంది. కడుపుబ్బరాన్ని తగ్గిస్తుంది. జలుబు, ఉబ్బసం, ఊపిరితిత్తుల్లో నిమ్ముచేరడం లాంటి సమస్యలను నివారిస్తుంది. నొప్పి, వాపుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మైగ్రేన్ తలనొప్పికి ఔషధంగా పనిచేస్తుంది. నెలసరి సమస్యలను తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు తగ్గుతాయి.

## ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యం

### విజయవంతంగా మెగా మెడికల్ క్యాంపు
### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు




**ఖమ్మం,జూన్ 7(నినాదం న్యూస్):** మనిషి తన జీవితంలో ఆనం దంగా జీవితం కొనసాగించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే ప్రథమ కర్తవ్యంగా ఉండాల్సిన అవసరం వుంది అని రాష్ట్ర గిడ్డం గుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం మంచికంటి భవన్‌లో CPM పార్టీ ఖమ్మం టూటౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం BVK ఆధ్వర్యంలో జరిగిన బిపి, షుగర్ మెడికల్ క్యాంపు విజయవంతం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆధునిక కాలంలో మానవుడు తన అవసరాల కోసం సంపాదన ధ్యాసలో పడి తన ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా వుండటం వల్ల చిన్న వయసులోనే చాలా పెద్ద అనారోగ్య సమస్యలతో బారిన పడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చిన తర్వాత ఎంత డబ్బులు పెట్టినా ఒకసారి ప్రాణం దక్కదని, చిన్నప్పుడు నుంచి ప్రతి మనిషి వ్యాయామం చేయడంతో పాటు రెగ్యులర్ గా వైద్య పరీక్షలు చేయించుకోవాలి అని సూచించారు. ప్రతి నెల నెలా తప్పకుండా నిర్వహిస్తున్న ఈ మెడికల్ క్యాంపు జిల్లా ప్రజ లకు బాగా ఉపయోగకరంగా వుంది అని కొనియా డారు. గత 8 సంవత్సరాలుగా బిపి షుగర్ పేషెంట్లకు ఉచిత సేవలు అందిం చడం గొప్ప విషయం అని తన వంతు సహకారం అంది స్తామని చెప్పారు. రాబోయే కాలంలో ఈమెడికల్ క్యాంపు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ప్రముఖ డాక్టర్లు అళనే ప్రవీణ్ కుమార్, యాలమూడి వినిషా,యాలమూడి వినోద్, సి భారవి, కొల్లి అనుదీప్, జి రాజేష్, జెట్ల రంగారావు, పిల్లల మర్రి సుబ్బారావు,పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు వై.శ్రీనివాసరావు,బోడపట్ల సుదర్శన్, శివనా రయణ, అఫ్జల్,రామారావు,పి.వాసు,వాసిరెడ్డి వీరభద్రం, నాగేశ్వరరావు, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## టీయూసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి
### రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (నినాదం న్యూస్) :** టీయూసీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ పిలుపు నిచ్చారు. ట్రేడ్ యూనియన్ సెంటర్‌ఆఫ్‌ఇండియా (టీయూ సీఐ) రాష్ట్ర ప్రథమ మహాసభల వాల్ పోస్టర్లను నగరంలోని ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ఆయన ఆవిష్క రించారు. రాష్ట్రఅధ్యక్షులు వన మాల కృష్ణ మాట్లా డుతూ దేశవ్యాప్తంగా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను రద్దుచేసే కుట్రలను కేంద్ర ప్రభుత్వం చేస్తుం దన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తుం దన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. టీయూ సీఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్‌లు మాట్లాడుతూ ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయుసీఐ) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జిల్లా కేంద్రంలో ఈనెల 21,22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజు ర్యాలీ బహిరంగ సభ 2వ రోజు ప్రతినిధుల సభ నిర్వహి స్తామన్నారు. ఈ మహాసభలకు టీయూసీఐ జాతీయ నాయకులు, వివిధ జిల్లాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తామని, గత పోరా టాలను సమీక్షించుకొని భవిష్యత్తు పోరాటాల రూపకల్పన చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్ జిల్లా నాయకులు సాయన్న, కిరణ్ నాయకులు చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి
### పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**వైరా జూన్ 7 (నినాదం న్యూస్)** ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ. పార్టీ సంస్థాగత నిర్మా ణంపై జరిగిన సమావేశాలలో పార్టీ నాయకు లకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు. అనం తరం జైబాపు జైభీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర లోపాల్గొన్నారు. అనంతరం గ్రామ నాయకులకు పార్టీ నిర్మాణం పై పలు సూచనలు పార్టీ నిర్మాణంలో ప్రతి కార్యకర్త కంకణ భద్రత పనిచేయాలని ఇప్పుడు పార్టీ నిర్మాణంలో గ్రామస్థాయి నుంచి బూతు స్థా యిలో గ్రామశాఖ అధ్యక్షులు నియమించే ప్రక్రి యలో భాగంగా ప్రతి ఒక్క గ్రామ శాఖ అధ్యక్షుడు ఆ గ్రామం నుంచి పార్టీ బలోపేతానికి అక్కడి నుంచి అక్కడున్న గ్రామ ప్రజలకు నిత్యం అందు బాటులో ఉండి వారి సమస్యలను పరిష్కార దిశగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలను పార్టీకి దగ్గర చేయాలని గ్రామశాఖ నాయకులకు వివరిం చారు. అనంతరం గ్రామకాం గ్రెస్ అధ్యక్షులను నియమిస్తూ వారికి నియమక పత్రాలు అందించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. కేజీ సిరిపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా కూరాకుల ప్రసాద్, నారపనేనిపల్లి గ్రామకాంగ్రెస్ అధ్యక్షులుగా మోదుగు తిరుమల రావు, పుణ్యపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా నాగనబోయినకృష్ణకు మేము ఒక పత్రాలు అందించినారు. కార్యక్రమంలో వీరితో పాటు వైరా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,టిపిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, మాజి రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మాజిమార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మచ్చా బుజ్జి, మట్టూరి వెంకటేశ్వరరావు, పమ్మి అశోక్, చింతనిప్పు మాధవరావు, మట్టూరి నాగేశ్వరరావు, మట్టూరి కృష్ణారావు, మోరంపూడి బాబు, బొగ్గుల జనార్ధన్ రెడ్డి,శీలంచంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరామినేని తిరుపతి రావు,పెద్దప్రోలు లక్ష్మయ్య, తెళ్ళూరి వీరయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు మోదుగు తిరుమల రావు, మొక్క గోపాలకృష్ణ, చప్పిడి వెంకటేశ్వరరావు, కూరాకుల ప్రసాద్, గాలి శ్రీనివాసరావు, నారపోగు వెంకటి, గోళ్ళ వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి




**నిజామాబాద్ ప్రతినిధి,జూన్7 (నినాదం న్యూస్) :** న్యాయమైన ఉద్యోగుల, రిటైర్డ్ ఉద్యోగుల కోరికలను పరిష్కరించటంలో ప్రభుత్వం చొరవ చూపించాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలుకు అవకాశాలు ఉన్నాయని మాజీ ఎమ్మెల్సీ అలుగుబిల్లి నర్సిరెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక డిఏ ఇప్పుడు ప్రకటించి మరొక డిఏ ను పది నెలల తర్వాత చెల్లిస్తామని చెప్పటం సరైంది కాదని, అదేవిధంగా ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సం బంధించి ఉద్యోగుల కంట్రిబ్యూషన్ తో పాటుగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను ముందుగా బదిలీ చేయాలని అప్పుడు మాత్రమే ఈ పథకం పక్కాగా అమలు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలి పారు. పిఆర్‌సి గురించి మాట మాత్రం కూడా చర్చించకపోవడం సరైనది కాదని ఆయన అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని సమాజంలో ఉన్నటు వంటి రుగ్మతలకు వ్యతిరే కంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడులను ప్రభు త్వ ఆసుపత్రులను పటిష్ట పరచాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో భాగంగా ఆయన నిజామాబాద్కు వచ్చారు. విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులురామ్మో కేరామ్మోహన్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవిల్ నారాయణ, జిల్లా నాయకులు హామీదుద్దీన్, సాంబశివరావు, సిర్ప లింగయ్య, రాధా కిషన్, బాబా గౌడ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటు భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**వైరా, జూన్ 7 (నినాదం న్యూస్)** మండలంలోని పాలడుగు గ్రామం లో శనివారం ముస్లీం సోదరులు హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతిని స్మరించుకుంటు ఈద్ అల్ అదా బక్రీద్ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పండు గను పురస్కరించుకొని స్థానిక గ్రామంలో ఈద్గా వద్ద మత గురువులు మహమ్మద్ సద్దాం, షేక్.యాఖూబ్ ల పర్యవేక్షణలో నమాజ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలను పురస్కరిం చుకొని, మత గురువులు ఈద్ అల్ అదా బక్రీద్ పండుగ విశిష్టతను వివరిం చారు. మనిషిలోని నిస్వార్థం, త్యాగం, అనురాగం, దాన గుణాలను బక్రీద్ పెంపొంది స్తుందన్నారు. నిస్వా ర్థమైన ఆత్మీయ అనుబంధాలను వ్యాపింపజేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనం తరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని, పండుగ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మత పెద్దలు షేక్.మస్తాన్ వలి విశ్రాంత విద్యుత్ శాఖ ఉద్యోగి, షేక్.మహమ్మద్. ఖాసీం మండల ప్రజా పరిషత్ కో.ఆప్షన్ సభ్యులు, షేక్.మౌలాలి మాజీ కో.ఆప్షన్ సభ్యులు, షేక్.యాకూబ్ అలి, షేక్.అబ్దుల్ రహిమాన్, షేక్.కరీం, షేక్. ఇబ్రహీం ప్రముఖ పాత్రికే యులు, ఎస్.డి.ఆసీఫ్ పాష ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. పాలడుగు వాసి,సిపిఎం సీనియర్ నాయకులు,విశ్రాంత ఉపాధ్యా యులు వనమా.సత్యం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



## బ్రెయిన్ ట్యూమర్ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి


### మెడికవర్ ఆసుపత్రి, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకృష్ణదిత్య

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 7 (నినాదం న్యూస్) :** బ్రెయిన్ ట్యూమర్ వ్యాధి గురించి అవగాహన పెంచాలని తద్వారా లక్షణాలను ముందుగానే గుర్తించి, సకాలంలో చికిత్స అందిం చొచ్చని మెడికవర్ ఆసుపత్రి, ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకృష్ణదిత్య సూచిస్తున్నారు. ఈనెల 8న ప్రపంచ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవం సందర్భంగా ఆయన పలు సలహాలు తెలియజేశారు.

నిత్యం మనం తలనొప్పిని, మతిమరుపును, వయసు ప్రభావంగా కళ్లు తిరగడాన్ని, అలసటను తేలికగా తీసుకుంటామన్నారు. ఒక్కోసారి ఈ సాధారణ లక్షణాలే మన మెదడులోని ఒక తీవ్రమైన సమస్యకు సంకేతాలు కావొచ్చు అంటున్నారు.. బ్రెయిన్ ట్యూమర్లు అరుదైనవి కావని, ఇవి పిల్లల నుండి వృద్ధుల వరకు ఎవరికైనా రావొచ్చుఅన్నారు. ముఖ్యం గా, ప్రారంభ లక్షణాలు తరచుగా ఇతర సాధారణ ఆరోగ్య సమస్యలుగా కనిపించి, తర్వాత క్లిష్టమైన వాటిగా దారితీస్తాయన్నారు. సరైన సమయంలో గుర్తించి చికిత్స అందిస్తే, విలువైన ప్రాణాలను కాపాడ వచ్చన్నారు. ఒక చిన్న స్కాన్, ఒక సరైన వైద్య నిర్ణయం జీవితాన్ని, ఒక కుటుంబ భవిష్యత్తును పూర్తిగా మార్చగలదని సూచించారు. మెడికవర్ న్యూరో సైన్సెస్ వద్ద,




బ్రెయిన్ ట్యూమర్‌ను కేవలం ఒక వ్యాధిగా కాకుండా, రోగికి కొత్త జీవితాన్ని ప్రసాదించే అవకాశంగా చూస్తామ న్నారు. నిపుణులైన వైద్యులు అధునాతన ఎంఆర్ఐ, న్యూరో-నావిగేషన్ సిస్టమ్స్, మినిమల్ ఇన్వాసివ్ సర్జరీ, మరియు రోబోటిక్ సర్జరీ వంటి అత్యాధునిక పద్ధతులను ఉపయోగించి, రోగులకు సురక్షితమైన, వేగవంత మైన కోలుకునే చికిత్సను అందిస్తున్నామన్నా రు. మా బహుళ-విభాగాల సంరక్షణ (మల్టీడిసిప్లినరీ కేర్) కేవలం శరీరానికి మాత్రమే కాకుండా, రోగి మానసిక స్థితికి కూడా మద్దతునిస్తుంద న్నారు. కావున అనారోగ్యాన్ని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.




## కిడ్నీల ఆరోగ్యం కోసం తప్పక తీసుకోవాల్సిన ఫ్రూట్స్

**నేరేడు పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. అయితే వీటిని తినడం వలన ఇవి కిడ్నీ హెల్త్‌కు ఎంతో దోహద పడతాయంట. అంతే కాకుండా రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గించి కిడ్నీలు, కాలేయ పనితీరును మెరుగుపరస్తుందంట.**



దానిమ్మ పండ్లు ఆరోగ్యానికి వరం అంటారు. ముఖ్యం గా రక్త హీనత సమస్యతో బాధపడే వారు వీటిని ఎక్కువగా తింటారు. అయితే దానిమ్మలు మూత్రపిం డాలను డీటాక్స్ చేయడంలో కీలక పాత్రపోషిస్తుం దంట. ఇది శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపించే సామర్థ్యం కలిగిఉంటుందంట. అలాగే కాలేయ వాపును తగ్గించడానికి, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడ కుండా చేస్తుందంట. అందుకే తప్పకుండా వీటిని తినాలని సూచిస్తున్నారు వైద్యులు. పుచ్చకాయ అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది.
అందుకే చాలా మంది దీనిని ఎంతో ఇష్టంగా తింటుం టారు. ఇక దీనిని తినడం వలన మూత్రసంబంధ వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుంది. మూత్ర ప్రవాహాన్ని పెంచుతుంది. అంతే కాకుండా పుచ్చ కాయలో శరీరం లోని చెడు బ్యాక్టీరియాను బయటకు పం పడానికి సహాయపడుతుంది. అంతే కాకుండా రక్త ప్రవాహాన్నికూడా పెంచుతుంది. శరీరంలో అమోని యాను తగ్గిస్తుంది. తద్వారా కాలేయం, మూత్రపిం డాల పనితీరును కూడా మెరుగుప రుస్తుంది. క్రాన్బెర్రీస్ ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, కాలేయ, కిడ్నీల పనితీరును మెరుగుపరు స్తాయంట. అందుకే ప్రతి ఒక్కరూ తమ డైట్‌లో వీటిని చేర్చుకోవాలని చెబుతారు వైద్యనిపుణులు. బొప్పా యిలో అనేక ఔషధ గుణాలుఉన్నాయి. ఇందులో పపైన్ అనే ఎంజైమ్ ఉంటుంది. అం దువలన ఇది జీవక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. అంతే కాకుండా ఇందులో ఫ్లేవనాయిడ్లు, విటమిన్ సి, పుష్కలంగా ఉండటం వలన ఇవి రెండు కాలేయ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందంట.

## ఛత్తీస్‌ఘడ్‌లో ఆగని తుపాకుల మోత

### బీజాపూర్ అడవుల్లో మరో ఎన్‌కౌంటర్
### ఐదుగురు మావోయిస్టుల మృతి
### వరుస ఘటనలతో మావోల ఉక్కిరిబిక్కిరి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యం గత కొద్ది రోజులుగా తుపాకి తూటాల మోతతో దద్దరిల్లుతోంది. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం మరో ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందగా అందులో ఒక అగ్రనేతతో పాటు ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నట్లు సమాచారం. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే గత రెండు రోజుల క్రితం ఓ ఎన్‌కౌంటర్ జరుగగా తాజాగా మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు ఎదురుపడగా ఇరు వర్గాల మధ్య భీకర ఎదురుకాల్పులు కొనసాగాయి. ఘటనా స్థలంలో ఐదు మృతదేహాలతో పాటు ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. మృతుల్లో ఓ అగ్రనేతతో పాటు ఇద్దరు మహిళలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కాగా బీజాపూర్ జిల్లాలో దాదాపు 80 కిలోమీటర్ల మేరకు నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం విస్తరించి ఉండగా దీన్ని సురక్షిత ప్రాంతంగా భావించి మావోయిస్టులు ఇక్కడే స్థావరం ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కరిగుట్టల నుంచి మొదలైన ఆపరేషన్ కగార్ అబూడ్‌మడ్ మీదుగా నేషనల్ పార్కులో భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టులు మృతి చెందుతున్నారు. వరుసగా జరుగుతున్న ఘటనలతో మావోయిస్టు పార్టీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు తెలిసింది.

### అగ్రనేతలే టార్గెట్‌గా ఆపరేషన్...

ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్‌లో విస్తరించి ఉన్న దండకారణ్యంలో మావోయిస్టు నేతలే టార్గెట్‌గా భద్రతా బలగాలు ఆపరేషన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. నేషనల్ పార్కు ప్రాంతంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత హిడ్మా తో పాటు మరికొంత మంది అగ్రనేతలు ఉన్నట్లుగా అనుమానించి కూబింగ్ చేపట్టిన నేపథ్యంలో ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లలో ఇద్దరు అగ్రనేతలు మృతి చెందగా తాజాగా మరో అగ్రనేత హతం కావడం చర్చనీయాంశమైంది. మొన్న జరిగిన ఎన్‌కౌంటర్లో అగ్రనేత నంబాల....రెండు రోజుల క్రితం సుధాకర్.... తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో భాస్కర్ హత మయ్యారు. మైలారపు ఆడెల్లు అలియాస్ బాస్కర్ తెలంగాణ రాష్ట్ర కమిటీలో కీలక నేతగా పని చేస్తున్నారు. భాస్కర్ తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామానికి చెందిన వారిగా సమాచారం. తెలంగాణ రాష్ట్ర కమిటీలో కీలక నేతగా ఉన్న ఆయన గతంలో అనేక ఎన్‌కౌంటర్ల నుంచి ఆయన తృటిలో తప్పించుకున్నట్లు సమాచారం. భాస్కర్ ప్రస్తుతం తెలంగాణ ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యునికి పనిచేస్తున్నారు. అతనిపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.25 లక్షలు, తెలంగాణలో రూ.20 లక్షలు.. 45 లక్షల రూపాయల రివార్డ్ ఉన్నట్లు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను
# విజయవంతం చేయండి



**నర్సంపేట, జూన్ 7(నినాదం):** అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్డిఎస్)ఆధ్వర్యంలోరాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానికశిక్షణ తరగతులు విజయవంతం చేయాలని జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణం లో శిక్షణ తరగతుల కరపత్రం శనివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ చదువు, పోరాడు, సాధించు అనే నినాదంతో దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైఅనతరగతులకు అధిసంఖ్యలో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని నాగరాజు తెలిపారు.

## చిన్నారులకు ఎమ్మెల్యే ఆశీర్వాదం



**నర్సంపేట, జూన్ 7(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో లోడే రాజు-నాగమణి గార్ల దంపతుల కుమారులు లోడే కౌశిక్-లోకేష్ గార్ల ధోతి కట్టించుట కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఐ ఎన్టీయుసి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళీ, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, 3వ వార్డు అధ్యక్షులు కోరే సాంబయ్య, పూజారి సారంగం గౌడ్, వేల్పుల కృష్ణ, అల్లంశెట్టి సోమయ్య, గాదగోని వీర సోమయ్య, లోడే పెద్దరాజు, వింతల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూనిట్ల పంపిణీ వాయిదా.. యువతలో నిరాశ

- ఉత్తర్వుల కోసం ఎదురుచూపులు
- ఎంపిక పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వ నిర్ణయం
- సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 60,304 దరఖాస్తులు




**కోదాడ,జూన్ 7(నినాదం న్యూస్):** ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువతకు వివిధ రంగాలలో పెట్టుబడి సాయం అందించేందుకు గాను ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దరఖాస్తులను స్వీకరించారు. అర్హులను ఎంపిక చేశారు. జాబితాలను ఆయా బ్యాంకులకు పంపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జూన్ 2న పథకాన్ని ప్రారంభించేందుకు ప్రభుత్వము నిర్ణయించింది. ఊహించని విధంగా ఒక్కసారిగా పథక ప్రారంభోత్సవాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రభుత్వము ప్రకటించటంతో నిరుద్యోగుల్లో నిరాశ నెలకొంది. తమకు పెట్టుబడి సాయం అందుతుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న వారికి నిరాశే ఎదురయింది. లబ్దిదారుల ఎంపిక కూడా పారదర్శకంగా ఉండాలని నిర్ణయించింది. యూనిట్ల పంపిణీ నాలుగు కేటగిరీలుగా ప్రభుత్వము విభజించింది. 50 వేల లోపు పరిమితి యూనిట్ లను కేటగిరి1 గా నిర్ణయించారు. లక్ష రూపాయల లోపు వాటిని కేటగిరి2 గా నిర్ణయించారు. లక్ష రూపాయల నుంచి 2 లక్షల పరిమితి ఉన్న యూనిట్లను కేటగిరి3 గా నిర్ణయించారు. రెండు లక్షల రూపాయల నుంచి 4 లక్షల మధ్య ఉన్న యూనిట్లను కేటగిరి 4 గా నిర్ణయించారు. ఈ నేపథ్యంలో కేటగిరి1, కేటగిరి2 లోని అర్హులకు తొలి విడత కింద మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వము నిర్ణయించింది. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వము ఈ పథకాన్ని ప్రవేశపెట్టి దరఖాస్తుల స్వీకరణ మార్చి 17న ప్రారంభించింది. ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులను స్వీకరించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో వేల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. వాటన్నిటిని పరిశీలించిన అధికారులు జాబితాలను సిద్ధం చేసి బ్యాంకులకు పంపారు. ముందుగా కేటగిరి 1,2 పరిధిలో ఎంపికైన వారికి మంజూరు పత్రాలను జూన్ రెండున అందజేయాలని నిర్ణయించి వాయిదా వేసిన సంగతి తెలిసిందే. పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ప్రభుత్వము వాయిదా వేసినట్లు చర్చించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాలు 486 గ్రామాలు ఐదు మున్సి పాలిటీల పరిధిలో 60,304 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించి16,376 దరఖాస్తులు రాగా, ఎస్టి ల నుండి 8947 దరఖాస్తులు వచ్చాయి. బీసీ వర్గాల నుండి 29,112 దరఖాస్తులు వచ్చాయి. ఈ బీసీ వర్గాల నుండి 1,838 దరఖాస్తులు, ముస్లిం మైనార్టీల నుండి 3935 దరఖాస్తులు మొత్తం 60,304 దరఖాస్తులు వచ్చాయి. మొదటగా ప్రభుత్వము దరఖాసుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం ఐదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిర్ణయించిన కేటగిరీల ప్రకారము మంజూరు పత్రాలు జూన్ 9 నాటికి పంపిణీ చేయాలని నిర్ణయించారు.

ఈనెల 15 లోపు శిక్షణ ఇవ్వాలని అనుకున్నారు. ఈ నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అనుకున్నారు. వాయిదా వేయడంతో నిరుద్యోగ యువత నిరాశ చెందారు. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కొనసాగుతూనే ఉంది..వచ్చిన దరఖాస్తులను మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు మాత్రమే అందించాలని ప్రభుత్వము భావిస్తుంది.

## జర్నలిస్టులకు కావాల్సింది పరామర్శలు కాదు..
# పది కాలాల బతుకు

- జర్నలిస్టు సంఘం నాయకులు



**మంగపేట, జూన్ 07 ( నినాదం న్యూస్ ) :** విలేకరులు చనిపోయాక వచ్చి ఇచ్చే పదివేల రూపాయల పరామర్శలు వద్దని జర్నలిస్టులను పది కాలాల పాటు బ్రతికించే సంక్షేమ ఫలాలు కావాలని సీనియర్ పాత్రికేయులు, మంగపేట జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు ఎర్రం స్వామి, అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సీనియర్ జర్నలిస్టుల సంఘం మండల శాఖ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ శ్రీనివాస్ అధ్యక్షతన అపరిష్కృతంగా ఉన్న పాత్రికేయుల సమస్యలపై అత్యవసర సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రం స్వామి, ధర్మపురి శ్రీనివాస్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీలు అధికారంలోకి రావడానికి, అధికారంలోకి వచ్చాక వారి పబ్బం గడుపుకోవడానికి జర్నలిస్టులను వాడుకుంటున్నారే గాని వారి సంక్షేమం కోసం పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా ఇండ్ల స్థలాల కోసం చెప్పులు అరిగేలా మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఎన్నికల వేళ హామీలను గుప్పిస్తున్న రాజకీయ పార్టీలు, నాయకులు అధికారం చేజిక్కించుకున్నాక పాత్రికేయులను విస్మరిస్తున్నారని తెలిపారు. సీతక్క తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి నిన్నా మొన్నటి వరకు అక్క ఎక్కడికి వస్తే అక్కడికి వెళ్లి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోతుందని వాపోయారు. సీతక్క గత 20 సంవత్సరాలుగా జర్నలిస్టులకు ఇదిగో ఇండ్ల స్థలాలు అదిగో ఇండ్లు స్థలాలు అంటూ ఆశ పెట్టి మురిపించడమే గాని నేటి వరకు ఇంటి స్థలాల విషయంలో గాని, ఇండ్ల విషయంలో గాని ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని అన్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా పని చేస్తూ సమాజ సేవలో నిమగ్నమైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చే గుర్తింపు ఇదేనా అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు వారి సేవల అనంతరం పెన్షన్ లభిస్తుందని కానీ జర్నలిస్టులకు పని చేస్తున్న కాలంలో కూడా వేతనాలు ఉండవనే విషయం తెలియనిది కాదని అన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో జర్నలిస్టులకు చేసింది ఏమి లేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పటివరకు ఒరిగింది ఏమి లేదని అన్నారు. జర్నలిస్టుగా పని చేసి కాలం చెందిన ఎందరో జర్నలిస్టుల కుటుంబాలు నేడు వీధిన పడ్డాయని తెలిపారు. జర్నలిస్టుల సేవలు వినియోగించుకుంటూ వారిని విస్మరిస్తున్న రాజకీయ పార్టీలను, రాజకీయ నాయకుల మాటలను ఇకపై నమ్మబోయేది లేదని మండిపడ్డారు. జర్నలిస్టు కుటుంబాలకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, వైద్యం వంటి సంక్షేమ ఫలాలు తక్షణం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ శ్రీనివాస్, సంఘం సభ్యులు కల్లెబోయిన శ్రీనివాస్, మఠం రమేష్, కురిమిళ్ళ శ్యామ్, వడ్లకొండ వీరయ్య, నల్లూరి మాధవ్, పల్లపు రమేష్, ఇప్పాల నరేష్, ఈసంపెల్లి సురేందర్, పొలసాని శ్రీనివాస్ రెడ్డి , ఉగ్గుమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలు నెరవేరాలి



**కోదాడ(రూరల్), జూన్ 7(నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఎనలేని కృషి చేశారని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ తెలంగాణ డైరెక్టర్ మారగాని శంకర్ గౌడ్ అన్నారు. కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో శనివారం సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మొగలుల పాలనకు వ్యతిరేకంగా, అక్రమ శిస్తు వసూళ్లను అరికట్టాలంటూ గేరిల్ల సైన్యంతో మొగలు చక్రవర్తుల మీద పాపన్న దాడి చేశారని అన్నారు. గోల్కొండ కోటను ఆక్రమించి పాలించిన ఘనుడు పాపన్న అని చెప్పారు. గౌడ కులస్తులంతా ఐక్యంగా గ్రామంలో విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షుడు బెల్లంకొండ నాగేశ్వరరావు గౌడ్, మాజీ సర్పంచ్ బూర శ్రీనివాసరావు గౌడ్, మాజీ పిఎసిఎస్ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ఉపేందర్ గౌడ్, గౌడ పెద్దలు పాల్గొన్నారు.

## చింతపల్లిలో ఘనంగా బడిబాట ర్యాలీ




**చింతపల్లి, జూన్ 7( నినాదం న్యూస్) :**మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించి, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు జగన్, శ్రీధర్, శ్రీ రేఖ, గోపాలకృష్ణ, జోత్స్న, బుచ్చి రాములు, అటెండర్ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటాలి




**చింతపల్లి, జూన్ 7( నినాదం న్యూస్):** మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి బూత్ లో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ కోరారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన 11 సంవత్సరాల కాలంలో ప్రధాని మోదీ చేసిన అభివృద్ధి పనులు, పహాల్గాం ఉగ్రదాడికి వ్యతిరేకంగా చేపట్టిన సింధూర్ ఆపరేషన్ విజయవంతం, స్థానిక సమస్యల పట్ల ఈ సమావేశంలో చర్చించారు.యోగ డే, డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్, పర్యావరణ పరిరక్షణ దినోత్సవం లో భాగంగా ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడానికి తీర్మానించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా బీజేపీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు విచ్చేసి రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికల నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల మాజీ అధ్యక్షులు శివర్ల రమేష్ ,బీజేపీ సీనియర్ నాయకులు కుకుడపు రామకృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి ఎగిరిశెట్టి అనిత ,మండల ప్రధాన కార్యదర్శులు వెన్నం శేఖర్, గొడుగు శ్రీనివాస్ , కోశాధికారి పున్న లావణ్య, భీమేశ్వర్, బొడ్డు మహేష్ , కట్ట సైదులు , వనం శేషు,గొడ్డేటి మధు, ఏర్పుల గిరి,గజ్జె అభినవ్, పాలకుర్ల రాజు, మోర వెంకటరమణ,కొడిదాల శ్రీను,మొగిలమోని మల్లేష్, ఉప్పరమోని కిరణ్, గంగలి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో అన్యాయం

- ఒక్కరికి కూడా అందని ఇందిరమ్మ ఇండ్లు
- ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్



**మంగపేట, జూన్ 07 (నినాదం న్యూస్) :** మంగపేట మండల కేంద్రంలోని గోదావరి ముంపు ప్రాంతమైన పొదుమూరులోని ఎస్సీ మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్లు లిస్ట్ లో మాదిగల పేర్లు ఒక్కరివి కూడా లేవని, మాదిగల పేర్లు ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ లో ఎందుకు సెలక్ట్ చేయలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ల సురేష్ మాదిగ ప్రశ్నించారు. శనివారం పొదుమూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ల సురేష్ మాదిగ మాట్లాడుతూ ప్రతి కులానికి ఏడు నుండి ఎనిమిది మందికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారని , రిజర్వేషన్ కోటా ప్రకారం మాదిగ వాళ్లకు కూడా ఎనిమిది ఇండ్లు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని, ఎన్నికలలో మాదిగలు ఓట్లు వేయలేదా, మాదిగలు డప్పులు కొట్టడానికి, జెండాలు మోయడానికే పరిమితం కావాలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇవ్వమని చెపుతుంటే మండలంలో డబ్బులు ఉన్నవారికి, పార్టీలో తిరుగుతున్న చుట్టాల వారికి మాత్రమే వర్తింపచేస్తున్నారని ఆరోపించారు. మండల నాయకులు ఏం ఆశించి ఇలా చేస్తున్నారో తెలియడం లేదని కానీ పేదలకు మాత్రం ఇందిరమ్మ ఇండ్లు అందడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలు మొదటి ప్రాధాన్యత పేద వారికి అందాలి కానీ మంగపేట మండల కేంద్రంలో అలా జరగడం లేదన్నారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని పేద వారిని, ఇండ్లు లేని వారిని గుర్తించి ఇవ్వాలని లేకుంటే రాబోయే ఎన్నికలలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పుతామని హెచ్చరించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీలలో మాదిగలు 18 గ్రామ పంచాయతీలలో ఉన్నారని, వాటిలో ప్రతి వాడాలో రెండు ఇండ్లు ఇచ్చారు, కొన్ని చోట్ల అసలు మాదిగలు లేరు అనే విధంగా ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. మాదిగలు తలుచుకుంటే ప్రభుత్వాలను గద్దె దింపగలరని, ఇందిరమ్మ ఇండ్ల విషయంలో మాదిగలకు ఇంత అన్యాయం జరిగాక రాబోయే ఎన్నికలలో మాదిగలను ఓట్లు వేయండి అని ఏం ముఖం పెట్టుకొని వస్తారని విమర్శించారు. ఈ సమావేశంలో లంజపెల్లి పున్నారావు మాదిగ, లంజపెల్లి సారయ్య మాదిగ, ఆదినారాయణ మాదిగ, బాబు, వెంకటేష్, ఇసంపెల్లి కృష్ణ, సంధ్య, రాములమ్మ, వీరమ్మ, వసంత, పూస ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం




**నర్సంపేట, జూన్ 7(నినాదం):** సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు. సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించడం శనివారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదన్నారు. దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందన్నారు. ప్రధానంగా రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. హిందువుల పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడిందని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకి రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని నాగయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల సింగారపు బాబు,భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి ముంజాల సాయిలు ఆరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఎండి బషీర్, వి దుర్గయ్య, యారా ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు మండల, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

**చింతపల్లి, జూన్ 7(నినాదం న్యూస్):** త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలు ధరించి, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హిందూ ముస్లిం సోదరులు పరస్పరం ఆలింగనం చేసుకొని బక్రీదు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆయిల్ పామ్ సాగుతో నెలసరి ఆదాయం

- మాజీ డిసీసీబీ చైర్మన్ పాండురంగరావు




**కోదాడ,జూన్ 7(నినాదం న్యూస్):** దీర్ఘ కాలం పంట అయినా ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి నెల నెల ఆదాయం పొందాలని ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు.శనివారం కాపుగల్లు గ్రామం లో తన వ్యవసాయ క్షేత్రం లో నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న సందర్భంగా ఆయిల్ పామ్ మొక్కను నాటే కార్యక్రమం ను ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న అయిల్ పామ్ తోటలను సాగు చేసినట్లు అయితే రైతులు ఆర్థిక%శీ%గా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు.ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ తోటనాటిన నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుంది అని తెలిపారు.ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం బిందు సేద్యం, ఎరువులకి, అంతర పంటలకు రాయితీలు ఇస్తుందన్నారు.ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యానికి ఒక ఎకరానికి రూపాయలు 4200/- చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు ప్రోత్సాహకం గా డబ్బులు ఇవ్వబడుతుందని చెప్పారు. నమ్మకమైన నీటి వసతి గల రైతులు లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలిపారు.ఒక ఎకరానికి దిగుబడి పది టన్నుల వరకు వస్తుందనీ మొదటి నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలుగా ప్రస్తుతం మార్కెట్లో బాగా డిమాండ్ ఉన్న కూరగాయలను, వాణిజ్య పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.ఆయిల్ పామ్ తోటలు సాగు చేయాలనుకున్నఆసక్తి గల రైతులు ఉద్యాన శాఖ అధికారులకు దరఖాస్తు చేయలని కోరారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్,, క్షేత్ర సహాయకులు బాలేబోయిన లక్ష్మణ్, నరేష్,తొ పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య



**కోదాడ(అనంతగిరి),జూన్ 7(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన జరుగుతుందని అనంతగిరి మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. శనివారం అనంతగిరి మండలం కొత్తగూడెంలో బడిబాట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ హాజరై మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గొండ్రియాల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పుల్లయ్య, లక్ష్మీనరసయ్య, ఉపేందర్, విజయ్ ,వేణు, వెంకటరత్నం ,శ్రీధర్, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, జూన్ 7 (నినాదం న్యూస్):** మండలంలోని ధైర్యపూరితంగా చెందిన కాంగ్రెస్ నాయకుడు వాంకుడోత్ శక్రు నాయక్ దేవిల కుమారుడు విజయకుమార్ రాణి ల వివాహ మహోత్సవ రిసేప్షన్ వేడుకలను మండలంలోని వీటి నగర్ లో ఉన్న ఫంక్షన్ హాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఈ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్,మాజీ జెడ్పిటిసి హరిలాల్ నాయక్, మాస భాస్కర్, మాజీ ఎంపీపీ వాంకుడోత్ రవి నాయక్, నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి,డి శ్రీనివాస్ యాదవ్, సరస్వతీ శత్రుఘ్న రాజు, వసంతరావు, రామరాజు,ఉప్పు శ్రీశైలం, గౌని జంగయ్య,గోపిడి కిష్టారెడ్డి,పోల అశోక్ గౌడ్, కొండల్ యాదవ్, పల్ల వెంకటయ్య యాదవ్, చెట్టుపల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలకు హాజరైన భగవాన్
# ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్

**మహేశ్వరం, జూన్ 7(నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామచంద్ర గూడ గ్రామపంచాయతీ కు చెందిన రాష్ట్ర గిరిజన నాయకుడు ఆంగోత్ దాని దస్రునాయక్ కుమార్తె దీప చైతన్యతో కూకట్పల్లి చెందిన నేనావత్ సుజాత శంకర్ కుమారుడు చైతన్య శంషాబాద్ గండిగూడ ఐరా కన్వెన్షన్ హాల్లో దీప చైతన్య వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు కృష్ణ నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సోమ్లా నాయక్, రామావత్ పాండు నాయక్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ పండుగ.. త్యాగానికి ప్రతీక

- శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** బక్రీద్ పండుగ అనేది త్యాగానికి ప్రతీక అని, మానవుడు దైవమార్గంలో తన సర్వస్వాన్ని త్యజిస్తూ, దైవాన్ని విశ్వసిస్తూ మానవులంతా ఒకటేనని నమ్మి చెడును నిరోధించి, మంచిని పెంచి, కష్టాలలో సహనం వహిస్తూ, త్యాగ నిరతిని చూపించడమే బక్రీద్ యొక్క సందేశమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం పవిత్ర బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా, మాదాపూర్ డివిజన్ పరిధిలోని కనమేట్, భిక్షపతి నగర్,



సుభాష్ చంద్రబోస్ నగర్ నందు నిర్వహించిన ప్రార్థనలో వి.జగదీశ్వర్ గౌడ్ పాల్గొని ప్రజలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తుందని, స్వరాష్ట్రంలో పేద ముస్లింలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, అన్ని కులాలు, మతాలను సమానభావంతో చూస్తున్న సెక్యులర్ నాయకుడు సీఎం ఏ.రేవంత్ రెడ్డి అని అన్నారు. బక్రీద్ సందర్భంగా హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ ఈద్గా నందు ప్రభుత్వం తరపున నమాజ్ పూర్తి చేసేందుకు అన్ని ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, సయ్యద్ గౌస్, సయ్య ద్ తహెర్, లాలూ పటేల్, ముజీబ్, నుమాన్ బీన్ సయ్యద్, ఎస్ కె యూసుఫ్, సయ్యద్ పాషా, ఎం డి యూసుఫ్ పాల్గొన్నారు.

## పంచశీల ఇన్‌క్లేవ్ బృందావన్
# అపార్ట్‌మెంట్లో బోరు కలుషితం

**అల్వాల్, జూన్7 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ లోని పంచశీల ఎన్క్లేవ్ రోడ్ నెంబర్ 9 బృందావనం అపార్ట్మెంట్ లో బోరు నీరు కలుషితమై నీరు నురుగుగా రావడంతో కాలనీ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకు రాగా పరిశీలించి అధి కారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని ఎమ్మె ల్యే వారికే ఆమె ఇచ్చారు. కాలనీ వాసులు త్రాగునీరు పైపులైన్ వేయించాలని విన్నవించగా ఎమ్మెల్యే సానుకూ లంగా స్పందించి జలమం డలి అధికారులకు వెంటనే పైప్ లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకో వాలని అధికారు లను కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ వాసు లు శ్రీనివాస్ రెడ్డి, గోపి, రామచంద్ర రెడ్డి, రవీందర్, శ్రీనివాసరావు, గంగారెడ్డి, వేణుగోపాలరావు, సురేందర్ రెడ్డి, జ్యోతి, దేవేందర్ రావు, టిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్ శోభన్ బాబు లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, పవన్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, హనుమాన్ చారి, దేవేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మారెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన
# గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



**నాచారం, జూన్7 (నినాదం న్యూస్) :** నాచారంలో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్ర సేనారెడ్డి దివంగత బీజేపీ నాయకుడు అంపాలా పద్మా రెడ్డి కుటుంబాన్ని పరా మర్శించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు పద్మా రెడ్డి పార్టీ విజయం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని, అప్పటి నుంచి తమకు పరి చయం ఉందని తెలి పారు. వారి మరణం బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, వై. సత్యనారాయణ రావు, రవి నాయక్, మర్రి మోహన్ రెడ్డి, బాల చందర్, రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, రవికాంత్, ఉదయ్, కిరణ్, వెంకటేష్ గౌడ్, ఆనంద్, రవీందర్ రెడ్డి, బాలు, దయ గౌడ్, కృష్ణ, శేఖర్, వెంకటేష్, మంజు, జ్యోతి, లావణ్య, చింటూ తదితరులు పాల్గొన్నారు.

# రువ్వడిగా వంద రోజుల(యాక్షన్ ప్లాన్) కార్యాచరణ ప్రణాళిక

- ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్

**జవహర్ నగర్, జూన్ 7 (నినాదం న్యూస్):** కార్పొరేషన్ పరిధిలో శుభ్రత పరిశుభ్రతకు పెద్దపీటవేయాలని తద్వారా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను మిగతా కార్పొరేషన్లన్నిటికంటే ఉత్తమంగా తీర్చిదిద్దాలని ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ పిలుపునిచ్చారు. శనివారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యాచరణ (యాక్షన్ ప్లాన్) ప్రణాళికలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లో డోర్ టు డోర్ చెత్తను సేకరించి ప్రజలకు తడి చెత్తను పొడి చెత్తను వేరు చేస్తూ డస్ట్ బీన్స్ లో వేయడం గురించి మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సందీప్ హాజరై మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా తమ కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వర్షాకాల వ్యాధులు రాకుండా మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా వర్షాకాల వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరమని, వ్యాధులు రాకుండా నివారణే మార్గమని తెలిపారు. ప్రతి కాలనీలోని ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో వివిధ డివిజన్లోని ప్రజలకు తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట ద్వారా వాటిని మున్సిపల్ సిబ్బంది యొక్క వాహనంలోకి చేర్చుట తదితర పనుల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, డివిజన్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# వీఎన్ రెడ్డినగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



**నాచారం, జూన్7 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ వి.ఎన్. రెడ్డి నగర్ లో అధికారులతో కలిసి పర్యటించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు చర్లపల్లి డివిజన్ లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేపిస్తున్న కార్పొరేటర్ కి, సీఎం రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బొంతు శ్రీదేవి యాదవ్ ని వి ఎన్ రెడ్డి నగర్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ స్వరూప, కాలనీ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంగారెడ్డి, వీరయ్య, రామచంద్రయ్య, రాజశేఖరరెడ్డి, రాజేందర్ రెడ్డి, బాలరాజు, నగేష్, హనుమంత రెడ్డి, అంజి రెడ్డి, లక్ష్మా చారి, సాయి కృష్ణ, కుమార స్వామి, వెంకట సాయి, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలు పరిష్కరిస్తా

- కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్



**కాప్రా, జూన్7 (నినాదం న్యూస్):** కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీలో డ్రైనేజీ, అంతర్గత సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి తెలిపారు. కాలనీలోని సమస్యలను తెలుసుకునేందుకు శనివారం శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కార్యదర్శి సుభాష్ రెడ్డి తో కలిసి ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైనేజీ, అస్తవ్యస్తంగా ఉన్న సిసి రోడ్ల సమస్యలతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వీధి దీపాల నిర్వహణ అధ్వాన్నంగా మారిందని కార్పొరేటర్ స్వర్ణరాజ్ దృష్టికి తేవడంతో ఆయన జిహెచ్ఎంసి అధికారులతో సమీక్షించి ఈ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. కాలనీలో డ్రైనేజీ లీకేజీ కాకుండా జలమండలి అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. రాబోయే వర్షాకాలం ని దృష్టిలో ఉంచుకుని కాలనీలో ఎలాంటి సమస్య తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఠాగూ ర్, చంద్రమౌరీశ్వరరావు,శంకర్రావు ,ఇంద్రారెడ్డి ,రాజు గౌడ్ పాల్గొన్నారు.



# రేణుకఎల్లమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

- బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి

**జవహర్‌నగర్ జూన్7 (నినాదం న్యూస్):** రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలి అని కోరుకున్నట్టు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ రాయన్న కాలనీలో రేణుక ఎల్లమ్మ తల్లి గుడి విగ్రహ ప్రతి ష్టాపన కార్యక్రమం అత్యంత వైభ వంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆలయాలకు పెద్ద పీట వేస్తుందని తద్వారా అన్ని మతాల వారిని సమానంగా గౌరవించుకుంటూ దేశం ఆర్థికంగాను సామాజికం గానూ ఆధ్యాత్మికంగానూ దేశం నరేం ద్ర మోడీ నాయకత్వంలో పురోగ వృద్ధి చెందుతుందని తెలిపారు. అంబేద్కర్ నగర్లోని రాయన్న కాలనీలో రేణుక ఎల్లమ్మ తల్లి గుడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రావడం ఎంతో ఆనం దంగా ఉందని ఆ తల్లి దీవెనలు ప్రజ లందరిపై ఉండాలని తద్వారా జవ హర్ నగర్ వాసులకు ఆయురారో గ్యాలతో పాటు ఆర్థికంగా ప్రజలు ఎదగాలని పిలుపునిచ్చారు. అనంత రం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీక రించారు. ఈ కార్యక్రమంలో రాయ న్న కాలనీ అధ్యక్షులు సాయిలు యాదవ్, రమేష్, మాజీ కార్పొరేటర్ వెంకటేష్ నాగమణి, బిజెపి నాయ కులు సంపత్, కమల్ మహేందర్, పుల్లూరు అనిల్ కుమార్, యాదగిరి ,మహిపాల్ రెడ్డి, కనకరాజు, శ్రీధర్, యాదగిరి, పటేల్ నరేష్, కాలనీవా సులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షికోత్సవం



**అల్వాల్, జూన్7 (నినాదం న్యూస్) :** అల్వాల్ హిల్స్ ఓల్డ్ అల్వాల్ కాలనీలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ సప్తమ (7వ) వార్షిక బ్రహ్మోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆలయ కమిటీ స్వాగతం పలికి ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో అల్వాల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు భూపాల్ రెడ్డి, శ్రీనివాసరావు, నర్సింగరావు, శ్రీనివాస్, రమేష్, కిరణ్ కుమార్, వెంకన్న, భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రదీప్ రెడ్డి, రమేష్ కుమార్ కిషన్,దేవేంద్రరావు, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, శోభన్ బాబు, లక్ష్మణ్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సురేందర్ రెడ్డి, పవన్, ప్రశాంత్ రెడ్డి, శరణగిరి, సురేష్, రేవంత్ రెడ్డి, దేవేందర్, వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ వేడుకల్లో హాజరైన భగవాన్
# ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, జూన్ 7 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దేపావత్ మారు శంకర్ నాయక్ కుమారుడు సుశిత ం సికిందర్ నాయక్ తో కడ్తాల్ గ్రామం పరిధిలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్ ల అత్యంత వైభవంగా రిసెప్షన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, టిపిసిసి కార్యవర్గ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, సీనియర్ నాయకులు దేపావత్ పత్య, బాహు రవి నాయక్, నరేందర్, హర్య, నందు, బుచ్చ, పంత్య, టాక్యా, ధర్మ, ఘూంస్యా, దశరథ్ విస్లావత్ లక్ష్మణ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా జనసేన అధ్యక్షులు సర్య నాయక్‌లతో ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అంతకు ముందు పలు నాయకులు రాజకీయవేత్తలు ఉద్యోగస్తులు స్నేహితులు బంధువులు హాజరై నూతన దంపతులని ఆశీర్వదించారు. సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ సింగ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్ళి ఊరేగింపును అడ్డుకోవడమేంటి?

- దళితులపై ఎందుకింత వివక్ష
- శాసనసభ స్పీకర్ సొంత గ్రామంలో ఇలాంటి పరిస్థితి
- దాడికి పాల్పడిన వారిని చట్టపరంగా శిక్షించాలి
- ప్రజాసంఘాల నాయకులు



**కొడంగల్, జూన్7 (నినాదం న్యూస్) :** గత నెల 18న తాండూరు మండలం లోని బెల్కటూరు గ్రామంలో జరిగిన పెళ్లి అనంతరం సాయంత్రం ఊరేగింపు (భరత్) కార్యక్రమాన్ని గ్రామంలోని కొందరు వ్యక్తులు అడ్డుకోవడమేంటనీ, శనివారం కొడంగల్ ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులు పెళ్ళి సంబురాలు చేసుకోరాదా?స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు గడిచిన ఇంకా దళితులు సంబురాలకు దూరం ఉండాలా? తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సొంత గ్రామంలో ఇలాంటి ఘటన జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో దళితుల పై దాడులు పెరుగిపోతున్నాయనీ,ముఖ్యమంత్రి మరియు స్పీకర్ ఇద్దరూ రాష్ట్ర నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో దళితులపై దాడులు జరగడం అమానవీయ సంఘటనా వారు పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై ఆర్టికల్ 14,17,21 ప్రకారం కేసులు నమోదు చేయాలని, దీనిపై స్పీకర్ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి 12 రోజులు గడుస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏంటని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు బెల్కటూరు గ్రామాన్ని సందర్శించి నిందితులపై కేసులు నమోదు చేసి, గ్రామప్రజలకు సమన్వయం కల్పించాలని,అలాజరగకపోతే ఈనెల 9న తాండూరు పట్టణం లోని అంబేద్కర్ విగ్రహం నుండి డిఎస్పీ కార్యాలయం వరకు పాదయాత్ర గా వెళ్లి డిఎస్పీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య,ఎస్సీ ఎస్టీ బిసి మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు చంద్రయ్య, అంబేద్కర్ ప్రజాసంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, సిఐటియు నాయకులు శ్రీనివాస్, నర్సిములు, బి.శ్రీనివాస్, లాలప్ప తదితరులు పాల్గొన్నారు

## మద్యం మత్తులో వాహనదారుడుపై దాడి

**చేవెళ్ల, జూన్7 (నినాదం న్యూస్):** మద్యం మత్తులో ఒక వాహన దారుడిపై దాడికి పాల్పడిన ఘటన చేవెళ్ళ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మద్యం సేవించి రోడ్డుపై బైక్ అడ్డంగా పెట్టిన విషయాన్ని అడిగినందుకు ఒక వ్యక్తి మద్యం మత్తులో దాడికి తండ్రీకొడుకులతో పాటు కారుపై దాడి చేశారు. బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రానికి చెందిన మహమ్మద్ షఫీయుద్దీన్ బక్రీద్ కోసమని శుక్రవారం రాత్రి తన పెద్ద కొడుకు తాఖీయుద్దీన్, మిత్రుడు మహమ్మద్ హుస్సేన్, మనవడితో కలిసి గొర్రెలు తెద్దామని కారులో ఎన్కెపల్లి గ్రామానికి వెళ్తున్నారు. ఊరెళ్ల గ్రామంలోని అంబేద్కర్ చౌరాస్తా వద్దకు చేరుకోగానే గ్రామానికి చెందిన గూడెపు శ్రీను, కిరణ్, మరో ఐదుగురు వ్యక్తులు మద్యం సేవించి రోడ్డుకు అడ్డంగా బైక్ పెట్టారు. షఫీయుద్దీన్, తాఖీయుద్దీన్ కిందకు దిగి రోడ్డు ఖాళీ చేయమని కోరారు. అయినప్పటికీ వినకుండా అసభ్యకరమైన భాషలో దూషిస్తూ వాగ్వాదానికి దిగారు. అంతేకాదు మరికొందరిని అక్కడికి పిలిపించి తండ్రీకొడుకులపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా మొబైల్ కూడా లాక్కొని రాళ్లు , మ్యాన్‌హోల్ సిమెంట్ మూతతో కారు అద్దాలు ధ్వంసం చేశారు. ఈ గొడవలో తాఖీయుద్దీన్ కు కుడి చేతికి తీవ్ర గాయమైంది. బాధితులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఘటనా స్థలానికి చేరుకునేలోపు నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. షఫీయుద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై శిరీష తెలిపారు.



# భక్తిశ్రద్ధలతో ఈదుల్ జుహా పండుగ

• దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్): ఇస్లామీయ చరిత్ర ప్రకారం జిల్ హజ్ మాసంలోని పదో రోజున జరిగే చాలా ప్రాముఖ్యం గల పండుగ ఈదుల్ జుహా దీన్నే బక్రీద్ పండుగ అని అంటారు.జమ్మికుంట మండలం బిజిగీర్ షరీఫ్ గ్రామంలోని దర్గా లో శనివారం నాడు ఈదుల్ జుహా (బక్రీద్)ను ముస్లిం ప్రజలు సాంప్రదాయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.స్థానిక ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక సామూహిక నమాజ్ ప్రార్థనలు చేసినారు. ముస్లిం మత గురువు మౌలానా నౌమన్ హాష్మి గారు ఖురాన్ లోని సూక్తులను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మౌలానా నౌమాన్ హాష్మి గారు ప్రసంగిస్తూ ఓ నిజమైన దైవదాసుడు తన మనోవాక్కాయ కర్మల ద్వారా విశ్వాస పరిపూర్ణతను నిరుపించుకుంటే అల్లాహ్ అతనికి ఎలాంటి మహోన్నత స్థానం ప్రసాదిస్తాడో హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలాం దృష్టాంతమే నిదర్శమని కేవలం అల్లాహ్ ప్రసన్నత కోసం తనయుణ్ణి (హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం)ను దైవ మార్గంలో సమర్పించడానికి మానసికంగా సిద్ధమైన మరుక్షణం నుండి ఆయనకు ఒక్కొక్క ఆచరణకు ఒక ప్రత్యేకత సంచరించుకున్నదని ప్రళయం వరకు ఒక్కో ఆచరణ సజీవంగా ఉంటుందని ఈదుల్ జుహా పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణకు గుర్తు చేస్తూ మనకు ఆదర్శంగా నిలిచి వుంటాయని, దైవ మార్గంలో ధన, ప్రాణాల త్యాగానికి సిద్ధం చేయడానికి ప్రతి ఏటా వస్తూ ఎన్నో వరాలను మోసుకొస్తున్నదని కాబట్టి ఇబ్రహీం అలైహిస్సలాం చేసిన మహోన్నత సాంప్రదాయాన్ని ముగ్ధడైన దైవం దాని పండుగ వేడుకలో ఒక భాగం చేశాడు అదే ఖుర్బాని. ఖుర్బానీ చేసిన జంతు మాంసాన్ని మూడు భాగాలు చేసి ఒక భాగం నిరుపేదలకు, ఒక భాగం బంధుమిత్రులకు, ఒక భాగం ఇంటి కోసం వాడుకోవాలి.కాబట్టి మనం పండుగ పరమార్ధాన్ని గ్రహించినట్లయితే ఆ మహనీయుల స్ఫూర్తితో మనలో కూడా ఎన్నో సుగుణాలు జనించే అవకాశం వున్నదని నౌమాన్ హాష్మి చెప్పారు. ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు అలింగనం చేసుకొని సందడిగా కనిపించారు? తమ ఇంట్లో తయారుచేసిన షిర్ కురుమను స్వీకరించారు. మండల మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావలి, సమీర్, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, కార్యదర్శి జమాల్ అష్రాఫ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్, సభ్యులు సర్వర్, తాజ్, ఆజం, అజ్మత్, అక్రమ్ పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో తీరనున్న పేదల కష్టాలు



• పేదల సొంత ఇంటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
• ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు
• కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్

.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్) : దశాబ్ద కాలంగా నిరుపేదలు ఎదురుచూస్తున్న సొంతింటి నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టి వారి కలను నిజం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటిని పొందిన లబ్ధి దారుని గృహ నిర్మాణానికి భూమి పూజ చేసిన స్థానిక కాంగ్రెస్ నేత పాతకాల అనిల్. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ ప్రచార కార్యదర్శి సాయిని రవి కొబ్బరికాయ కొట్టి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో దశాబ్ద కాలంగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు నిరాశ ఎదురైందని ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్న అధికారుల చుట్టూ తిరిగిన నాయకుల చుట్టూ తిరిగిన ఒకరికి కూడా నివసించడానికి ఇంటిని మంజూరు చేయలేదని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజా పాలన కొనసాగుతుందని అధికారంలోకి రాకముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు ప్రకటించని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని అందులో భాగంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి వారి చిరకాల స్వప్నాన్ని నిజం చేస్తున్నారని అన్నారు. హుజరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సారధ్యంలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో మీరంతా కూడా కాంగ్రెస్ పార్టీని, పార్టీ నాయకులను కాపాడుకో వాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిం చాలని అలా గెలిపిస్తేనే మీకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వారికి తెలిపారు. 15వ వార్డు నాయకులు పాతకాల అనిల్ సతీష్ సుధాకర్ ప్రణయ్,అఖిల్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

• మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్): పేద ప్రజలకు ఉండడానికి గూడు నీడ ఏర్పాటు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. జమ్మికుంట మండలంలోని నగురం గ్రామానికి చెందిన తొమ్మిది మంది లబ్ధిదారులకు మొదటి విడతలు ఇందిరమ్మ ఇండ్ల ను ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిందని వారు అన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు తొమ్మిది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం శుభ సూచకమని ఇందిరమ్మ ఇండ్ల పట్టాను పొందిన లబ్ధిదారులు శనివారం నిర్మాణం కొరకు ప్రత్యేక పూజలు చేసి నిర్మాణం పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మమ్మల్ని ఆహ్వానించడం ఆనందంగా ఉందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు. నగురం గ్రామానికి చెందిన అంతటి సంతోష్ కి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా శనివారం రోజున ఇల్లు నిర్మాణ పనులను కొబ్బరికాయ కొట్టి ముగ్గు పోసి ప్రారంభించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్క నిరుపేద లబ్ధిదారునికి ఇల్లు కట్టించి ఇచ్చిన పాపాన పోలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల సమస్యలు తెలుసుకొని తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ 13 నెలల వ్యవధిలోనే తెలంగాణలోని ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడానికి కృషి చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు ఈ సందర్భంగా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం కృతజ్ఞతలు తెలిపారు.నగురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పూర సంపత్ రావు యువజన కాంగ్రెస్ నగురం గ్రామ శాఖ అధ్యక్షుడు చెరుకు సంపత్ నగురం మాజీ సర్పంచ్ అంతటి విమల సమ్మయ్య చెరుకు దేవేందర్ పోల్సాని శ్రీనివాసరావు కవ్వంపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే... రాజమార్గం

• మెగా లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి
• జమ్మికుంట పట్టణ సిఐ ఎస్. రామకృష్ణ



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్) : రాజీమార్గమే రాచమార్గమని పంథాలకు పట్టింపులకు వెళ్లి క్షణిక ఆవేశంలో చేసిన చిన్న చిన్న తప్పులకు శిక్షలు అనుభవించకుండా ఇరువర్గాలు రాజీ కుదుర్చుకొని కలిసిమెలిసి ఉండాలని జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ అన్నారు. ఈనెల 14న మెగా లోక్ అదాలత్ నిర్వహించబడుతుందని ఇందులో రాజీ పడే కేసులలో రాజీ పడే విధంగా ఫిర్యాదు దారుడు ముద్దాయి ఇరువర్గాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాజీ పడితే జీవితం ప్రశాంతంగా ఉంటుందని ఆయన సూచించారు. ఇరు వర్గాల మధ్య చట్ట సమ్మతమైన రీతిలో వివాదాలు పరిష్కరించడమే లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. ఈనెల 14న మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడే కేసుల్లో నిర్వర్థాలు ఆలోచించుకొని వారి ఇష్టపూర్వకంగా అంగీకరిస్తే కేసులు కొట్టివేయబడతాయని తెలిపారు. చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే కుటుంబానికి చెందినవారు ఒకే గ్రామంలో పట్టణంలో ఉండేవారు ఎప్పుడు కలిసి మెలిసి ఉంటారని కాబట్టి రాజీమార్గమే రాజమార్గమని మెగా లోక్ అదాలతో సద్వినియోగం చేసుకొని జీవితాన్ని ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు. రాజీ పడాలనుకునేవారు స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి సంప్రదిస్తే వారికి మిగతా విషయాలను వివరిస్తామని అన్నారు.

# చండీ యాగానికి జివిఆర్‌కు ఆహ్వానం

.కరీంనగర్, జూన్ 7(నినాదం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సుడా చైర్మన్ జి.వి రామకృష్ణారావు ను ఆహ్వానించిన తెలంగాణ క్రాలిస్ట్ తెలంగాణ ప్రజలు బాగుండాలి, తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాల సంక్షేమం కోసం జూన్ 14,15, తేదీ లలోలి కరీంనగర్ జిల్లా ఎల్ఎండి కాలనీ తాపాలా నర్సింహస్వామి ఆలయంలో నిర్వహించబోయే మహా చెండి యాగానికి రావాలని జి వి రామకృష్ణారావును ఆహ్వానించిడం జరిగింది. ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల సంఘం చైర్మెన్ కనకం కుమారస్వామి, గడ్డం సంపత్, మల్లేశం, నెల్లిశెంకర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక నేతలు



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శనివారం గాంధీభవన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన స్థానిక కాంగ్రెస్ నేతలు దేశిని కోటి జిల్లెల్ల తిరుపతిరెడ్డి. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని తెలిపారు.

# ఉగ్రవాదాన్ని అంతం చేయడమే మోడీ లక్ష్యం

• బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్): దేశంలో ఉగ్రవాదం అనే పదం లేకుండా చేయడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ లక్ష్యం అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు.శనివారం ఇళ్ళందకుంట మండల బీజేపీ సమావేశం మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పరిపాలనలో సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి పెద్ద పీట వేయడం జరిగిందని కొనియాడారు. మోదీ ప్రభుత్వం... సంకల్ప, సాకారం పేరిట బీజేపీ పార్టీ అనేక కార్యక్రమాలు తీసుకుందని, వాటిని బిజెపి శ్రేణులు విజయవంతంగా పూర్తి చేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. మోడీ ప్రభుత్వం 11 ఏళ్ల పాలనలో ఎన్నో చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతున్నదని,నరేంద్ర మోడీ సమర్థవం తమైన, నిర్ణయాత్మక నాయకత్వంలో, వికసిత్ భారత్ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళుతుందని తెలిపారు.మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధుర్ లాంటి చారిత్రాత్మక విజయాలతో దేశ ఖ్యాతి ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతుందని సంతోషించారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి శ్రేణులు అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి బీజేపీ కార్యకర్త వారు ఉండే వార్డ్ లల్లో మొక్కలు నాటాలని సూచించారు. అలాగే ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సంపత్ రావు బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. 1) ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిద దళాలకు, ప్రధాని నరేంద్ర మోడీ గారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు. 2) ప్రజా సమస్యల పరిష్కరించడంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని, మండలంలోని పలు సమస్యల పరిష్కారానికి బిజెపి ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడాలని మండల సమావేశం తీర్మానించింది.మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి, కార్యక్రమ కన్వీనర్ రావుల విజయ్ బాబు, కో కన్వీనర్ గుత్తికొండ రాంబాబు, అంతం ఎల్లారెడ్డి, నల్ల లింగారెడ్డి, మురహరి గోపాల్, మట్ట పవన్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్, ఇంగ్లే రమేష్, స్వామి దాస్, కొత్తూరి రవీందర్, గురుకుంట్ల అనిల్, పలకల కిషన్ రెడ్డి, ఉప్పుల శ్రీనివాస్,చిట్ల తిరుపతి, విజయగిరి శ్రీనివాస్, కన్నూరి కుమార్ మరియు బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అండర్ 19

# బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ సెలక్షన్స్

.కరీంనగర్, జూన్ 7(నినాదం న్యూస్): ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అండర్ 19 బాయ్స్ అండ్ గర్ల్స్ సెలక్షన్స్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూన్ 8 ఆదివారం రోజున డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ లో నిర్వహించబడును ప్రతిభ చూపిన క్రీడాకారులను జూన్ 10,11 రాష్ట్రస్థాయి బాక్సింగ్ జూనియర్ ఛాంపియన్షిప్ కు ఎంపిక చేయబడును.కావున ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ క్రీడాకారులు ఉదయము 9 గంటలకు అంబేద్కర్ స్టేడియం కరీంనగర్ కు ఒరిజినల్ ఆధార్ కార్డు ఒక ఫోటో తీసుకొని రాగలరని సంపత్ కుమార్ ఉమ్మడి కరీంనగర్ బాక్సింగ్ సెక్రటరీ, కొత్తకొండ సంపత్ కుమార్ తెలిపారు.

## ఆలయాల్లో దొంగతనం కేసులో

# నలుగురు అనుమానితుల అరెస్టు



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్) : వివిధ మండలాల్లో గల ఆలయాల్లో హుండీలను పగలగొట్టి దొంగతనం చేసిన కేసులలో నలుగురు అనుమా నితులను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలిం చారు. కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుం ట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ కు చెందిన జానబోయిన అరవింద్, ఇందిరానగర్ కాలనీకి చెందిన శ్రీరాముల రాజేష్, హుజురా బాద్ పట్టణంలోని కొత్తపల్లి కి చెందిన గుల్ల ప్రవీణ్, హుజురాబాద్ మండలం లోని పెద్ద పాపయ్య పల్లి గ్రామానికి చెందిన గట్టు మనోజ్ అనే నలుగురు యువకులు జమ్మికుంట మండలం తో పాటు కమలాపూర్ మండలంలోని బీంపల్లి మర్రిపల్లిగూడెం గ్రామాలతో పాటు శాయంపేట, ఆత్మకూరు మండ లాలలోని పలు ఆలయాల్లో హుండీ లను పగలగొట్టి డబ్బు దొంగతనం చేశారని వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామని సీఐ తెలిపారు. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు 4 మొబైల్ ఫోన్లు 38 వేల రూపాయల నగదు స్వాధీనం చేసు కొని సీజ్ చేసినట్లు సిఐ తెలిపారు. మానితులను పట్టుకునేందుకు కృషిచేసిన సిబ్బందిని సర్కిల్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ అభినందించారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాలో ఘనంగా చాదర్ గుల్



.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్) : జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామంలోని హజరత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లా అలై దర్గాలో శనివారం గుసుల్ కార్యక్రమం అనంతరం ఘనంగా చాదర్ గుల్ జరిగినది. దర్గా ముజావర్లు హైదరాబాద్ నుండి తెచ్చిన చాదర్లను దర్గాలోని సమాధులకు ప్రత్యేకంగా అలంకరించారు. రాష్ట్ర మినిమం వెజ్ మాజీ అధ్యక్షుడు అల్ హజ్ బాబర్ సలీం పాషా, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, ఉపాధ్యక్షుడు అబ్దుల్ కరీం, తౌఫిక్ హుస్సేన్, జమాల్ అష్రఫ్, నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం

# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



• పేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
• బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య

.జమ్మికుంట, జూన్ 7 (నినాదం న్యూస్): నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య అన్నారు. శనివారం జమ్మికుంట మండలం లోని నగురం గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు వచ్చిన లబ్ధిదారులకు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మోలుగూరి సదయ్య వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం కొరకు వారు పోసుకునే ముగ్గు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం అదే గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయాన్ని సందర్శించడం జరిగింది. బిజిగిరి షరీఫ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోశెట్టి నాగభూషణం, అతనికి అనారోగ్య పరిస్థితులను జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య అడిగి తెలుసుకోవడం జరిగింది మరియు అతనికి మనోధర్యం చెబుతూ ధైర్యంగా ఉండాలని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సెల్ అధ్యక్షులు రాచపల్లి రమేష్, నాగురం మాజీ సర్పంచ్ అంతటి సమ్మయ్య గౌడ్, ఊర సంపత్ రావు, కవంపల్లి శ్రీనివాస్, అంతటి సంతోష్, కావాంపల్లి సంపత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా కొత్తపల్లిలో బక్రీద్ వేడుకలు



.భీమదేవరపల్లి జూన్ 7 (నినాదం న్యూస్): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో ముస్లీమ్ సోదరులు బక్రీద్ - ఈద్ ఉల్ అదా ను గోరిగడ్డ ఖబ్రాస్తాన్ ఈద్గా వద్ద వేడుకలను ఘనంగా ఒకరినొకరు పలుకరించుకుంటూ అలైబలై తీసుకొంటూ మోలీల్ సాబ్ సాదీక్ పాషా తో కలిసి అందరు సంతోషాల మధ్యన జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ ముస్లీమ్ పురప్రముఖులు మహమ్మద్ రషీద్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరికల్చర్ ఆఫీసర్, కరీంనగర్ ఉమ్మడి జిల్లా, మహమ్మద్ రియాజుద్దీన్, రఫీ, నిజాముద్దీన్, అఫ్సర్, తలహా బేగ్, యాకూబ్ ఆటో, యాకూబ్ చికెన్ సెంటర్, యాకూబ్ టెంట్ హౌస్, అహ్మద్ పాషా, అజహరుద్దీన్, ఖాజామియా, షేక్ అఫీజ్, ఆరీఫ్, అజీజ్, ఆదిల్, అజ్జి, రహీముద్దీన్, రహ్మతుల్లా తదితరులు పాల్గొన్నారు.



# మృగశిర ఆగమనం

## వ్యవసాయ పనులకు అనుకూలం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):
రోళ్లు పగులగొట్టే ఎండ వేడి నుంచి తొలకరి జల్లులతో ఉపశమనం కల్పించేది మృగశిర కార్తే... రోహిణి కార్తె ముగిసి పోయి నేటి నుంచి మృగశిర ప్రారంభం కానుంది. 27 కార్తెల్లో మృగశిరకు చాలా ప్రాధాన్యం ఉంది. ఈ కార్తెలో సూర్యుడు భూమికి దగ్గరగా రావడం వల్ల సముద్రంలో నీరు ఆవిరై కనిపిస్తాయి. అంతే కాకుండా ఈ కార్తె వసంత ఋతువులో రావడం వల్ల చెట్లు చిగురించి భూమికి పచ్చని చీర కట్టు అనుకున్నట్లుగా ప్రకృతిలోని చెట్లు పచ్చని ఆకులతో పలుకరిస్తాయి. ముఖ్యంగా మృగశిర కార్తె అన్నదాతలకు చాలా ముఖ్యమైందిగా చెప్పవచ్చు. వర్షాలకు అనుకూలంగా ఉండడంతో రైతులు వ్యవసాయ పనులను ఈ కార్తెలోనే ప్రారంభిస్తారు. ఈ కార్తెలో వ్యవసాయ పనులు ప్రారంభిస్తే సాగు చేసిన పంటలు చీడపీడల బారిన పడకుండా అధిక దిగుబడిని ఇస్తుందని రైతుల నమ్మకం. మృగశిర కార్తె ప్రవేశంతో గ్రామాల్లో అన్నదాత ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. ఒక్క సారిగా వాతావరణంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఉష్ణోగ్రత తగ్గి ఆకాశంలో దట్టమైన మేఘాలు కమ్ముకోవడంతో వాతావరణం చల్లబడినట్లు అవుతుంది. ఇన్ని రోజులు సూర్య ప్రతాపానికి విలవిల్లాడిన జనం మృగశిర కార్తె ప్రవేశంతో వానలు కురుస్తాయని ఎదురు చూస్తున్నారు.

- అన్నదాతల్లో చిగురించిన ఆనందం
- పంటల సాగులో రైతుల నిమగ్నం
- మృగశిర రోజున చేప తినడం సంప్రదాయం



### పంటల సాగుకు అన్నదాతల సన్నద్ధం

మృగశిర ప్రవేశంతో అన్నదాతలు వ్యవసాయ పనులకు సన్నద్ధం అవుతారు. ఈ కార్తే ప్రవేశంతో వాతావరణంలో మార్పులు చేసుకుంటాయి. వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో ఈ కార్తెలోనే భూములు దున్నుకోవడం మొదలు విత్తనాలు విత్తుకునే పనులు చేస్తుంటారు. ఈ క్రమంలో రైతులు పంటల సాగుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

### రెట్టింపు ధరలకు విక్రయాలు

మృగశిర కార్తె ముందు రోజు నుంచే చేపలకు గిరాకీ ఎక్కువగానే ఉంటుంది. గిరాకీతో పాటు రేటు ఎక్కువగానే ఉంటుంది. చెరువులు, కుంటల వద్ద చేపల కోపం ఎగబడతారు. ఈ కార్తె రోజు సాధారణ రోజుల కంటే కిలో చేప ధర రెట్టింపు పలుకుతుంది. బొమ్మె అయితే కూ.600 నుంచి వెయ్యి దాకా, రవ్వు, బొచ్చె, బంగారతీగ రకాలు 200 నుంచి రూ.300లకుపైగా, చిన్న జెల్లలు 500లకుపైనే విక్రయిస్తుంటారు.

### మృగశిర రోజు చేప ప్రత్యేకత

మృగశిర రోజున చేపలు తినడం అనాది నుంచి ఆనవాయితీగా వస్తున్నది. అయితే దీని వెనక ఆరోగ్య రహస్యం దాగి ఉందని పెద్దలు చెబుతుంటారు. ఎండాకాలం ముగిసి వర్షాకాలం మొదలైన క్రమంలో వాతావరణంలో ఏర్పడే మార్పులతో మనిషి శరీరంలోనూ మార్పులు జరిగి వ్యాధుల బారిన పడే ప్రమాదముంటుంది. గుండె జబ్బు, అస్తమా బాధితులు ఆరోగ్యపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే ముప్పు ఉంది. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే చేపలను తినాల్సిందేనని చెప్తున్నారు. స్థానికంగా దొరికే నాణ్యమైన పెద్ద చేపలను ఇంగువ, చింత చిగురుతో కలిపి వండుకుని తినడం చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు.



### చేపలకు భలే డిమాండ్

మృగశిర కార్తె ప్రవేశం రోజు చేపలకు డిమాండ్ ఉంటుంది. మార్కెట్లో ఎక్కడ చూసిన జనం చేపల కోసం ఎగబడుతుంటారు. ఏ ఇంట చూసినా చేపల కూర వంటకాలే కనిపిస్తుంటాయి. మృగశిర కార్తెలో ఏ చేపలను ఏ రూపంలో తిన్నా మన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగు తుంది. పులుసో, ఫ్రై చేసుకొని ఎప్పుడూ తినని వారు సైతం ఆరోగ్యం కోసం రెండు చేప ముక్కలు నోట్లో వేసుకుంటారు. ఇక చేపలు మొత్తంగా ఇష్టం లేనివారు రొయ్యలు, ఎండ్రికాయలతో పులుసు చేసు కొని జుర్రుకుంటారు. మరికొందరైతే ఎండబెట్టిన చేపల వరుగులను చింతచిగురుతో కలిపి వండుకుంటారు. పూర్వీకులు శాఖాహారులైతే ఇంగువను బెల్లంలో కలుపుకుని గోలిలాగా తయారు చేసుకొని తినేవారు. మాంసాహారులైతే చేపలను ఇంగువ, చింత చిగురుతో కలుపుకుని తినేవారు.

### వ్యాధుల నియంత్రణకు చేపలు

మృగశిర కార్తె 15రోజులపాటు ఉంటుంది. మృగశిర రోజు చేపలు తినడాన్ని మన పూర్వీకుల నుంచి పాటిస్తున్నాం. ఎండకాలం తర్వాత వాతావరణం చల్లబడడంతో శరీరంలోని ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఈ క్రమంలో వేడి ఉండేందుకు చేపలను తింటారు. తద్వారా గుండె జబ్బులు, అస్తమా రోగులకు ఉపశమనం కలుగుతుంది. ఇదేగాక ఈ సీజన్‌లో చాలా మందికి జీర్ణశక్తితోపాటు రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. జ్వరం, దగ్గు బారిన పడతారు. అలా కాకుండా ఉండేందుకు చేపలను తింటారు.



### చేపల్లో పుష్కలమైన పోషకాలు

చేపలలో అనేక మాంసకృత్తులతో పాటు శరీరానికి మేలు చేసే ఎన్నో పోషకాలు ఉంటాయి. కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్, కాపర్, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజ పోషకాలు పుష్కలంగా లభిస్తాయి. మానవునికి కావాల్సిన అతి ముఖ్యమైన, రుచిని పెంచే లైసిన్, మిథి యోనిన్, ఐసొల్యూసిన్ వంటి అమైనో ఆమ్లాలు పుష్కలంగా లభిస్తా యి. చేప కొవ్వులు చాలా సుల భంగా జీర్ణమై శక్తిని అందిస్తాయి. చిన్న పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల దాకా ఎవరైనా తినచ్చు చేపల్లో ఉన్న కొవ్వులు (కొలెస్ట్రాల్, ట్రై గ్లిసరైడ్స్) మన శరీర రక్త పీడనంపై (అంతిమంగా గుండెపై) మంచి ప్రభావం చూపుతాయి. ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలలో డీహెచ్ఏ, ఈపీఏ వంటివి కంటి చూపునకు పనిచేస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. థయామిన్, రైబోఫ్లవిన్, నియాసిన్, పెరిడాక్సిన్, బయోటిన్, పెంటోదినిక్ ఆమ్లం, బీ 12 వంటి విటమిన్స్ పుష్కలంగా ఉంటాయి. చేపలలో పాలీ అసంతృప్త కొవ్వు ఆమ్లాలు ఉన్నందున డాక్టర్లు గుండె సంబంధిత, అస్తమా, మధుమేహ వ్యాధిగ్రస్తులకు సిఫారసు చేస్తున్నారు. గర్భిణులు, చంటి పిల్లల తల్లులు తీసుకుంటే ఎంతో ప్రయోజనం కలుగుతుంది. పిల్లలకు సరిపడినంత పాల వృద్ధితోపాటు వ్యాధి నిరోధక శక్తి, నాడీ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందుతుంది.

### చేప మందు ప్రసాదం పంపిణీ



మృగశిర కార్తే ప్రారంభం నుంచి ప్రభు త్వాలు చేప మందు ప్రసాదం పంపిణీ చేస్తుంటాయి.అనేక ఏండ్లు గత ప్రభు త్వాలు చేప మందు పంపిణీ చేశాయి. ఉబ్బసం, అస్తమా ఉన్న వారికి చిన్న చేపలను ప్రాణంతోనే నోటిలో వేస్తారు. చేప పిల్లతో పాటు ఆయుర్వేద మిశ్రమ ముద్దను మింగిస్తారు. ఇది కడుపులో ఉండే క్రిములను, బ్యాక్టీరియా, నులిపురుగులను తిని చనిపోతాయి.

# పుదీనా మజాకా..!

## అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..

పుదీనా ఆకులు తినడం వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. కడుపు ఉబ్బరం, అజీర్తి వంటి సమస్యలు తగ్గుతాయి. పుదీనాలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి కాపాడుతాయి.పుదీనాలో విటమిన్లు, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. దాంతో ఇమ్యూనిటీ పెరుగుతుంది. ముఖ్యంగా నాన్ వెజ్ వంటకాలు బిర్యానీ, మటన్ ,చికెన్ వండేటప్పుడు పుదీనా ఆకులు వేస్తే అద్భుతమైన రుచి కలిగి ఉంటాయి.



వర్షకాలం వచ్చిందంటే చాలు జలుబు, ముక్కుదిబ్బడ వంటి సమస్య ఎదురవు తుంటాయి.. ఈ క్రమంలో పుదీనా ఆకుల వాసన పీల్చితే ఉపశమనం లభిస్తుంది. ఇందులో విటమిన్ ఎ పుష్కలంగా ఉండటం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది. కంటి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే కెరోటిన్, యాంటీ ఆక్సిడెంట్లు జుట్టు రాలడాన్ని తగ్గిస్తాయి. పేలు , చుండ్రు సమస్యలను తొలగిస్తాయి. వంటల్లో పుదీనా వేస్తే రుచి మారిపోతుంది. ఎందుకంటే దీని ఫ్లేవర్ అలా ఉంటుం ది. పుదీనా ఆకుల్లోని విటమిన్ సి, రోగనిరోధక శక్తిని పెంచే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. పుదీనాలో ఐరన్, మాంగనీస్, ఫోలేట్‌లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి జీవక్రియ విధులు, కణాల పెరుగుదలకు తోడ్పడతాయి. ప్రతి రోజూ ఉదయం పుదీనా ఆకులు, పుదీనా టీ తాగితే కడుపు ఉబ్బరం, గ్యాస్, వికారం సమస్యలు దూరం అవుతాయి. పుదీనా కడుపు ఉబ్బరం, జీర్ణ సమస్యలకు తక్షణ ఉపశమనం ఇస్తుంది. పుదీనా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు చర్మాన్ని సంరక్షిస్తాయి. పుదీనాలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ గుణాలు ఫ్రీరాడికల్స్ నుంచి చర్మ కణాలను రక్షిస్తాయి. పుదీనా చర్మానికి తాజాదనం అందిస్తాయి, రియాక్టివేట్ చేస్తాయి.



## తల స్నానం చేసిన వెంటనే

# వీటిని అస్సలు తినొద్దు..!



మన శరీరంలో తల తడిగా ఉండటం అంటే.. శరీర ఉష్ణోగ్రత కొంచెం తగ్గిపోయి, లోపలి సమతుల్యత కొంత నెమ్మదిస్తుంది. ఇలాంటి సమయంలో తక్కువ ఉష్ణోగ్రతకు సంబంధించిన ఆహారాలు తీసుకోవడం వల్ల శరీరానికి సమస్యలు రావచ్చు. కొన్ని ఆహార పదార్థాలు తలనొప్పులు, జలుబు, శ్వాసకోశ ఇబ్బందులు, జీర్ణ సమస్యలు మొదలైన వాటికి దారి తీస్తాయి. చల్లని లేదా ఫ్రిజ్ చేసిన పానీయాలు, ఐస్ క్రీమ్ తల తడి ఉన్న సమయంలో తినడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత బాగా తగ్గిపోయి.. ముక్కు పట్టేయడం, తలనొప్పి లాంటి సమస్యలు రావచ్చు. తేనె పెరుగు ఈ రెండు పదార్థాలు శరీరంలో గ్యాస్ ఏర్పడటానికి కారణమై.. జీర్ణవ్యవస్థ నెమ్మదిగా పనిచేయడానికి కారణమవుతాయి. ముఖ్యంగా తల తడి ఉన్నప్పుడు ఇవి శరీరంలో కఫం ఉత్ప త్తిని పెంచి ఇబ్బందులను కలిగిస్తాయి. మిరియాలు, మిరపకాయలు ఎక్కువగా ఉన్న ఆహారాలు తల తడితో ఉన్న సమయంలో తినడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రత పెరిగి తలనొప్పి, తల బరువుగా అనిపించడం లాంటి సమస్యలు రావచ్చు. అధిక నూనె లేదా వేయించిన ఆహారాలు అరుగుదలను తగ్గిస్తాయి. శరీరంలో తలనొప్పి, అజీర్తికి కారణమవుతాయి. అందుకే తల తడిగా ఉన్నప్పుడు వీటిని తినకపోవడం మంచిది. పులుసులు, పులిహోర లాంటి పుల్లగా ఉండే ఆహారాలు శరీరంలో ఆమ్ల స్థాయిని పెంచి తలనొప్పులు రావడానికి కారణమవు తాయి. చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలో మార్పులు తెచ్చి.. శరీరంలో అలసట, మానసిక ఆందోళన లాంటి సమస్యలు కలిగించవచ్చు. ఆవాలు, జీలకర్ర, వెల్లుల్లి ఎక్కువగా ఉండే వంటకాలు ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ.. తల తడి సమయంలో తీసుకోవడం వల్ల శరీరంలో కఫం, జలుబు సమస్యలు పెరుగుతాయి. తల తడి సమయంలో మీ శరీరం సున్నితంగా ఉంటుంది. అందువల్ల ఈ సమయంలో ఎక్కువగా చల్లటి, మసాలా, కారంగా ఉండే ఆహారాలు, అధిక నూనె పదార్థాలు, చక్కెర ఉన్న ఆహారాలు తినకూడదు. ఇవి మీ ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపి.. తలనొప్పులు, జలుబు, అరుగుదల సమస్యలను కలిగిస్తాయి.

## ఆర్‌బీఐ బంపర్ ఆఫర్

# రూ. 50 లక్షల గృహ రుణంపై పూర్తిగా రూ. 7.71 లక్షలు ఆదా..!

జూన్ 6న జరిగిన MPC సమావేశంలో RBI గృహ రుణ గ్రహీతలకు పెద్ద బహుమతిని ఇచ్చింది. రెపో రేటును 0.50 శాతం తగ్గించింది. సెంట్రల్ బ్యాంక్ గతంలో ఫిబ్రవరి-ఏప్రిల్ నెలల్లో రెపో రేటును 25-25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఈ మూడు కోతల కారణంగా, ఈ సంవత్సరం మొత్తం రెపో రేటు 1 శాతం తగ్గింది. చాలా మంది గృహ రుణ గ్రహీతలు ఫ్లోటింగ్ రేట్ బ్యాంకుల నుండి రుణాలు తీసుకుంటారు. వీరిలో ఎక్కువ మంది గృహ రుణ వడ్డీ రేట్లు రెపో రేటుతో ముడిపడి ఉంటాయి. అందువల్ల, రెపో రేటులో ఏదైనా తగ్గింపు అంటే గృహ రుణ వడ్డీ రేటులో కూడా ఇలాంటి తగ్గింపు ఉంటుందని అర్థం.

గృహ రుణ వడ్డీ రేటు తగ్గినప్పుడల్లా, బ్యాంకు రుణగ్రహీతకు రెండు ఎంపికలను ఇస్తుంది. కాలపరిమితిలో ఎటువంటి మార్పు చేయకుండా EMIని తగ్గించవచ్చు లేదా కాలపరిమితిని తగ్గించడం ద్వారా EMIని అలాగే ఉంచవచ్చు. రుణగ్రహీత రెండు సందర్భాల్లోనూ వడ్డీని ఆదా చేయవచ్చు. కానీ పొదుపు మొత్తం రెండు విధాలుగా భిన్నంగా ఉంటుంది. వడ్డీ రేటు తగ్గింపు తర్వాత మీరు EMIని తగ్గిస్తే, మీ EMI తగ్గడమే కాకుండా మీ మొత్తం వడ్డీ కూడా గణనీయంగా తగ్గుతుంది.

అయితే, మీ వాస్తవ పొదుపులు మీరు మీ EMIని తగ్గించుకుంటారా లేదా స్థిరంగా ఉంచుకుంటారా, రుణ కాలపరిమితిని తగ్గిస్తారా అనే దానిపై ఆధారపడి ఉంటుంది. బ్యాంకులు ఇప్పుడు మీ గృహ రుణ వడ్డీ రేటును తగ్గించడం ప్రారంభిస్తాయి కాబట్టి, చాలా




మంది గృహ రుణ గ్రహీతలు ఈ తగ్గింపు తర్వాత ఎంత ఆదా చేస్తారో తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతారు. మీరు రూ. 50 లక్షల వరకు రుణం తీసుకుంటే, మీరు రూ. 7 లక్షల కంటే ఎక్కువ ఆదా చేయవచ్చు. ఎలాగో మీకు చెప్పుకుందాం?

లోన్ EMI తగ్గిస్తే ఎంత పొదుపు అవుతుంది?

మీరు 9.5 శాతం రేటుతో 20 సంవత్సరాల కాలానికి రూ. 50 లక్షల రుణం తీసుకున్నారని అనుకుందాం. అప్పుడు మీ రుణ ఈఎంఐ రూ. 46,607 అయ్యేది. 20 సంవత్సరాల మొత్తం రుణం రూ. 61,85,574 లక్షలు, మొత్తం చెల్లింపు రూ. 1,11,85,574 కు వస్తోంది. ప్రస్తుత సంవత్సరంలో, వడ్డీ రేట్లు 1 శాతం తగ్గించారు. అంటే ఇప్పుడు గృహ రుణ రేటు 8.5 శాతానికి తగ్గింది. కాబట్టి అటువంటి పరిస్థితిలో మీ రుణ ఈఎంఐ రూ. 43,391 అవుతుంది. మొత్తం వడ్డీ రూ. 54,13,879 కు తగ్గుతుంది. మొత్తం చెల్లింపు రూ. 1,04,13,879 అవుతుంది. ఈ విధంగా, మీరు మొత్తం రుణంపై రూ. 7.71 లక్షలు ఆదా అవుతుంది.
మరోవైపు, మీరు రుణ EMIతగ్గించడానికి బదులుగా కాలపరిమితిని తగ్గిస్తే, మీరు మరింత ప్రయోజనం పొందవచ్చు. వడ్డీ రేటు తగ్గింపు తర్వాత కూడా మీరు అదే EMIచెల్లిస్తూ ఉంటే, మీ రుణ కాలపరిమితి 3.16 సంవత్సరాలు తగ్గుతుంది. ఈ ఎంపిక ద్వారా, మీరు 20 సంవత్సరాల పాటు రూ. 50 లక్షల రుణంపై వడ్డీలో రూ. 17.65 లక్షలను ఆదా చేయవచ్చు. అంటే ఈ ఎంపిక ద్వారా మీరు రూ. 10 లక్షలు అదనంగా ఆదా చేసుకోవచ్చు.

## నినాదం మార్కెట్

### పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్..

#### తగ్గిన బంగారం ధరలు..



హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రా. 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రా. 24 క్యారెట్ల బం గారం ధర 99,600 రూపా యల దగ్గర..10గ్రా.18 క్యా రెట్ల బంగారం ధర 74,700 దగ్గర ట్రేడ్ అయింది.

బంగారం భారత దేశ సంస్కృతిలో ఓభాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్ద పీట ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నా యి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు నేడు తగ్గాయి.

భాగ్యనగరంలో బంగారం ధరలు ఇలా హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రా. 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రా. 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రా. 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రా. బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రా. 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రా. 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రా. 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఇన్ఫోసిస్‌కు ఊరట..

## రూ.32 వేల కోట్ల జీఎస్‌టీ నోటీసు నుంచి క్లీన్ చిట్

**దేశీయ రెండో అతిపెద్ద ఐటీ సేవల సంస్థ ఇన్ఫోసిస్ కు భారీ ఊరట లభించింది. రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసుకు సంబంధించి డైరెక్టర్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ నుంచి క్లీన్ చిట్ వచ్చింది. ఈ విషయాన్ని ఇన్ఫోసిస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. 2018-19 నుంచి 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ప్రీ-షో కాజ్ నోటీసు ప్రొసీడింగ్స్‌ను మూసివేస్తున్నట్లు డీజీజీఐ నుంచి తమకు సమాచారం అందినట్లు పేర్కొంది.**




బంగారు రుణాలపై ఆర్‌బీఐ కొత్త మార్గదర్శకాలు విడుదల 2017 నుంచి 2022 మధ్య ఇన్ఫోసిస్ విదేశీ శాఖల్లో జరిగిన వ్యయాలకు సంబంధించి రూ.32,403 కోట్ల జీఎస్‌టీ నోటీసు 2024 జులైలో ఇన్ఫోసిస్ అందుకుంది. ఈ ప్రీ-షోకాజ్ నోటీసును కర్ణాటక రాష్ట్ర జీఎస్‌టీ అధికారులు జారీ చేశారు. విదేశీ శాఖల నుంచి దిగుమతి చేసుకున్న సేవలపై రివర్స్ ఛార్జ్ మెకానిజం కింద ఈ నోటీసు పంపారు. ఈ మొత్తం 2025 జూన్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ ఆదాయంలో 85 శాతానికి సమానం. డీజీజీఐ జారీ చేసిన నోటీసులపై ఇన్ఫోసిస్ అప్పట్లోనే స్పందించింది. గతంలో తమపై ఉన్న అన్ని జీఎస్‌టీ బాకీలను చెల్లించామని, కేంద్ర, రాష్ట్ర నిబంధనలను పూర్తిగా పాటిస్తున్నట్లు తెలిపింది. తాజాగా ఈ నోటీసుకు సంబంధించి ప్రొసీడింగ్స్‌ను మూసివేసినట్లు డీజీజీఐ వెల్లడించడంతో ఆ మేర ఇన్ఫోసిస్‌కు ఊరట లభించింది.

# చరిత్రలోనే అతిపెద్ద విరాళం..

## రూ.151 కోట్లు ఇచ్చిన ముఖేష్ అంబానీ..!

భారతదేశం, ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ICT)కి రూ.151 కోట్లు విరాళంగా ఇచ్చారు. ఇది చరిత్రలో ఇది అతిపెద్ద విరాళం. దేశంలోని అత్యంత విలువైన కంపెనీ రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ ఈ సంస్థ నుండి చదువుకున్నారు. ICTని గతంలో యూనివర్సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ UDCTఅని పిలిచేవారు. దీనిని 1933లో బొంబాయి విశ్వవిద్యాలయం స్థాపించింది. 2008లో దీనికి ఐసీటీ అని పేరు మార్చారు. డీమ్డ్ యూనివర్సిటీ హోదా ఇచ్చారు. అనితా పాటిల్ రాసిన 'ది డివైన్ సైంటిస్ట్' పుస్తకం ఆవిష్కరణ సందర్భంగా అంబానీ ICTకి ఈ విరాళాన్ని ప్రకటించారు.



ఈ పుస్తకం పద్మ విభూషణ్ ప్రొఫెసర్ మన్ మోహన్ శర్మ జీవితం ఆధారంగా రూపొందించారు. చాలా మంది ఆయనను భారతీయ కెమికల్ ఇంజనీరింగ్‌లో గొప్ప గురువుగా భావిస్తారు. గురు దక్షిణ గురించి మాట్లాడుతూ.. శర్మ అభ్యర్థన మేరకు అంబానీ ఐసీటీకి రూ.151 కోట్లు విరాళంగా ఇస్తానని ప్రకటించారు. వారు మాకు ఏదైనా చెప్పినప్పుడు, మేము వింటామని అన్నారు. ముఖేష్ మీరు ఐసీటీ కోసం పెద్దగా ఏదైనా చేయాలి అని, అది ప్రొఫెసర్ శర్మ కోసం అని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను అని అంబానీ అన్నారు. UDCTక్యాంపస్‌ను సందర్శించడం ఎల్లప్పుడూ ఒక పవిత్ర ఆలయాన్ని సందర్శించినట్లు అనిపిస్తుందని అంబానీ అన్నారు. ప్రొఫెసర్ శర్మ, నేను మిమ్మల్ని నా అత్యంత గౌరవనీయమైన గురువుగా, నా మార్గదర్శిగా, ప్రేరణకు మూలంగా భావిస్తాను.. శర్మ లాంటి గొప్ప వ్యక్తి జీవితాన్ని రాయడం చాలా కష్టమైన పని అని పాటిల్‌ను కూడా ప్రశంసించారు అంబానీ. తాను IIT - బొంబాయి కంటే UDCTని ఎంచుకున్నాను అని అంబానీ గుర్తు చేసుకున్నారు.

## మెడికల్ కళాశాలకు
# పార్ధీవదేహం అందజేత





.సుల్తానాబాద్,జూన్ 07(నినాదం న్యూస్ ): తాను మృతి చెందిన తన దేహాన్ని పలువురికి ఉ పయోగపడేవిధంగా మలచాలనేసంకల్పంతో మృ త్యువాత పడిన అనంతరం తన దేహాన్ని కుటుం బ సభ్యులసహకారంతో మెడికల్ కళాశాలకు అం దించాలన్న సంకల్పాన్ని వారి కుటుంబ సభ్యులు నెరవేర్చారు. పలువురు మెడికల్ విద్యార్థులు త న దేహంతో వైద్య వృత్తిలో రాణిస్తారని సంకల్పిం చిన వారి కోరికను కుటుంబ సభ్యులు నెరవేర్చా రు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన కీ.శే. పెగడ లక్ష్మి నారాయణ శుక్రవారం రాత్రి స మయంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆ శయం మేరకు,కుటుంబసభ్యులు సదాశయ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో ,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీం నగర్ వారికి శరీర దానం చేశారు.సదాశయ ఫౌం డేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మా చారిని సంప్రదించగా,ప్రతిమ మెడికల్ కాలేజీ క రీంనగర్ వారి సహకారంతో దేహాన్ని వారికి అం దించారు.మరణించి కూడా వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతున్న శరీరదాత లక్ష్మి నారాయణకి నివాళులు అర్పి స్తూ సహకరించిన కుటుంబ సభ్యులు పెగడ రాజమౌళి, రమేష్, అయిలయ్య, పరుష రాములు, చందు, శ్రీనివాస్, ఆంజనేయులు, కిషన్,సూర్యం లకు ప్ర తిమ మెడికల్ కాలేజీ అనాటమీ హెడ్, వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ కిషన్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జా తీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్య దర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మా చారి, గౌరవ అధ్యక్షులు సానా రామ కృష్ణా రెడ్డి ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు అభినందనలు తెలిపారు.

# ప్రతి పేద కుటుంబంలో సంతోషం చూడడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్
- 194 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
- ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యంతో పాటు అనేక సరుకులు




.గోదావరిఖని జూన్ 07 (నినాదం న్యూస్): రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ చొరవతో, పాలకుల నిబద్ధతను ప్రతిబింబిస్తూ, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా సాగుతున్న సంక్షేమ పథకాల అమలులో మరో మెరుగైన అధ్యాయంగా ఈ రోజు (శుక్రవారం) ఒక ముఖ్యమైన కార్యక్రమం నిర్వహించబడింది. ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, అంతర్గాం మండలానికి చెందిన మొత్తం 194 మంది లబ్ధిదారులకు తెల్ల రేషన్ కార్డులు (అంటే, పేదలకు ఆహార భద్రత కల్పించే కార్డులు) పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన శాసనసభ్యులు శ్రీ ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గారు, కార్డులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఆయనతో పాటు ఎమ్మార్వో శ్రీ రవీందర్ ఈ కార్యక్రమాన్ని తన పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించారు.వారు మాట్లాడుతూ ఈ తెల్ల రేషన్ కార్డుల పంపిణీ ప్రధాన ఉద్దేశ్యం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మద్దతుగా నిలిచి వారికి తక్కువ ధరలకు ఆహారధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందుబాటులో ఉండేలా చూడడం. ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులు వివిధ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల నుండి ప్రయోజనాలు పొందగలుగుతారని అన్నారు.అన్నపూర్ణ పథకం అన్నమాత్ర పథకం ప్రధాన్ మంత్రి ఉజ్వాలా యోజన', తదితర పథకాల పరిధిలో ప్రత్యేకంగా అర్హత విద్య, ఆరోగ్య రంగాలలో స్కాలర్‌షిప్‌లు, ఆరోగ్య బీమా స్కీమ్‌లు (ఆరోగ్యశ్రీ వంటి స్కీమ్‌లు)ఈ సందర్భంగా శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "ఇది ప్రభుత్వ సంక్షేమానికి ప్రతిబింబం మాత్రమే కాదు, మన అభివృద్ధి దిశలో చేస్తున్న కృషికి నిదర్శనం. ప్రతీ ఒక్క పేద కుటుంబం తినడానికి తిండి, విద్యకు అవకాశాలు, ఆరోగ్య సేవలు అందుకోవడం మా లక్ష్యం," అని చెప్పారు. అలాగే, "ఇది కేవలం మొదటి దశ మాత్రమే. వచ్చే నెలల్లో మిగిలిన అర్హులందరికీ కార్డులు మంజూరవుతాయి," అని హామీ ఇచ్చారు.ఎమ్మార్వో శ్రీ రవీందర్ మాట్లాడుతూ, "ఈ పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియను పూర్తిగా డిజిటల్ ఫార్మాట్‌లో నిర్వహించాం. ప్రజలకు వేధింపులు లేకుండా, అవినీతి రహితంగా పంపిణీ చేయడం మా ముఖ్య ఉద్దేశ్యం, అని తెలిపారు. కార్యక్రమంలో లబ్ధిదారులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ గారికి తమ కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి హాజరై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, వలంటీర్లు, రేషన్ డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రజల కడుపులో అన్నంగా మార్చే దిశగా ముందడుగు వేసిందని అభిప్రాయపడుతున్నాం. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నది.

# డయాబెటిస్ కంట్రోల్‌కి కాకరకాయ రసం

ఎప్పుడు తాగాలో తెలుసా..

*.రోజూ కాకరకాయ రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయని నిపుణులు అంటున్నారు. అయితే, దీన్ని ఎప్పుడు తీసుకోవాలో తెలుసుకుందాం.. మారుతున్న జీవనశైలి కారణంగా, చాలా మంది ఈ రోజుల్లో డయాబెటిస్ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యతో బాధపడేవారు చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచే ఆహారాన్ని తీసుకోవాలి. అయితే, చాలా మందికి తాము ఏమి తినాలి? ఏమి తినకూడదు? అనే విషయాలు తెలియదు. అయితే, డయాబెటిస్ ఉన్నవారు కాకరకాయ రసం తాగొచ్చా? దీని వల్ల ఎలాంటి ప్రయోజనం ఉంటుంది? దానిని ఎప్పుడు తీసుకోవాలి? అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..*



.కాకరకాయ రసం తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయి నియంత్రణలో ఉంటుందని నిపుణులు అంటున్నారు. వాస్తవానికి, కాకరకాయలో పొటాషియం, ఐరన్, జింక్, ఫైబర్, ఫోలేట్, విటమిన్ సి, విటమిన్ ఎ వంటి పోషకాలు ఉంటాయి. దీనిని సరైన పరిమాణంలో తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే కాకరకాయ రసంలో ఉండే పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి.

**.కాకరకాయ రసం ఎప్పుడు తాగడం వల్ల ప్రయోజనం ఉంటుంది?**

పోషకాహార నిపుణులు రోజూ కాకరకాయ రసం తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయని, జీవక్రియ పెరుగుతుందని అంటున్నారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చర్మానికి కూడా మంచిదని భావిస్తారు. ఉదయం ఖాళీ కడుపుతో కాకరకాయ రసం తాగడం ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఇది కాకరకాయలో ఉన్న పోషకాలను శరీరం సరిగ్గా గ్రహించడానికి సహాయపడుతుంది.

.రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడానికి సమతుల్య ఆహారం అవసరం. వేయించిన కాకరకాయ తినడం వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదని, డయాబెటిస్ రోగులు తాజా కాకరకాయ రసం తాగాలని నిపుణులు అంటున్నారు. కాకరకాయను వేయించడం వల్ల దానిలోని అన్ని పోషకాలు తొలగిపోతాయి. అందువల్ల, వీలైనంత వరకు వేయించిన కాకరకాయను తినకుండా తాజా కాకరకాయ రసం తీసుకుంటే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్



.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 7(నినాదం న్యూస్): త్యాగానికి ప్రతీక ఐన బక్రీద్ పండుగను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించారు. ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ప్రార్థనల అనంతరం ఒకరునొకరు ఆలింగనం చేసుకున్నారు.మంచిర్యాల బస్ స్టాండ్ ఎదురుగా,క్వారీ రోడ్ ఈద్గా (అండలమ్మ కాలనీ) లోని మసీదులలో మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్ రావు ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట రాజయ్య, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

# మెదడు వాపు లక్షణాలు

.మెదడు నరాలలో వాపును మెదడువాపు అంటారు. సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ ద్వారా మెదడులో వాపు లేదా మంట ఏర్పడుతుంది. అయితే, మెదడు వాపు ఉన్నప్పుడు శరీరం ఈ 6 సంకేతాలను ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు.మెదడు వాపు ఉన్నప్పుడు.. శరీరం ఈ 6 సంకేతాలను ఇస్తుంది..అలసటగా, తల తిరుగుతున్నట్లు అనిపిస్తుందా లేదా జ్ఞాపకశక్తి సరిగా లేదని అనిపిస్తుందా? ఈ లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి. ఇది మెదడు నరాలలో వాపుకు సంకేతం కావచ్చు. మెదడు నరాలలో వాపును మెదడువాపు అంటారు. సాధారణంగా వైరల్ ఇన్ఫెక్షన్ ద్వారా మెదడులో వాపు లేదా మంట ఏర్పడుతుంది. అయితే, మెదడు వాపు ఉన్నప్పుడు శరీరం ఈ 6 సంకేతాలను ఇస్తుందని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తరచుగా తలతిరుగుతూ ఉండటం:**
నడుస్తున్నప్పుడు అకస్మాత్తుగా తడబడటం సాధారణ బలహీనత కాదు. ఇది మెదడు నరాలలో వాపుకు సంకేతం కావచ్చు.

**నిరంతర అలసట, నీరసం:**
ప్రతిరోజూ తగినంత నిద్రపోయిన తర్వాత కూడా ఎక్కువగా అలసిపోవడం, నీరసంగా అనిపించడం లాగా ఉంటే నిర్లక్ష్యంగా ఉండకండి. మీ మెదడులోని నరాలలో వాపు ఉండవచ్చు. మీరు పదే పదే కొన్ని విషయాలను గుర్తుంచుకోలేకపోతే, జ్ఞాపకశక్తి బలహీనతగా ఉందని అనిపిస్తే మీరు వైద్యుడిని సంప్రదించడం మంచిది.


**మానసిక స్థితిలో మార్పులు, చిరాకు:**
ఉన్నట్టుండి కోపం , చిరాకుగా అనిపించే లక్షణాలను నిర్లక్ష్యం చేయకండి. మెదడు వాపు మీ మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని అర్థం.

**తలలో బరువుగా ఉండటం:**
మీకు ప్రతి రోజు ఉదయం తలలో బరువుగా అనిపిస్తే అది మైగ్రేన్ లేదా సైనస్ కావచ్చు.

**మూర్ఛలు:**
శరీరంలో వణుకు లేదా అకస్మాత్తుగా నల్లబడటం లక్షణాలు కనిపిస్తే వైద్యుడిని సంప్రదించండి.

# మీకు పైల్స్ ఉంటే పొరపాటున వీటిని తినకండి

.పైల్స్ లేదా మూలవ్యాధి చాలా మందిని ఇబ్బంది పెట్టే ఒక సాధారణ సమస్య. ఈ వ్యాధితో బాధపడేవారికి మలద్వారం చుట్టూ వాపు, నొప్పి ఎక్కువగా ఉంటుంది. పైల్స్ వచ్చినప్పుడు మలవిసర్జన సమయంలో నొప్పి, దురద, రక్తస్రావం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమస్యతో బాధపడేవారు తమ ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఎందుకంటే, కొన్ని ఆహారాలు మలబద్ధకాన్ని పెంచుతాయి. పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి.ఈ వ్యాధి ప్రధానంగా ఆహారపు అలవాట్ల వల్ల వస్తుంది. మలబద్ధకం వల్ల మలవిసర్జన చేయడంలో ఇబ్బంది కలుగుతుంది. ఎక్కువ శక్తిని ఉపయోగించాల్సి వస్తుంది. దీనివల్ల మూలధనం మరింత ఉబ్బి నొప్పి పెరుగుతుంది. అందువల్ల, మూలధనంతో బాధపడేవారు కొన్ని రకాల ఆహారాలకు దూరంగా ఉండటం చాలా ముఖ్యం.పైల్స్ రోగులు ఫైబర్, నీరు, సహజ లూబ్రికేషన్ ఉన్న ఆహార పదార్థాలను తినాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇది మలాన్ని మృదువుగా చేస్తుంది. నొప్పిని తగ్గిస్తుంది. పైల్స్ రోగులు ఏమి తినాలో? ఏమి తినకూడదో తెలుసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వారు ఏ ఆహారాలకు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం...



**.స్పైసీ ఫుడ్**
పైల్స్ ఉన్న వారు స్పైసీ ఫుడ్ నివారించాలి. ఎందుకంటే ఇవి పైల్స్ లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తాయి. స్పైసీ ఫుడ్ జీర్ణవ్యవస్థను చికాకుపెడుతుంది. ఇది పైల్స్ వాపును పెంచుతుంది. నొప్పి, దురదను పెంచుతుంది.

.ప్రాసెస్డ్ ఫుడ్జంక్ ఫుడ్ పిజ్జా, బర్గర్లు, చిప్స్, శుద్ధి చేసిన పిండి వంటి తక్కువ ఫైబర్ ఆహారాలు మలబద్ధకానికి కారణమవుతాయి. ఇవి మలాన్ని కఠినతరం చేస్తాయి. మల విసర్జనను కష్టతరం చేస్తాయి.

**.అధిక ఉప్పు ఉన్న ఆహార పదార్థాలు**
పైల్స్ రోగులు ఎక్కువ ఉప్పు తినకూడదు. ఎందుకంటే ఉప్పు నీటిని పీల్చుకుని మలం గట్టిపడేలా చేస్తుంది. ఉప్పు, చక్కెర, డబ్బా ఆహారాలు పైల్స్ రోగుల ఆరోగ్యానికి హానికరం. అవి మలబద్ధకం సమస్యను పెంచుతాయి.

**.మాంసం, అధిక ప్రోటీన్**
మాంసం, అధిక ప్రోటీన్ ఆహార పదార్థాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. దీనివల్ల మలబద్ధకం వస్తుంది. ఇది పైల్స్ రోగులకు మంచిది కాదు.

**.అరటి, జామ** కొన్ని పండ్లలో టానిన్ లేదా గట్టి ఫైబర్ ఉంటుంది. ఇవి మలబద్ధకాన్ని పెంచుతాయి. ఇవి మలాన్ని గట్టిగా చేస్తాయి.

## ఆయుర్వేదం ప్రకారం వీటిని
# పొరపాటున కలిపి తినకూడదు

.ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు.. మనం చాలా సార్లు రుచి కోసం కొన్ని ఆహారాలను కలిపి తింటాము. అయితే, అవి శరీరంపై చెడు ప్రభావాన్ని చూపుతాయి. నెమ్మదిగా శరీరానికి హాని కలిగిస్తాయి. కాబట్టి, ఏయే ఆహారాలను కలిపి తినకూడదో.. ఎందుకు తినకూడదో ఇప్పుడు తెలుసుకుందాం.. ఆయుర్వేదం ప్రకారం, వీటిని పొరపాటున కూడా కలిపి తినకూడదు..ఆయుర్వేద నిపుణుల ప్రకారం, కొన్ని ఆహారాలను కలిపి తినకూడదు. ఎందుకంటే అవి శరీరంలో విషపదార్థాలుగా ఉత్పత్తి అవుతాయి. ఇది జీర్ణ ప్రక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అంతేకాకుండా అనేక వ్యాధులకు కూడా కారణమవుతుంది. కాబట్టి, పొరపాటున కూడా వీటిని కలిపి తినకూడదని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా ఆరోగ్యంపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని చెబుతున్నారు.





**.పాలు - ఉప్పు**
పాలు చల్లగా, తీపిగా ఉంటాయి. ఉప్పు వేడిగా ఉంటుంది. కాబట్టి వాటిని కలిపి తినకూడదు. వాటిని కలిపి తినడం వల్ల చర్మంపై చెడు ప్రభావం ఉంటుంది. ఇది అలెర్జీలు, చర్మ వ్యాధులు వంటి సమస్యలను కలిగిస్తుంది.

**పాలు - చేపలు**
.ఆయుర్వేదం ప్రకారం, ఎట్టిపరిస్థితిలోనూ పాలు, చేపలు కలిపి తినకూడదు. ఇవి రెండూ వేర్వేరు స్వభావాలను కలిగి ఉంటాయి. ఉదాహరణకు, చేపలు వేడిగా ఉంటాయి. పాలు చల్లగా ఉంటాయి. అటువంటి పరిస్థితిలో వాటిని కలిపి తీసుకోవడం వల్ల శరీరంలో విషం ఏర్పడుతుంది. ఇది చర్మ వ్యాధులు, అలెర్జీలు, తామరకు కూడా కారణమవుతుంది.

**పండ్లు - పాలు**
.ఆయుర్వేదం ప్రకారం.. పండ్లు, పాలు కలిపి తినకూడదు. ముఖ్యంగా పుల్లని పండ్లను అస్సలు తినకూడదు. జీర్ణక్రియలో సమస్యలను కలిగిస్తాయి. ఇది గ్యాస్, అజీర్ణం, ఆమ్లత్వం వంటి సమస్యలను కలిగిస్తుంది.

**గోరువెచ్చని నీరు తేనె:**
తరచుగా కొంతమంది కడుపు నొప్పిని తగ్గించడానికి గోరువెచ్చని నీటిలో తేనె కలిపి తాగుతారు. అయితే, ఇలా తీసుకోవడం మంచిది కాదు. ఆయుర్వేదంలో గోరువెచ్చని నీరు/టీ/పాలతో తేనె తీసుకోవడం నిషేధం. తేనెను ఎప్పుడూ వేడి చేయకూడదు. వేడి చేసినప్పుడు అది విషంలా మారుతుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది.

**తేనె - నెయ్యి**
తేనెను నెయ్యితో కూడా తినకూడదు. నెయ్యి తేనెను సమాన పరిమాణంలో కలిపి తీసుకుంటే, అది శరీరానికి విషపూరితం కావచ్చు. ఇది శరీరంలో టాక్సిన్ ఏర్పడటానికి, అసమతుల్యతకు దారితీస్తుంది. కాబట్టి, వీటిని కలిపి తీసుకోకండి.

# విటమిన్ ఈ లోపం ఎందుకు వస్తుంది?

*.మన శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాల్లో విటమిన్ ఈ ఒకటి. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాల పరిరక్షణ, చర్మ ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, రోగనిరోధక శక్తి మెరుగుపరచడంలో విటమిన్ ఈ కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీర కండరాలు మరియు నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా సహాయపడుతుంది. విటమిన్ ఇ సహజంగా అనేక ఆహార పదార్థాలలో కనిపిస్తుంది. అయినా ఈ విటమిన్ కొరత వల్ల ఎక్కువమందిలో కనిపిస్తుంది. దీని వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని గుర్తించేందుకు ముఖ్య సంకేతాలు ఇవే..విటమిన్ ఈ లోపానికి అనేక కారణాలు ఉన్నాయి. విటమిన్ ఈ అధికంగా ఉండే ఆహారాలను తీసుకోకపోవడం అత్యంత సాధారణ కారణం. దీనితో పాటు దీర్ఘకాలిక ప్యాంక్రియాటైటిస్, సిస్టిక్ ఫైబ్రోసిస్,సెలియాక్ వ్యాధి వంటి కొన్ని వ్యాధులు విటమిన్ ఈ ని గ్రహించే శరీర సామర్థ్యాన్ని ప్రభావితం చేస్తాయి. శిశువులలో ఈ లోపం అకాల పుట్టుక వల్ల సంభవించవచ్చు. కొన్ని సందర్భాల్లో చాలా తక్కువ కొవ్వు ఉండే ఆహారం కూడా ఈ లోపానికి కారణమవుతుంది, ఎందుకంటే విటమిన్ ఈ కొవ్వులో కరుగుతుంది. తగినంత కొవ్వు ఉన్నప్పుడు మాత్రమే శరీరంలో సరిగ్గా పనిచేస్తుంది.*

**.విటమిన్ ఈ లోపం లక్షణాలు ఏమిటి?**
విటమిన్ ఇ లోపం లక్షణాలు ఒకేసారి బయటపడవు. క్రమక్రమంగా శరీరం సాధారణ పనితీరును తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఈ లోపం ముఖ్యంగా కండరాలు, నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీని లక్షణాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.




- శరీర కండరాలలో బలం లేకపోవడం వల్ల కండరాల బలహీనత ఉండవచ్చు.
- ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడం లేదా శక్తి తక్కువగా ఉండటం.
- నడుస్తున్నప్పుడు లేదా నిలబడి ఉన్నప్పుడు అస్థిరంగా అనిపించడం.
- అస్పష్టమైన దృష్టి లేదా బలహీనమైన దృష్టి. చర్మం పొడిగా, నిర్జీవంగా మారడం. త్వరగా వృద్ధాప్య లక్షణాలు కనిపించడం.
- శరీరం సులభంగా ఇన్ఫెక్షన్లకు లోనవుతుంది. రోగనిరోధకశక్తి తగ్గడమే ఇందుకు కారణం.
- శారీరక, మానసిక అభివృద్ధి ప్రభావితం కావచ్చు. ముఖ్యంగా పిల్లలలో పెరుగుదల మందగిస్తుంది.

**.విటమిన్ ఈ సహజ వనరులు**
బాదం, వాల్‌నట్, డ్రై ఫ్రూట్స్, విత్తనాలు,సన్‌ఫ్లవర్ ఆయిల్, ఆలివ్ ఆయిల్



**అవకాడో :**
పాలకూర, ముల్లంగి ఆకులు, ఇతర ఆకుకూరలు గుడ్లు, పిండిపదార్థాలు

**విటమిన్ ఇ లోపం రాకూడదంటే?**
తక్కువ కొవ్వు ఉన్న ఆహారాన్ని నివారించండి. ముఖ్యంగా మీకు ఏదైనా జీర్ణ వ్యాధి ఉంటే ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి. మీ వైద్యుడు సూచించిన విధంగా సప్లిమెంట్లను తీసుకోండి. పిల్లలు, వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఎందుకంటే వారే ఈ విటమిన్ లోపానికి ఎక్కువగా గురవుతారు.

నినాదం
ఆదివారం, తెలంగాణ
08 జూన్ 2025
www.ninadam.co.in

# త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ

**• మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి జూన్ 7 (నినాదం న్యూస్):** త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గా వద్ద ముస్లింలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ముస్లింలను కలుసుకొని, రాష్ట్ర, జిల్లా తరుపున ముస్లిం ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్, రంజాన్ పండుగలను ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున జరుపుకొంటారని , ఈ రెండు పండుగలు త్యాగాలకు ప్రతీకగా నిర్వహించుకోవడం మనం చూస్తున్నామని అన్నారు. బక్రీద్ సందర్భంగా అందరూ బాగుండాలని ఆయన అల్లాను ప్రార్థించారు. దేశంలోని పరిణామాలను గమనిస్తూ మతసామరస్యం పాటిస్తూ సెక్యులర్ భావాన్ని కాపాడుకుంటూ రాష్ట్ర ,జిల్లా ప్రజలు ముందుకు వెళ్లాలన్నారు. ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికై మొదటినుండి కృషి చేస్తున్నామని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ ను కొట్లాడి కల్పించడం జరిగిందని, ఇప్పటికీ అది కొనసాగుతున్నదని అన్నారు. పేద ముస్లిం మైనారిటీ ప్రజల అభివృద్ధికి ఉపాధి, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామని, వారి సొంత కాళ్లపై వారు నిలబడే విధంగా చిన్న చిన్న వ్యాపారాలు నిర్వహించుకోవడంతో పాటు, వ్యాపార రంగంలో రాణించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, అంతేకాక పేద ముస్లింలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టామని, ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని , మునుగోడు రోడ్‌లో ఉన్న ఈద్గాను దశల వారీగా, అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రతి పేదవాడికి అండగా నిలుస్తామని ఆయన తెలిపారు.

నల్గొండ పట్టణంలో 34 కోట్ల రూపాయలతో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని నిర్మిస్తున్నామని, త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా దీనిని ప్రారంభించుకోబోతున్నామని, ఈ కేంద్రం ద్వారా మహిళలు టైలరింగ్ తో పాటు, ఎంబ్రాయిడరీ తదితర అన్ని రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, మహిళలు, పేద వారు సొంతంగా అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామని అన్నారు .జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ హరిబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ముస్లిం మత పెద్ద హాఫీసుద్దీన్, తదితరులు ఉన్నారు.

# ఉపాధిహామీ నిధులతో నిర్మించిన రోడ్డు ప్రారంభం

**• సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం**
**• కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్, జూన్ 7(నినాదం న్యూస్):** కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ 'కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగు తున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతు న్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా సిఆర్ఐఎఫ్ నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం. కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగ ంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్ జగిత్యాల రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నా మని పేర్కొన్నారు. ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచక పాలన


**• రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో గోశాల ఏర్పాటుచేస్తే, జీవనోపాధిని కోల్పోతారు**
**• కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డ సబితా ఇంద్రారెడ్డి**



**చేవెళ్ల, జూన్ 07 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ రాచక పాలన కొనసాగుతుందని మాజీ మంత్రివర్యులు మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మండిపడ్డారు. శనివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్ మున్సిపాలిటీ లో ఎనికెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని 99.14 ఎకరాల సాగు భూములను ప్రభుత్వం గోశాల ఏర్పాటు చేయడం ద్వారా, భూమిని సాగు కోల్పోతున్న పేద రైతులకు మద్దతు మాజీ మంత్రివర్యులు, మహేశ్వరం శాసనసభ్యులు సబిత ఇంద్ర రెడ్డి స్థానిక నాయకులతో కలిసి, భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పించారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తుందని, గత 17 నెలలుగా రాష్ట్రంలోనే వివిధ నియోజకవర్గంలో ముఖ్యముగా మహేశ్వరం లోని కందుకూరు ఘటన, కొడంగల్ లోని లగచర్ల, నిన్న గద్వాల్, నేడు ఎనికెపల్లి వరుస ఘటనలు బాధిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.. భూమిని కోల్పోతున్న రైతులుకు మద్దతుగా స్థానిక అధికారులకు ఫోన్ చేసి వివరణ కోరగా వారు ప్రభుత్వ భూమి అని అధికారులు తెలిపారు. రైతులు సాగు చేసుకుంటున్న భూమి 1998 వరకు ఆ భూమి వాళ్ల పేరు మీద ఉన్నది, వాళ్ళు సిస్తులు కట్టి అట్టి భూమిని వ్యవసాయంగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు, ఆ భూమి వాళ్ళ అధీనంలో ఉన్నది వాళ్ళకి హక్కులు ఉన్నాయి కదా 70 ఏళ్ల నుంచి వాళ్ళు సాగు చేసుకున్నారు కాబట్టి వాళ్ళకి ఆ భూమి హక్కు ఉన్నది అని తెలిపారు.. 1998లో అప్పటి ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు ల్యాండ్ ఫోలింగ్ విషయంలో గవర్నమెంట్ అని కాలంలో వచ్చిందని తెలిపారు,..రైతులకు ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఈ విధంగా భూములు లాక్కోవటం అన్యాయమని అధికారులకు నిలదీశారు.ఈ ప్రభుత్వం నిజంగా భూమిని పులింగ్ చేయాలంటే ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చట్టప్రకారం చేయాలని తీసుకోవాలని అన్నారు., మొయినాబాదులో వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది దాంట్లో ఏర్పాటు చేయండి అని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్చార్జి మంత్రి గారితో మాట్లాడుతాను,.. అని తెలియజేస్తూ, మనకు చివరిగా న్యాయపోరాటం ఉంది కాబట్టి న్యాయపోరాటం చేద్దామని అన్నారు. ఏ నాయకుడైనా పిలిచి సమోసాలు నీళ్లు చాయి ఇచ్చి సల్లగా చేస్తే చల్ల కావద్దు గట్టిగా ఉండండి మీకు అండగా మేమున్నాము మా బిఆర్ఎస్ స్థానిక నాయకులు మీకు అందుబాటులో ఉంటారు అని వాళ్ళకి భరోసా కల్పించారు..ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంపల్లి అనంత్ రెడ్డి నరసింహారెడ్డి , మండల అధ్యక్షులు దారెడ్డి వెంకటరెడ్డి , నరోత్తం రెడ్డి మొర శ్రీనివాస్, శ్రీహరి యాదవ్, బసవపురం అంజయ్య గౌడ్, సత్తిరెడ్డి, సిహెచ్ సత్తయ్య, మాణిక్ రెడ్డి, చిటిగిద్ద కృష్ణారెడ్డి, దేశముల ఆంజనేయులు, సునీల్, రాఘవరెడ్డి, అరవింద్, మదికొండ రవి యాదవ్, రామ్ రెడ్డి, దర్గా రాజు, సంఘం రాజు, నరసింహ గౌడ్, సురేందర్ గౌడ్, సుధాకర్, సుధాకర్ యాదవ్, పూసల పరమేష్, షాబాద్ ప్రవీణ్ కుమార్, భాస్కర్, శ్రీనివాస్, కుమ్మరి రాము, గడ్డం వెంకట్ రెడ్డి, ప్రమీల, మంజుల, తిరుపతి రెడ్డి నువ్వు బాధితులు రైతులు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# అక్కడ టాటు తొలగించిన సమంత



స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగానూ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకుంది సామ్.. ఇప్పుడు నిర్మాతగా మారింది. ఇటీవలే శుభం అనే సినిమా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సిటాడెల్ అనే సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సామ్ గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది. ఈ సిరీస్ తో హిందీ ఆడియన్స్ కు దగ్గరయిన సామ్ ఇప్పుడు. సిటాడెల్ సిరీస్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలోఅదరగొడుతోంది. నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్‌లో ఉంది ఈ సిరీస్. త్వరలోనే సమంత హీరోయిన్ గా ను బిజీ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంతకు సంబందించిన ఓ వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోలో సమంత మెడ పై టాటూ కనిపించకపోవడంతో నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత టాటూ కనిపించకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమంత టాటూ తొలగించిందని కొంతమంది. లేదు మేకప్ తో కవర్ చేసిందని మరికొంతమంది అంటున్నారు.

# కోలీవుడ్‌లో నెంబర్ వన్‌గా మమిత బైజు



కొత్త సినిమాల టాపిక్ వచ్చిన ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమాతో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతం విజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్స్ట్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది. నెక్స్ట్ సూర్య సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మమిత. పళని మురుగన్ ఆలయాన్ని దర్శించి పనులు మొదలుపెట్టేసింది టీమ్. సూర్య పక్కన ప్రేమలు బ్యూటీని ఎప్పుడెప్పుడు చూస్తామా అని వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. వీటన్నిటికీ తోడు ధనుష్‌తోనూ త్వరలో మమిత జోడీ కట్టనున్నారనే టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఇప్పుడు వినిపిస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ థియేటర్లకు వచ్చి సక్సెస్ అయితే, నెక్స్ట్ నెంబర్ వన్ హీరోయిన్ రేసుకి మమిత టఫ్ పోటీ ఇవ్వడానికి రెడీగా ఉన్నట్టే మరి.

# టాలీవుడ్ కష్టాలకు.. ప్రత్యేక కమిటీ



తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నెలకొన్న సమస్యలకు సంబంధించి టాలీవుడ్ ఇటీవల తరచుగా వార్తల్లో నిలుస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సమస్యలను పరిష్కారించడానికి 30 మంది సభ్యులతో కూడిన ఓ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తాజాగా ప్రకటించింది. ఈ కమిటీలో నిర్మాతలతో పాటు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్ల రంగాల నుంచి సభ్యులున్నారు. ఈ కమిటీకి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్ ఛైర్మన్‌గా వ్యవహరించనుండగా, ఛాంబర్ సెక్రటరీ దామోదర ప్రసాద్ కన్వీనర్‌గా ఉండనున్నట్లు తెలిపారు. నిర్మాతల విభాగం తరపున దామోదర ప్రసాద్, దిల్ రాజు, ప్రసన్నకుమార్, సి.కల్యాణ్, రవికిషోర్, రవి శంకర్, నాగవంశీ, దానయ్య, స్వప్నదత్, సుప్రియ. సభ్యులు ఉండనున్నారు. గత నెల మే 30న విశాఖపట్నంలో జరిగిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఈ కమిటీ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు ఫిల్మ్ ఛాంబర్ ప్రకటించింది. ఈ కమిటీ ఇండస్ట్రీలో ప్రస్తుతం ఉన్న సమస్యలపై చర్చించి త్వరలోనే పరిష్కార మార్గాలను చూపనున్నట్లు తెలుస్తుంది.

# విదేశాల్లో గాయనికి చేదు అనుభవం



విదేశీ పర్యటనలో ఉన్న ప్రముఖ భారతీయ గాయనికి షాకింగ్ అనుభవం ఎదురైంది. ఆమె కారుపై దుండగులు దాడి చేశారు. అద్దాలను ధ్వంసం చేసి అందులోని విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఈ విషయాన్ని ఆ గాయని స్వయంగా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. పంజాబ్‌కు చెందిన ప్రముఖ సింగర్ సునందా శర్మ.. లండన్ వెళ్లారు. అక్కడ పార్కింగ్ స్థలంలో ఆమె ఖరీదైన జాగ్వార్ కారుపై దుండగులు దాడి చేశారు. అద్దాలు ధ్వంసం చేసి అందులోని ఖరీదైన హ్యాండ్ బ్యాగ్‌లు, సూట్ కేస్ దోచుకెళ్లారు. పని ముగించుకొని కారు వద్దకు వచ్చిన సునంద అక్కడ పరిస్థితి చూసి ఒక్కసారిగా షాకైంది. ఈ మేరకు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేసింది. తాను కష్టపడి సంపాదించిన సొమ్ముతో ఇష్టపడి కొనుక్కున్న రెండు లూయిస్ విట్టన్ బ్యాగులు, ఒక సూట్‌కేస్, మరో హ్యాండ్ బ్యాగ్‌ను దుండగులు దోచుకెళ్లినట్లు తెలిపింది. 'అవి నాకు ఎంతో ఇష్టమైనవి.. అన్నీ పోయాయి' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. కాగా, సునంద.. 'జాట్ యమ్లా', 'జానీ తేరా నా', 'పాగల్ నహీ హెూనా', 'చోర్రీ చోర్రీ' వంటి పాటలు పాడి మంచి గుర్తింపు తెచ్చుకుంది.

# సినిమాకు విచిత్రమైన టైటిల్

కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్టు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరి జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు. పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు..ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741